# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 286, | పేజీలు -12 | శుక్రవారం - 22 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


### కుప్పకూలిన పాక్ ఆర్థిక వ్యవస్థ...
## పేదరికంలో 44.7 శాతం మంది



- తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్
- పేదరికంలో మగ్గుతున్న 44.7 శాతం జనాభా
- భారీగా పడిపోయిన తలసరి ఆదాయం, దేశ జీడీపీ
- రాజకీయ అస్థిరత, ద్రవ్యోల్బణమే ప్రధాన కారణాలు
- ఆందోళనకర స్థాయికి చేరిన నిరుద్యోగం, అసమానతలు

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత



గురువారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్న సీఆర్పీఎఫ్ బలగాలు

24 గంటలూ రక్షణ కల్పించేందుకు అదనపు బలగాల మోహరింపు

సీఎంపై దాడి ఘటనను సీరియస్ గా పరిగణించిన కేంద్రం

### విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్..
## ప్రతిపాదిస్తూ సంతకం చేసిన సోనియా

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి



ఆయన పేరును ప్రతిపాదించిన సోనియాగాంధీ సహా 20 మంది ఎంపీలు

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డి

# కాళేశ్వరం నివేదిక..
## హై కోర్టులో వాడివేడిగా వాదనలు

కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు

కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్



హైదరాబాద్,: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో (గురువారం) విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది మిగతా.. 2లో

# ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు..

### హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'

- ★తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం
- ★రోల్ మోడల్‌గా భూభారతి
- ★మూసీలో గోదావరిని పారిస్తాం
- ★365 రోజులూ గోదావరి నీళ్లు పారేలా చేస్తాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. 2034 నాటికి ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తుందని ధీమా వ్యక్తంచేశారు. 'నాటి కాంగ్రెస్ ప్రభుత్వం



వివరాలు 2లో..

హైటెక్‌సిటీకి పునాది వేసినప్పుడు కొందరు దానిని హేళన చేశారు. నేడు మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ కూడా కొందరికి ఇష్టం లేక విమర్శలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ - 500 జాబితాలోని కంపెనీల్లో హైదరాబాద్‌లోనే 85 ఉన్నాయి. ఐటీ కంపెనీల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.వేల కోట్ల ఆదాయం వస్తోంది. హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'అని పేర్కొన్నారు.



### రూ.400 కోట్ల ప్రభుత్వ
## భూమి స్వాధీనం

మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..

- మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు
- రూ. 400 కోట్ల విలువైన 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి



## కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి
### కొండా సురేఖ

- ఏ పార్టీలో అయినా వర్గపోరు సహజమేనన్న కొండా సురేఖ
- మోదీ వివక్ష వల్లే రాష్ట్రానికి యూరియా కరవు అని ఆరోపణ
- వరంగల్‌ను వరద రహిత నగరంగా తీర్చిదిద్దుతామని హామీ

## తనపై కక్ష కట్టారంటూ సింగరేణి కార్మికులకు కవిత లేఖ



బీఆర్ఎస్ పార్టీలో కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలి

రాజకీయ కారణాలతో ఈ ఎన్నిక జరిగింది

కార్మికుల కోసం పోరాడుతున్న నాపై కుట్రలు చేస్తున్నారు

# సీఆర్డీఏ పరిధిలో అభివృద్ధికి రూ.904 కోట్ల మంజూరు

### ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. 33 అజెండా అంశాలకు ఆమోదం..

- రాజధాని ప్రాంతంలో కొన్ని సంస్థలకు భూ కేటాయింపులు
- జిల్లాల పునర్విభజన, పలు జిల్లాల పేర్ల మార్పు
- కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన చర్చ
- పెరోల్ అంశం, ఎమ్మెల్యేలు-మంత్రుల ప్రవర్తనపై సమీక్ష
- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు
- జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన అంశాలు
- మంత్రులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన విషయాలపై స్పష్టమైన మార్గదర్శకాలు



అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. మొత్తం 33 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలపగా.. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదముద్ర వేసింది.. అధికారిక భాష



కమిషన్ పేరు మార్పునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష సంఘం.'గా మార్పునకు ఆమోదముద్ర పడింది.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు మిగతా.. 2లో

## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి సముద్రంలోకి 15 లక్షల క్యూసెక్కుల నీరు

ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5,05,976 క్యూసెక్కులు



ధవళేశ్వరం ప్రాజెక్టు నుంచి 9,84,339 క్యూసెక్కుల వరద సముద్రంలోకి

ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక



## ఎమ్మెల్యేల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు..

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటం కరెక్ట్ కాదు.. పెరోల్ లాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి

ఆ ఏడుగురు ఎమ్మెల్యేలపై లోకేశ్ సీరియస్.. పార్టీ, ప్రభుత్వానికి నష్టం

## అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది

### అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి...
## పవన్ కల్యాణ్ ఆగ్రహం

- ★శ్రీశైలం అడవిలో ఫారెస్ట్ అధికారులపై దాడి ఘటన
- ★ఘటనపై తీవ్రంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ★ఎమ్మెల్యే, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారణకు ఆదేశం
- ★విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

అమరావతి: ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో మిగతా.. 2లో





## మేడారం మహా జాతరకు భారీగా నిధులు..
### రూ. 150 కోట్లు మంజూరు చేసిన సర్కార్

- ★జాతరకు 5 నెలల ముందే నిధుల విడుదల
- ★2024 జాతర కంటే రూ. 45 కోట్లు అధికం
- ★వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర

## మేడారం మహా జాతరకు భారీగా నిధులు.. రూ. 150 కోట్లు మంజూరు చేసిన సర్కార్

హైదరాబాద్: తెలంగాణలో జరిగే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతరకు ఐదు నెలల ముందే భారీగా నిధులు విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2026లో జరగనున్న మేడారం జాతర ఏర్పాట్ల కోసం రూ. 150 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు ఈ మహా జాతర జరగనుంది. ఈ జాతరకు సుమారు కోటిన్నర మందికి పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించింది. గతంలో 2024 జాతర కోసం కేటాయించిన నిధుల కంటే ఈసారి అదనంగా రూ. 45 కోట్లు పెంచడం విశేషం. అంతేకాకుండా, సాధారణంగా జాతరకు కొన్ని రోజుల ముందు నిధులు విడుదల చేసే పద్ధతికి భిన్నంగా, ఈసారి ఐదు నెలల ముందుగానే నిధులను విడుదల చేయడంపై భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ముందస్తు చర్యల వల్ల అభివృద్ధి పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిధుల విడుదలపై మంత్రి సీతక్క స్పందిస్తూ జాతరకు భారీగా నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జాతర ప్రాముఖ్యతకు, భక్తుల మనోభావాలకు ఇస్తున్న గౌరవానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి సముద్రంలోకి 15 లక్షల క్యూసెక్కుల నీరు



అమరావతి: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా, గోదావరి నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దాదాపు 15 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తోంది. కృష్ణానది నుంచి దాదాపు 5 లక్షల క్యూసెక్కులు, గోదావరి నుంచి సుమారు 10 లక్షల క్యూసెక్కులు సముద్రం పాలవుతోంది. కృష్ణానది వరద ప్రభావంతో విజయవాడ ప్రకాశం బ్యారేజీకి నీరు భారీగా చేరుతోంది. ప్రస్తుతం (గురువారం ఉదయానికి) ఇన్‌ఫ్లో 5,05,976 క్యూసెక్కులు ఉండగా అంతే మొత్తంలో వరద నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. నిన్న రాత్రి 10 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 48 అడుగులు కాగా.. గురువారం ఉదయానికి 50.8 అడుగుల మేర ప్రవహిస్తోంది. ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి పలు మండలాల్లోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద కల్యాణ కట్ట ప్రాంతం వరకు వరద నీరు చేరింది. స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు, విద్యుత్ స్తంభాలు నీటిలో మునిగిపోయాయి. ఇక ధవళేశ్వరం వద్ద 9,84,339 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవగా.. అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఆనకట్ట వద్ద 11.9 అడుగుల నీటి మట్టం నమోదైంది. అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. నదీ పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## తనపై కక్ష కట్టారంటూ సింగరేణి కార్మికులకు కవిత లేఖ



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీలో కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే తనపైనే కక్ష కట్టారని ఆ పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్ష పదవి నుంచి తనను తొలగించడంపై కవిత స్పందిస్తూ సింగరేణి బొగ్గు గని కార్మికులకు కవిత బహిరంగ లేఖ రాశారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగిందని, కార్మికుల కోసం పోరాడుతున్న తనపై కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తన తండ్రి కేసీఆర్ కు తాను రాసిన లేఖను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కుట్ర జరుగుతోందని, వివిధ రూపాల్లో తనను వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తాను అమెరికా పర్యటనలో ఉండగా లేఖను బయటపెట్టారని, ప్రస్తుతం కూడా తాను అమెరికాలోనే ఉన్నానని తెలిపారు. తన కుమారుడిని యూనివర్సిటీలో చేర్పించేందుకు తాను ఇక్కడికి వచ్చిన సమయంలోనే కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీసులో టీబీజీకేఎస్ సమావేశం నిర్వహించారని ఆమె ఆరోపించారు. కాగా, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు కవిత శుభాకాంక్షలు తెలపడం విశేషం.

## ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు..

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'అని పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో..

ఏటా రూ.15 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి ఉందని సీఎం అన్నారు. అందుకే అంతర్జాతీయ స్థాయిలో సకల సౌకర్యాలతో అత్యాధునిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కోర్ అర్బన్ ప్రాంతంలో 39 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, 11 ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో రూ.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అపర్ణ ఇన్‌ఫ్రా సంస్థ గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మిస్తుందని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి మిగిలిన 10 భవనాల నిర్మాణం పూర్తిచేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు.

రోల్ మోడల్‌గా భూభారతి

ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపేసి రెవెన్యూ సంస్కరణల్లో రోల్ మోడల్‌గా భూభారతిని తీసుకొచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా సీఎస్ఆర్ నిధులతో ఆయా కంపెనీల సహకారంతో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గచ్చిబౌలి తాలింలో రూ.30 కోట్లతో మూడు ఎకరాల విస్తీర్ణంలో భవనం నిర్మిస్తామని తెలిపారు. భవనంలో డీఆర్ఓ, ఆరుగురు ఎస్ఆర్ఓల ఆఫీసులు, వెయిటింగ్ హాల్, టోకెన్ సిస్టమ్, వివాహ రిసెప్షన్ కోసం ప్రత్యేక హాల్, ఫీడింగ్ రూమ్, చిన్నారుల కోసం క్రష్ సెంటర్, వృద్ధుల కోసం ర్యాంప్, వీల్‌చైర్ సదుపాయం, 300 కార్లకు పార్కింగ్, గ్రీన్ బిల్డింగ్, సెల్లార్ సిస్టమ్, కేఫ్ ఉంటాయని చెప్పారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరిన్ని విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

మూసీలో గోదావరిని పారిస్తాం

గోదావరి నదీ జలాలతో మూసీ నది ఏడాదంతా పారేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గోదావరి నుంచి 35 టీఎంసీల నీటిని గండిపేట, హిమాయత్‌సాగర్‌కు తరలించి 365 రోజులూ మూసీ నది స్వచ్ఛమైన నీటితో ప్రవహించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మూసీ సుందరీకరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీలను ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, మెట్రో రైల్ విస్తరణతో హైదరాబాద్‌లో రాత్రి సమయంలో కూడా మూసీ పరీవాహక ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తా మని చెప్పారు. బుధవారం గచ్చిబౌలిలోని తాలింలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని తెలిపారు. 1994 నుంచి 2014 వరకు పనిచేసిన ముఖ్యమంత్రులు హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు.

## అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది

"శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో ఘర్షణకు దిగి, దాడికి పాల్పడ్డ ఘటన గురించి శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఘటనల్లో శాసనసభ్యుడు, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారించి సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. బాధ్యులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టంగా చెప్పాను.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం... చట్టాలను అతిక్రమించి క్రిమినల్ చర్యలకు పాల్పడి ఏ స్థాయిలో ఉన్నవారినైనా ఉపేక్షించకూడదని, ఇందుకు ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఒకటే అని, అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది. 'మేము తప్పు చేసినా బాధ్యులను చేయమని రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను కూడా శాసనసభలో స్పష్టంగా చెప్పాం. నిబద్ధతతో, నియంత్రణతో విధులు నిర్వర్తిస్తున్నాం. కాబట్టి ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవాలి. ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేవారు ఏ స్థాయిలో ఉన్నా చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.

## సీఆర్డీఏ పరిధిలో అభివృద్ధికి రూ.904 కోట్ల మంజూరు

సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వివరించారు మంత్రి కొలుసు పార్థసారథి.. ఇవాళ కేబినెట్ సమావేశంలో 33 అంశాలకు ఆమోదం లభించింది.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా %మీవీజు% పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడనుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు మంత్రి కొలుసు పార్థసారథి..



### సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే నిజమైన సంతోషం: సీఎం చంద్రబాబు

అమరావతి: "పరోపకారం పరమో ధర్మః" అనేది మన భారతీయ ధర్మమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎదుటివారికి, సమాజానికి సేవ చేయడం మన సంస్కృతిలో భాగమని, అందుకే మనది పుణ్యభూమి అయ్యిందని చెప్పారు. మనం బాగుండాలి.. మనతో పాటు నలుగురు బాగుండాలని నాడు "జన్మభూమి" కార్యక్రమం చేపట్టి సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో నేడు "జీరో పావర్టీ – పీ4" కార్యక్రమాన్ని తలపెట్టామని, దీనికి వస్తున్న స్పందన ఎంతో సంతృప్తినిస్తోందని వెల్లడించారు. ఇటీవల ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త తిరుమల వేంకటేశ్వరస్వామికి 121 కిలోల బంగారం విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, భూరి విరాళాలు తితిదే చేపట్టే విద్య, వైద్యం వంటి సేవలకు ఎంతో ఉపకరిస్తుందని, ఎన్నో సత్కార్యాలకు దోహద పడుతుందన్నారు. డబ్బు సంపాదన కంటే.. దాన్ని తిరిగి సమాజంపై ఖర్చు చేయడమే ఎక్కువ తృప్తిని, నిజమైన సంతోషాన్ని ఇస్తుంది అనడంలో సందేహం లేదని చెప్పారు. సమాజంలో సంపద సృష్టించిన ప్రతి ఒక్కరూ మంచి మనసుతో తిరిగి సమాజం కోసం వెచ్చించేందుకు ముందుకు రావాలని కోరారు. ఇదో గొప్ప ఆదర్శంగా నిలిచి ఎన్నో మార్పులకు నాంది పలకాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## కాళేశ్వరం నివేదిక.. హై కోర్టులో వాడివేడిగా వాదనలు

మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కాళేశ్వరం కమిషన్‌ను నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు.

ఎలాంటి ఆధారాలు లేవు.. న్యాయవాది సుందరం

కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో సుందరం వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయవాది సుందరం తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తూ వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయవాది సుందరం స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని సుందరం చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని సుందరం తెలిపారు.

నోటీసులు సరిగా ఇవ్వలేదు..న్యాయవాది సుందరం

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీష్‌రావుకు అందించలేదని న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిపై ప్రశ్నల వర్షం..

అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8బి కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌బేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు.

రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

## కుప్పకూలిన పాక్ ఆర్థిక వ్యవస్థ... పేదరికంలో 44.7 శాతం మంది

ఢిల్లీ: పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దేశ జనాభాలో దాదాపు సగం మంది, అంటే 44.7 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని ప్రపంచ బ్యాంకు తాజా నివేదికలో వెల్లడించడం అక్కడి దయనీయ పరిస్థితులకు అద్దం పడుతోంది. రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పడిపోతున్న పారిశ్రామిక ఉత్పత్తి వంటి సమస్యలు దేశాన్ని ప్రమాదకర స్థితికి చేర్చాయి. ప్రపంచ బ్యాంకు 2025 నివేదిక ప్రకారం, రోజుకు 4.20 డాలర్ల (సుమారు రూ. 350) కంటే తక్కువ సంపాదిస్తున్న వారిని పేదలుగా పరిగణించగా, పాకిస్థాన్‌లో దాదాపు 44.7 శాతం మంది ఈ కేటగిరీలో ఉన్నారు. అంతకంటే దారుణమైన విషయం ఏమిటంటే, దేశ జనాభాలో 16.5 శాతం మంది, అంటే సుమారు 3.98 కోట్ల ప్రజలు తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారు. వీరి రోజువారీ ఆదాయం 3 డాలర్ల (సుమారు రూ. 250) కంటే తక్కువగా ఉంది. గతంలో ఈ సంఖ్య కేవలం 4.9 శాతంగా ఉండగా, ఇప్పుడు ఒక్కసారిగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం, దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోంది. 2022లో 1,766 డాలర్లుగా ఉన్న తలసరి ఆదాయం, 2023 నాటికి 1,568 డాలర్లకు పడిపోయింది. అంటే, ఏడాది కాలంలో 11.38 శాతం క్షీణత నమోదైంది. ఇదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం కూడా 375 బిలియన్ డాలర్ల నుంచి 341.6 బిలియన్ డాలర్లకు తగ్గిపోయింది. దేశంలో ద్రవ్యోల్బణం కూడా ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ఈ ఏడాది జులైలో వార్షిక ద్రవ్యోల్బణం 4.1 శాతానికి చేరింది. ఇది 2024 డిసెంబర్ తర్వాత అత్యధిక స్థాయి కావడం గమనార్హం. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంధన ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యుల కొనుగోలు శక్తి దెబ్బతింది. కుటుంబాలు భోజనం, విద్య, వైద్యం వంటి నిత్యావసర ఖర్చులను తగ్గించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వం కూడా తాజా బడ్జెట్‌లో విద్యపై 44 శాతం, వైద్యంపై నామమాత్రంగా జీడీపీలో ఒక శాతం మాత్రమే కేటాయించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రాంతీయ అసమానతలు కూడా ఈ సంక్షోభాన్ని మరింత జఠిలం చేస్తున్నాయి. కరాచీ, లాహోర్, ఇస్లామాబాద్ వంటి నగరాలు అభివృద్ధి చెందుతుండగా, బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రాంతాలు వెనుకబడిపోయాయి. ఈ అసమానత ప్రజలలో అసంతృప్తిని, సామాజిక అశాంతిని పెంచుతోందని 'పాకిస్థాన్ అబ్జర్వర్' పత్రికలోని ఒక కథనం విశ్లేషించింది.

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత

ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి ఘటనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్పందిస్తూ.. రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ రోజు ఉదయం సీఆర్పీఎఫ్ బలగాలు సీఎం నివాసానికి చేరుకున్నాయి. సీఎం భద్రత బాధ్యతలను ఢిల్లీ పోలీసుల నుంచి స్వీకరించాయి. సీఎం వ్యక్తిగత భద్రతతో పాటు సీఎం నివాసానికి, క్యాంపు కార్యాలయానికి 24 గంటలూ భద్రత కల్పించేందుకు అధికారులు అదనపు బలగాలను మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో 20 మందికి పైగా సిబ్బంది, స్పెషల్ గార్డులు, డ్రైవర్లు, ఎస్కార్ట్ వాహనాలను ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు సమకూర్చారు. కాగా, బుధవారం ఉదయం ఢిల్లీ సీఎం రేఖా గుప్తా 'జన్ సున్ వాయి' కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆమెపై దాడి జరిగిన విషయం తెలిసిందే. తన సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినట్లు నటించిన ఓ వ్యక్తి ఆమె చెంపపై కొట్టాడు. వెంటనే స్పందించిన సీఎం సెక్యూరిటీ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. సీఎంను ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్.. ప్రతిపాదిస్తూ సంతకం చేసిన సోనియా

ఢిల్లీ: దేశ ఉపరాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. తెలంగాణకు చెందిన ప్రముఖ న్యాయకోవిదుడు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విపక్ష ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచారు. ఈరోజు ఆయన తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీతో పాటు కూటమికి చెందిన 20 మంది ఎంపీలు ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయడం విశేషం. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆయన, న్యాయవ్యవస్థలో అంచెలంచెలుగా ఎదిగారు. 2005 నుంచి 2007 వరకు గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది, 2007 నుంచి 2011 వరకు సుమారు నాలుగున్నరేళ్ల పాటు సేవలందించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి పదవీ విరమణ చేశాక, గోవా రాష్ట్రానికి లోకాయుక్తగా కూడా ఆయన పనిచేశారు. జగదీప్ ధన?డ్ ఇటీవల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. అధికార ఎన్డీఏ కూటమి తమ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ను నిలిపిన సంగతి విదితమే.

## కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి కొండా సురేఖ

హైదరాబాద్: బీఆర్ఎస్, బీజేపీలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విష ప్రచారం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ఆమె తోసిపుచ్చారు. ఏ పార్టీలోనైనా వర్గపోరు సహజమేనని, సమయం వచ్చినప్పుడు అవి బయటపడతాయని, వాటిని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణపై వివక్ష ఉందని, అందుకే రాష్ట్రానికి యూరియా కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నారని సురేఖ ఆరోపించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారని విమర్శించారు. వారికి మోదీ భజనపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి బట్టబయలైందని మంత్రి సురేఖ అన్నారు. ఈ కుంభకోణానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే ప్రధాన సూత్రధారి అని నివేదిక స్పష్టం చేసిందని ఆరోపించారు. నిజాలు బయటపడటంతో బీఆర్ఎస్ నేతలు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన ఓటు చోరీ ఉద్యమానికి దేశవ్యాప్తంగా విశేష స్పందన వస్తోందని, దొంగ ఓట్లతోనే బీజేపీ అనేక రాష్ట్రాల్లో గెలుస్తోందని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కొండా సురేఖ తెలిపారు. నాలాల ఆక్రమణలే నగరం ముంపునకు గురవడానికి ప్రధాన కారణమని గుర్తించామని, వాటిని తొలగించేందుకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే వరంగల్‌ను వరదలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికే అండగా నిలుస్తారని ఆమె స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు..

అమరావతి: పలువురు టీడీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యేల వివాదాస్పద ఘటనలకు సంబంధించి మంత్రుల దగ్గర లోకేశ్ ప్రస్తావించారు. దగ్గుబాటి ప్రసాద్, కూన రవి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నజీర్ అహ్మద్ అంశాలు కీలకంగా చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఏడుగురు ఎమ్మెల్యేల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారంటూ మంత్రి లోకేశ్ అన్నారు. కొందరు ఎమ్మెల్యేల తీరు ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలిగించేలా ఉంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేశ్. పెరోల్ లాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి అనితకు లోకేశ్ సూచించారు. ఇక, రాష్ట్రంలో వైసీపీ క్రిమినల్ మాఫియాను ధీటుగా ఎదుర్కొందామని మంత్రులతో లోకేశ్ అన్నారు. తొలుత ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మీద విష ప్రచారం చేసిన వాళ్లు ఇప్పుడు మంత్రుల స్థాయిని దాటి, ఇప్పుడు ఎమ్మెల్యేల మీద కుట్రల పన్నుతున్నారని లోకేశ్ ధ్వజమెత్తారు. తప్పు ఎవరిదైనా శ్రీశైలం ఎమ్మెల్యే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటం సరికాదన్నారు లోకేశ్. ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూలత ఉన్న సమయంలో కొందరు ఎమ్మెల్యేల తీరు చెడ్డ పేరు తెస్తోందని సీరియస్ అయ్యారు. దగ్గుబాటి ప్రసాద్(అనంతపురం), బుడ్డా రాజశేఖర్ రెడ్డి(శ్రీశైలం), కొలికిపూడి శ్రీనివాసరావు(తిరువూరు), నజీర్ అహ్మద్(గుంటూరు ఈస్ట్), కూన రవికుమార్(ఆముదాలవలస) ల పేర్లను మంత్రుల దగ్గర ప్రస్తావించారు లోకేశ్. ప్రతి ఇంఛార్జ్ మంత్రి తన పరిధిలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయకపోతే ఎలా అని లోకేశ్ ప్రశ్నించినట్లు సమాచారం. మంత్రి వర్గ సమావేశంలో కొంత కీలక చర్చ జరిగింది. అజెండా సమావేశం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని రాజకీయ అంశాల గురించి ప్రస్తావించారు. కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలి తలనొప్పిగా ఉందని చంద్రబాబు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. క్యాబినెట్ సమావేశానికి ముందు మంత్రి లోకేశ్ తో మంత్రులు లంచ్ మీటింగ్ లో పాల్గొన్నారు. అక్కడ కొంత కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. 8మంది ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై చర్చించారు. అందరూ క్రమశిక్షణగా ఉండాలన్నారు. ఎమ్మెల్యేల వ్యవహారశైలితో ముఖ్యమంత్రి చంద్రబాబుకి కొంత ఇబ్బంది కలుగుతోంది. ముఖ్యంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవి, తిరువూరు ఎమ్మెల్యే, గూడురు ఎమ్మెల్యే సూనీల్ అంశాలు చర్చకు వంశాయి. లేడీ డాన్ అరుణ అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే సునీల్ లెటర్ ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఇకపై ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంత్రి చంద్రబాబు చెప్పినట్లు లోకేశ్ అన్నారు.

## రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

హైదరాబాద్: హైదరాబాద్, మాదాపూర్‌లో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. భారీ ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ.400 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో ఈ కూల్చివేతలు జరిగాయి. మొత్తం 16,000 చదరపు గజాల విస్తీర్ణంలోని అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు. ఈ స్థలంలో కబ్జాకు గురైన 8,500 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు పార్కులు, 5,000 చదరపు గజాల రోడ్లతో పాటు, 300 గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన హోటల్ షెడ్లను కూడా తొలగించారు. 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఒక ఫిర్యాదు ఈ భారీ ఆపరేషన్‌కు కారణమైంది. జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లోని పార్కును జైహింద్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిజమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఈ కూల్చివేతలను చేపట్టారు. భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం, పార్కుల చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ లేఅవుట్‌కు 1995లో అనుమతులు రాగా, 2006లో ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేసింది.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

శుక్రవారం - 22 - ఆగష్టు- 2025

## నల్లగొండ జిల్లా

## పోటో జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ అవార్డులు

### నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

### అవార్డు గ్రహీతలు ఫోటో జర్నలిస్టులకు ఘన స న్మానం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లాకు చెందిన ఫోటో జర్నలిస్టులు ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగంలో రాష్ట్రస్థాయి అవార్డులు సాధించారు. తెలంగాణ ప్రభుత్వం చే అవార్డులు, సన్మానోత్సవాలు పొందారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో వివిధ మీడియా సంస్థల్లో పని చేస్తున్న ఫోటో జర్నలిస్టులను నల్లగొండ ప్రెస్ క్లబ్, యూనియన్ సంయుక్తంగా ఘనంగా సన్మానించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా నుంచి ఎంపికైన ఫోటో జర్నలిస్టులు ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్ కారింగు శ్రీనివాస్, వెంకన్న లతో పాటు కంది భజరంగ్ ప్రసాద్, చిలుముల నరేందర్ ను సైతం జర్నలి స్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యుజే 143 జిల్లా అధ్య క్షుడు గుండగోని జయశంకర్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినో త్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో నల్గొండ జిల్లా నుంచి నలుగురు జర్నలిస్టులు ఎంపిక కావడం అవార్డు స్వీకరించడం అభినందనీయమని కొనియాడారు. రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికైన వారు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ అవార్డులు సాధించి నల్గొండ జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్, టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాది జానయ్య, ప్రచార కార్యదర్శి ఉబ్బని సైదులు, నీలకంఠం మధు, కత్తుల యశ్వంత్, కత్తుల యాదగిరి, కంది బజరంగ్ ప్రసాద్, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగ్ శ్రీనివాస్, చిలుముల నరేందర్, కారింగు వెంకన్న, హరి, బోగరి రామకృష్ణ, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## పట్టణంలో పారిశుధ్య పనులు పరిశీలించిన కలెక్టర్



కామారెడ్డి ,లోకల్ గైడ్ :ఇటీవల కురుస్తున్న వర్షాల ప్రభావంతో నీరు నిల్వ ఉండి అధికంగా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని



విద్యానగర్ కాలనీలో పాశుధ్య కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురిసిన అనంతరం వాన నీరు నిలిచి ఉండి ఆ నీటిలో దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని అన్నారు .అధికారులు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మరింత పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని, డ్రై డే రెగ్యులర్ గా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు . మరొకసారి జిల్లాలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీలో ఎక్కడ కూడా డ్రైనేజీలు బ్లాక్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు . వనమహోత్సవం కార్యక్రమం ద్వారా కామారెడ్డి మున్సిపాలిటీకి నిర్దేశించిన రెండు లక్షల మొక్కలను ఈ నెల చివరిలోగా నాటి జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్లో వివరాలను పొందుపరచాలని అన్నారు . కలెక్టరేట్ ఆవరణలో మియావకి పద్ధతిలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, వర్షాలలో దెబ్బతిన్న పట్టణంలోని రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు.

### మట్టి విగ్రహాలని ఏర్పాటు చేసుకుందాం

## పర్యావరణాన్ని కాపాడుదాం

### రజక సంక్షేమ సంఘం

### రాష్ట్ర అధ్యక్షుడు బీసీ రత్న అవార్డు గ్రహీత ముప్పు బిక్షపతి




లోకల్ గైడ్ ఆగస్టు 21 హైదరాబాద్ సిటీ : హైదరాబాద్: పర్యావరణ కాలుష్యాన్ని కాపాడడం కోసం వినాయకుడి మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుం దామని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీసీ రత్న అవార్డు గ్రహీత ముప్పు బిక్షపతి అన్నారు బుధవారం నాడు హైదరాబాద్ కేంద్రంలో పర్యావరణ కాలుష్యాన్ని నిర్మూలిద్దాం మట్టి విగ్రహాల ఏర్పాటు చేయాల ని చీఫ్ ఇంజనీర్ %ఎవీణూ% ఆర్. రవీందర్ చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్లాస్టిక్ వాడకం వలన అత్యంత దుర్భరంగా వాతావరణ కాలుష్యం తయారయిందని, రేపటి భవిష్యత్ తరాలకు ఈ కాలుష్య భూతం వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని కావున వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించాలని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో వి ఎస్ రావు, శ్రీనివాసరావు ,కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు అపర సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి

### - పేదలకు వైద్య నిధి-ముఖ్యమంత్రి సహాయనిధి

### - వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వర్ధన్నపేట మండ లంలోకల్ గైడ్ : కట్ర్యాల గ్రామానికి చెందిన 5 మంది లబ్ధిదారులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో మంజూరైన 400000 /-(నాలుగు లక్షలు) రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశానుసారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కట్ర్యాల గ్రామములో లబ్ధిదారుల నివాసాల వద్దకే వెళ్లి సదరు సిఎంఆర్ఎఫ్ చెక్కులను వారికీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారముతో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న చిక్కొండ ధూదేలు, గజ్జెల సరోజన, ఇటికాల గౌతం,కామిండ్ల రాజకుమార్, కాసు యాకమ్మ లు ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అపర సంజీవనిలా నిలుస్తుందని అభివర్ణించారు. తీవ్ర అనారోగ్యంతో పడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసిలు కూడా అందించి ఎమ్మెల్యే ఆదుకుంటున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఆర్థిక స్తోమత లేక అప్పులు చేసి కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకున్న నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు ఎవ్వరూ కూడా అప్పులపాలు కాకూడదని అని భావించి ముఖ్యమంత్రి సహాయనిధి(%జ=వీఖీ%) నుండి ఒకే గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఏకకాలంలో 5 మందికి రూ.400000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకుని అట్టి వైద్య ఖర్చుల సహాయం నిమిత్తం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి(%జవీ=ఖీ%) నుండి సహాయం అందిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఎక్కువ బడ్జెట్ తో వైద్యం చేయించుకోవడానికి, ఖరీదైన శస్త్ర చికిత్సలు చేయించుకోవడానికి ముందస్తుగా ఇచ్చే %వూజ% లు కూడా సీఎంఆర్ఎఫ్ నుండి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్, మండల మహిళా నాయకురాలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల సునీత గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికాయాల కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు ఎలికట్టే చిన్న రాజు,దేవస్థాన చైర్మన్ కట్ట వెంకటయ్య, నక్క మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మయూరి హాస్పిటల్ ను ప్రారంభించిన

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ..సి అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల మయూరి హాస్పిటల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ను ముఖ్య అతిథులుగా ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్,



నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి.అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముందుగా యజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపి, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, జి.మల్లేష్, నందా రెడ్డి, కనకరాజు, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల

## ఆత్మీయ సమావేశానికి సబితా ఇంద్రారెడ్డి

### -ఆహ్వానించిన మాజీ కార్పొరేటర్..కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆగస్టు 24న ఆదివారం జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని ఆమె కృష్ణనగర్ నివాసంలో ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధవరం రంగారావు కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ ఖజానా కేసులో మరో ఇద్దరు అరెస్ట్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ లో జరిగిన దోపిడీ కేసు లో భాగంగా బీహార్‌కు చెందిన అనిష్ కుమార్ సింగ్, ప్రిన్స్ కుమార్ రజాక్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. పుణె, పింప్రి-చాకన్ ప్రాంతంలో వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి ఒక తుపాకీ, సుమారు 1,015 గ్రాముల బంగారు పూతతో ఉన్న వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా పారిపోయిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ అరెస్టులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో, ఎస్ఓటి, సిసిఎస్, ఎల్ అండ్ ఓ సిబ్బంది కలిసి చేపట్టిన శోధనలో పట్టుబడిన దొంగలు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు

### -అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే..గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు చెరువుల పరిస్థితిని తెలుసుకుంటూ. ఇందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించు కోవాలని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 390 చెరువులు ఉండగా 80 చెరువులు అలుగులు పారుతున్నాయని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని వర్షాలు కురియనున్న నేపథ్యంలో చెరువు కట్టల పటిష్టతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. అకస్మాత్తుగా చెరువు కట్టలు తెగిపోయే పరిస్థితులు ఏర్పడితే వెంటనే మూసివేసేలా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలన్నారు. రెవెన్యూ, పంచాయతి రాజ్, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. అతి త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డి లఈ రామస్వామి. ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటీజన్స్ సమసజానికి మార్గ నిర్దేశకులు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ.




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):నడుస్తున్న సమాజానికి సీనియర్ సిటీజన్స్ మార్గదర్శకులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ అన్నారు.గురువారం రోజు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "తల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్థం అన్నారు. చట్టపరమైన వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సీనియర్ సిటీజన్స్ సమాజంలో గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు ఆచరణరూపం దాల్చడానికి డి.ఎల్.ఎస్.ఏ. కృషిచేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులు ఉంటారని, వారిని ఏ విధంగా కూడా ఇబ్బందుల పడనీయకుండా కుటుంబ సభ్యులు చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.సుధీర్ మాట్లాడుతూ "వృద్ధులను గౌరవించడం మన ధర్మం, వారికి బ్రతుకు భరోసా కల్పించడం మన ధ్యేయం, వారిని ఆదరించడం మన కర్తవ్యం, వారి పట్ల ప్రేమ చూపడం మనిషి తరం యొక్క నిజమైన నిర్వచనం అని తెలిపారు.సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాట్లాడుతూ "వృద్ధుల పాత్ర ఎంతో విలువైనదిగా తెలిపారు. వృద్ధులు అంటే వయసు పెరిగిన వారు కాదు, జీవన అనుభవాల ఖజానా, జ్ఞాన సంపదగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, న్యాయవాదులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):రెడ్ క్రాస్ హనుమకొండ : లయన్ పొన్నాల సంయుక్త పుట్టినరోజు పురస్కరించుకొని హనుమకొండ సాయి బాబా టెంపుల్ ఆవరణలో తలసీమియా బాధితుల కోసం గురువారం రక్తదానశిభిరంను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్త దాన శిబిరానికి ముఖ్య అతిధిగా హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ : పి. విజయచందర్ రెడ్డి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం




జరిగినది.ఈ సందర్భంగా పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అబినందించినారు. తలసీమియా బాధితులను కాపాడేందుకు రక్త దాన శిబిరం ఏర్పాటుచేసిన లయన్ పొన్నాల సంయుక్త కు కృతజ్ఞతలు తెలియచేసినారు. తలసేమియా చిన్నారులకు నిత్యం రక్తం అవసరముంటుందని, పుట్టినరోజు, పెళ్లి రోజు సందర్భంగా స్వచ్ఛందగా రక్త దానానికి ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసీమియా బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ రక్తదాన శిబిరం లో లయన్ పొన్నాల రామ్మోహన్, సామాజికవేత్త : నిమ్మల శ్రీనివాస్, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ : డా. టి. మదన్ మోహన్ రావు, లయన్స్ క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సంస్థ, పెద్ది వెంకట నారాయణ గౌడ్‌వైస్ చైర్మన్ పాల్గొన్నారు

### గ్రంథాలయానికి అవసరమైన

## మరుగుదొడ్లు సమకూర్చాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ : గ్రంథాలయానికి అవసరమైన పాఠ్య పుస్తకాలను, మరుగుదొడ్లు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో లైబ్రరీ రూములు, విద్యార్థుల అవసరమైన సౌకర్యాలు, గ్రంథాలయ పుస్తకాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు చదువుతున్న విధానం, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మరుగుదొడ్ల ప్రధాన సమస్యగా పేర్కొన్న వెంటనే కలెక్టర్ వెంటనే స్పందించి ఇంజనీరింగ్ అధికారులకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. లైబ్రరీలో ఎదుర్కొంటున్న మిగతా సమస్యల పూర్తి జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆ జాబితా ఆధారంగా సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను సక్రమంగా పేర్చాలని, విద్యార్థులు సులభంగా ఉపయోగించగలిగే విధంగా ఉండాలని లైబ్రేరియన్ కు సూచించారు. లైబ్రరీలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లను విద్యార్థులు వినియో గించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త లైబ్రరీ భవనం త్వరలో నిర్మాణం ప్రారంభమై, మరింత ఆధునిక, సౌకర్యవంతమైన లైబ్రరీ విద్యార్థులకు అందుబాటులో ఉండబోతుందని ఆయన తెలిపారు. కొత్త లైబ్రరీ భవన నిర్మాణాన్ని పరిశీలించి వివరాలను మున్సిపల్ కమిషనర్ తో అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధి కోసం లైబ్రరీని, పుస్తకాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి మీ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ జమ్మిచేడులోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణాలు చేపట్టిన బిల్లుల చెల్లింపులు సక్రమంగా అందుతున్నాయా అని లబ్ధిదారున్ని అడిగి తెలుసుకున్నారు. మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని లబ్ధిదారునికి సూచించారు. లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అంతే విధంగా మున్సిపల్ కమిషనర్లకు లాగిన్ ఐడీ ఇవ్వాలని ఏ.డి మైన్స్ కి ఆదేశించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, లైబ్రేరియన్ రామాంజనేయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

### - మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్




వరంగల్ ( లోకల్ గైడ్ ) : ఉల్లాస్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. గురువారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వివో సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీధర్, ఏపిఎం రమణ చారి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాల సహకారంతో నిరక్షరాసులైన వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు పదిమందికి ఒక వాలెంటర్ ను ఏర్పాటుచేసి చదువు నేర్పించాలని సూచించారు. సాయంత్రం అంగన్‌వాడీ భవనాల్లో తరగతులు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామాల వారిగా అక్షరాస్యతా లక్ష్యాలను నిర్దేశించి, అంగన్‌వాడీ, సామాజిక భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణను ఇవ్వాలని కోరారు. వీఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీర్ టీచర్లు, ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకునేవారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. ఆర్పీలు గుడికందుల సురేష్, జి శివకుమార్ లు ఉపాధ్యాయులకు వివోఏలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వివోఏల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ విగ్రహాల నిమజ్జన స్థలాలను

## పరిశీలించిన అదనపు కలెక్టర్. ఫైసా అహ్మద్



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ పట్టణంలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం ఏఎస్పీ రాజేష్ మీనాతో కలిసి ఆయన పట్టణంలోని బుధవారపేట్ నం.01 గణేష్ మండపం నుండి ఓల్డ్ బస్టాండ్, బాగులవాడ చౌక్ (ఎంఎల్ఏ క్యాంపు ఆఫీస్), గుల్జార్ మార్కెట్, గాంధీ చౌక్ మార్గంగా బంగల్‌పేట్ చెరువు నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో శానిటేషన్, లైటింగ్, త్రాగునీటి సౌకర్యాలు, భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు.పోలీసు, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య విభాగాలు సమన్వయంతో ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించి, సహకరించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి , మరొకరికి తీవ్ర గాయాలు



బాన్సువాడ,లోకల్ గైడ్ : రోడ్డు పై పోలీసులు తనిఖీ చేస్తున్నారని గమనించి మరో మార్గంలో వెళ్లే ప్రయత్నంలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందగా ,మరొకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది . ఈ ఘటన బాన్సువాడ మండలంలో గురువారం జరిగింది . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ శివారులో కామారెడ్డి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు టీవీఎస్ ఎక్సెల్?ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో బాన్సువాడ మండలం సోమ్లనాయక్ తండాకు చెందిన రమావత్ గోవింద్ మృతి చెందగా , రమావత్ రాములు పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. మరో బైక్?పై ఉన్న ఇద్దరికి సైతం గాయాలయ్యాయని తెలిపారు . బోర్లం క్యాంపు శివారులో బాన్సువాడ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండడంతో వేరే మార్గం ద్వారా ద్విచక్ర వాహనదారులు వెళ్లే ప్రయత్నం చేశారు . ఆ క్రమంలో కామారెడ్డి వైపు వెళ్తున్న బస్సు ఢీకొట్టింది. ఆకస్మిక ప్రమాదంతో ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు . ఈ సంఘటనలో పలువురికి దెబ్బలు తగిలినట్లు తెలిపారు . కాసేపు రహదారి పై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది . సమీపంలో ఉన్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షేతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు . అనంతరం తండావాసులు గోవింద్? మృతదేహంతో పోలీస్ స్టేషన్ ఎదుట కాసేపు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నుంచి 'వ్యాన' ఆవిష్కరణ





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రపంచ ప్రఖ్యాత ఆభరణాల రిటైలర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ప్రతి మహిళ ప్రత్యేకతకు ప్రతీకగా నిలిచే 'వ్యాన' రత్నాభరణాల సేకరణను ఆవిష్కరించింది. వజ్రాల తేజస్సుతో పాటు రంగురంగుల రత్నాలతో 18, 22 క్యారట్ల బంగారంలో రూపొందించిన ఈ ఆభరణాలు ట్రెండీ, బోల్డ్, తేలికగా ధరించగలిగేలా ఉండటం ప్రత్యేకత. ఆధునిక భారతీయ మహిళా వ్యక్తిత్వం, బలం, స్వీయ వ్యక్తీకరణకు ప్రతీకగా ఈ సేకరణ నిలుస్తుందని సంస్థ తెలిపింది. జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ లో భాగంగా, రత్నాలు, అన్కట్ వజ్రాల ఆభరణాలపై తరుగుతూలాలపై 25 శాతం వరకు తగ్గింపు అందు బాటులో ఉంది. ఈ ఆఫర్ 2025 సెప్టెంబర్ 7 వరకు మాత్రమే వర్తిస్తుంది.'వ్యాన' ఆవిష్కరణ సందర్భంగా మలబార్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ, "ప్రతి రత్నం మహిళల బలం, దయ, వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది అని అన్నారు. ఈ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ శ్రీనిధి శెట్టి ముఖచిత్రంగా నిలిచారు.భారతదేశం సహా 13 దేశాల్లో 400కి పైగా షోరూములు కలిగిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, నాణ్యత, పారదర్శక ధరలు, కస్టమర్-ఫస్ట్ విధానంతో విశ్వసనీయ బ్రాండ్‌గా నిలుస్తోంది. ఆఫర్ ముగింపు 2025 సెప్టెంబర్ 7(ప్రత్యేకత: ట్రెండీ డిజైన్స్, రత్నాభరణాలపై తగ్గింపులు. ఈ కార్యక్రమంలో షోరూమ్ ఇంచార్జి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు పూర్తిగా పంటలు నష్టపోయారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోయారని పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు భూపేందర్ సింగ్ హుడా కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు వ్యవసాయ అధికారులు గ్రామాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమంతు నాయకులు చంద్రశేఖర్ మల్లేష్ సుధాకర్ వెంకటయ్య నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి:- జిల్లా ఏబీవీపీ కేలో భరత్ కన్వీనర్ రమేష్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కేలో భరత్ కన్వీనర్ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు ప్రభుత్వ స్కూల్ కు సంబంధించిన బిల్డింగ్ లోనే జూనియర్ కళాశాల నడుపుతున్నారు. అలాగే విద్యార్థులకు త్రాగడానికి నీరు లేవు గర్ల్స్ వాష్ రూమ్స్ మరియు బాయ్స్ వాష్రూమ్స్ కూడా లేవు, సౌన్ టీచింగ్ స్టాఫ్ లేరు, కళాశాలలో ల్యాబ్ లేవు, క్లాస్ రూమ్స్ సరిగా లేవు, క్లాస్ రూంలో బోర్డ్స్ లేవు, విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం బుక్స్ ఇంకా రాలేదు, కళాశాలకు రోడ్డు లేదు ఈ యొక్క సమస్యలు చాలా ఉన్నాయి ఈ సమస్యలను వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి మండలంలో నూతన భవనం ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, కళాశాల అధ్యక్షులు శివ, భాను, ప్రసాద్, మల్లేష్ యాదవ్ ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు విరివిరిగా రుణాలు

సెర్ప్, మెప్మా ద్వారా రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి



నిజామాబాద్, లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులైన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 4348 మంది లబ్ధిదారులకు రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 3916 మంది లబ్ధిదారులకు రూ. 46.59 కోట్లు, మెప్మా ద్వారా 432 మందికి రూ. 4.36 కోట్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మంజూరు చేశామని తెలిపారు. అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా మరింత విరివిగా రుణాలు అందించడం జరుగుతుందని, లబ్ధిదారులు అందరూ వెంటనే ఇంటి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హితవు పలికారు.

## ఏసిబి వలలో ఆర్మూర్ ఎం వి ఐ




ఆర్మూర్ ,లోకల్ గైడ్ : ప్రభుత్వ చట్టాలు ఎన్ని ఉన్నా విధి నిర్వహణలో కొందరు అక్రమార్జనలకు పాల్పడుతున్నారు . తరుచూ ఆకస్మిక దాడులు జరుగుతున్నా , రాష్ట్రంలో అవినీతి అధికారుల తీరు మారడం లేదు. సామాన్యులకు ఏ పనికావాలన్న చేతులు తడపాల్సిందే . కింది స్థాయి నుంచి మొదలు పై స్థాయి ఉద్యోగుల వరకు అందరికి లంచాల ఆశనే . రాష్ట్రంలో నిత్యం ఏదొక చోట ఏసీబీ దాడులు జరుగుతున్నా లంచాలకు మరిగిన అధికారుల్లో కనీస చలనం లేకపోవడం శోచనీయం .తాజాగా నిజామాబాదు జిల్లా ఆర్మూర్? ఎంవీఐ లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారులకు రెడ్? హ్యాండెడ్?గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... ఓ వాహనానికి సంబంధించి చెక్?లిస్ట్?లో క్లియరెన్స్? కోసం ఎంవీఐ గుర్రం వివేకానంద రెడ్డి బాధిత వ్యక్తి నుంచి రూ.25 వేలు డిమాండ్? చేశారు.దీంతో అతడు గత్యంత్రం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ శేఖర్? గౌడ్? ఆధ్వర్యంలో అధికారుల బృందం సదరు వ్యక్తి ఎంవీఐకి లంచం ఇస్తుండగా రెడ్?హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అనిశాకు ఆర్మూర్? ఎంవీఐ పట్టుబడడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ?ఇటీవల అంతర్రాష్ట్ర చెక్?పోస్టుల్లోనూ తనిఖీలు గతంలో ఉమ్మడి నిజామాబాదు జిల్లాలో పలుమార్లు ఆకస్మికంగా ఏసిబి దాడులు జరిపిన ఉద్యోగుల్లో మార్పు రాకపోవడం కొసమెరుపు . కాగా ఏసీబీ అధికారులు ఇటీవల ఉమ్మడి నిజామాబాద్? జిల్లాలోని అంతర్రాష్ట్ర చెక్?పోస్టుల్లోనూ తనిఖీలు నిర్వహించారు. సుమారు నెల రోజుల క్రితం కామారెడ్డి జిల్లా పొందుర్తి చెక్?పోస్టులో సోదాలు చేశారు. ఈ సందర్భంగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే గత జూన్? నెలలో సలాబత్?పూర్? రవాణా శాఖ చెక్?పోస్టుపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఈ సమయంలో సుమారు రూ.90వేల నగదు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.లంచం అడిగితే ఫిర్యాదు చేయండిప్రజలు అధికారులకు లంచాలు ఇవ్వొద్దని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా ఏసీబీకి ఫోన్? చేయాలని సూచిస్తున్నారు . 1064 టోల్? ఫ్రీ నంబర్ (%ూజదీ ఃశీశ్రీ ఖీతీవవ చీబఎవతీ)?%, వాట్సాప్ నంబర్? 9440446106కు సమాచారం అందిస్తే అవినీతి లంచగొండి అధికారుల భరతం పడతామని తెలుపుతున్నారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే తర్వాత తమ పనులు కావేమోనని పలువురు భయపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. ఎలాంటి భయం వద్దని, సదరు పని పూర్తయ్యే వరకు బాధితులకు ఏసీబీ అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఆలోచనల నుంచి నిర్మాణ వాస్తవికత వరకు

-గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల ప్రత్యేక అనుభవం




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు ఆచరణాత్మక అభ్యాసానికి మరో మైలురాయిని చేరుకున్నారు. డిజైన్ భావనలు కేవలం ఆలోచనలుగా కాకుండా నిర్మాణ వాస్తవికతగా ఎలా రూపాంతరం చెందుతాయో తెలుసుకునేందుకు, మూడో సెమిస్టర్ విద్యార్థులు ఇటీవల సికింద్రాబాదులోని ప్రముఖ ఆర్కిటెక్ట్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్శన ప్రత్యక్ష కేస్ స్టడీగా నిలిచి, విద్యార్థులకు ప్రత్యేకమైన అనుభవపూర్వక అభ్యాసాన్ని అందించింది. వాతావరణానికి అనుగుణంగా రూపకల్పన, సమర్థవంతమైన ప్రాదేశిక ప్రణాళిక, నిర్మాణ సామగ్రి వినియోగం, సృజనాత్మక డిజైన్ పరిష్కారాలు వంటి అంశాలను వారు నిశితంగా పరిశీలించారు. విద్యార్థులు ఆ ప్రదేశంలో స్వయంగా తిరుగుతూ వాస్తుశిల్పితో చర్చలు జరిపి, స్కెచ్ పుస్తకాలలో తమ పరిశీలనలను నమోదు చేసుకున్నారు. తరగతి గదిలో నేర్చుకున్న సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆన్-సైట్ విశ్లేషణలో ఉపయోగించడం ద్వారా వారు కొత్త అవగాహనను పొందారు. ఈ క్షేత్రస్థాయి అనుభవం విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, సృజనాత్మకతను ప్రోత్సహించింది. వాస్తుశిల్పం కేవలం పుస్తకాలలో చదివేది మాత్రమే కాదు, ప్రత్యక్షంగా అనుభవించినప్పుడే మరింత బాగా అర్థమవుతుందని వాస్తవాన్ని ఈ సందర్శన మరోసారి రుజువు చేసింది.గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు ఈ అనుభవం, వారిని కేవలం విద్యార్థులుగానే కాకుండా భవిష్యత్ వాస్తుశిల్పులుగా ఆలోచించేందుకు ప్రేరేపించింది.

## వెల్దండ పిఎస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాజరు రికార్డులను పరిశీలించి, వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్న ఈ కాలంలో ప్రజల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, నిరంతర పరిశీలనతో పాటు తక్షణ వైద్య సేవలు అందించాలన్నారు.అలాగే ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు మరియు అత్యవసర మందులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైద్య సేవలు సమయానికి అందించడం ద్వారా గ్రామీణ ప్రజలకు భరోసా కలిగించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణ అధికారి మురళి, ఫార్మసీ ఆఫీసర్ అనిత , ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, యుడిసి శోభ, ఒపి ఏ.ఎన్.ఎం. సూర్యకళ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధికి ఊతమందించేలా మెరుగైన శిక్షణ అందించాలి

మహిళా శిశు వికాస కేంద్రం నిర్వాహకులకు కలెక్టర్ హితవు





నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలోని మహిళలు, యువతులకు వివిధ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యమైన శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ మండలం పెర్కిట్ లో కొనసాగుతున్న మహిళా, శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో కలెక్టర్ అధ్యక్షతన గురువారం సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పనితీరు గురించి సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పి.హెచ్.డబ్ల్యు), టైలరింగ్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్, బ్యూటీషియన్, కంప్యూటర్, ఐ.టీ సెక్టార్ తదితర కోర్సులలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని కోర్సులలో పూర్తి స్థాయిలో సీట్లు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనాథలు, ఒంటరి మహిళలు, స్వధార్ హోంలలో ఉండే వారు, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు, యువతులకు ప్రవేశాలలో ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ ఆఫ్ తెలంగాణా (డి.ఈ.ఈ.టి)లో ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. తద్వారా వివిధ పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా కుట్టు మిషన్ల కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ, ప్రధాన మంత్రి రోజ్ గార్ యోజన వంటి పథకాల ద్వారా రుణ సదుపాయం పొందేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. పెర్కిట్ లోని మహిళా, శిశు వికాస కేంద్రం భవనంతో పాటు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో కొనసాగుతున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన మరమ్మతు పనులు చేపట్టేందుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 63 వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న మహిళా ప్రాంగణం స్థలాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం అద్దె ప్రాతిపదికన అందించే ప్రతిపాదనలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ప్రాంగణానికి వచ్చే ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాలని, ప్రాంగణ పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు ను ఆదేశించారు. సమావేశం అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి, వివిధ కోర్సులలో శిక్షణ పొందుతున్న వారికి పలు సూచనలు చేశారు. శిక్షణ పొందడమే కాకుండా, మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. సమావేశంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఇందిర, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగూరావు, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం



నిజామాబాద్, లోకల్ గైడ్ : ఆర్మూర్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రదేశంలో చెరువు వద్ద వినాయక ప్రతిమల నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ప్రధాన రహదారి నుండి చెరువు వరకు గల రోడ్డును, విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశంలోని వసతులను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రదేశంలోని హెచ్.టీ లైన్ విద్యుత్ స్తంభాలను తొలగించి, సురక్షిత ప్రాంతంలో అమర్చాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పోలీస్, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి స్టాండ్ ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.



తొర్రూర్ (లోకల్ గైడ్ )మండలంలోని నాంచారి మాడూర్ గ్రామంలోస్థానిక అంబేద్కర్ విగ్రహ కమిటీ వినతి మేరకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఐరన్ స్టాండును 'ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, గురువారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిపరుపటి శ్రీనివాస్ రెడ్డి, తొర్రూర్ మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్,నాంచారి మడుగు గ్రామ మాజీ సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి, యాకయ్య మాజీ ఎంపీటీసీ శ్రీ కుంభం సుకన్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గుంటుక కుమారస్వామి, నాయకులు ఉపాకర్ రెడ్డి,ఇమ్మడి రమణ, దానం రమేష్,గ్రామ మాజీ వార్డు సభ్యులు వివిధ కులాలకు చెందిన పెద్దలు, నాంచారి మడూర్ గ్రామం అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు సంకినేని యాకయ్య, చిటుకు ఎల్లయ్య,గిద్ద గండు సైదులు ,అనపర్తి రామచందర్, మంద వెంకన్న ,అంబేద్కర్ కమిటీ చైర్మన్ సంకినేని శ్రీనివాస్ ,ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు రమేష్, ఉపాధ్యక్షులు గిద్దనీరేటి వెంకన్న ,కార్యదర్శి గిద్ద నీరటిజీవన్,గండు వెంకన్న ,గిద్దె పిచ్చి యాకయ్య, ఉడత వెంకన్న , నీరటి ప్రసాద్ , కోలాట బృందంతదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

-జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాబోయే గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగేలా పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ హేమంత్ బోర?డే అధికారులు ఆదేశించారు. జోనల్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పలు విభాగాల అధికారులతో ప్రిపరేడెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెరువులు, బేబీ పాండ్లు సిద్ధం చేయాలి, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం, సాకి చెరువు, గంగారం, దుర్గం చెరువులు తదితర చోట్ల నిమజ్జనానికి ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. బేబీ పాండ్లలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలి.రోడ్లు, పారిశుద్ధ్యం మెరుగులు, శోభాయాత్ర మార్గాలలో రహదారుల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి, పారిశుద్ధ్య నిర్వహణలో లోపం ఉండకూడదు, సెక్యూరిటీ, సౌకర్యాలు పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, సానిటేషన్, సెక్యూరిటీ గార్డుల నియామకం చేపట్టాలి అని అన్నారు. ఆరోగ్య జాగ్రత్తలు, డెంగ్యూ కేసులు గుర్తించిన ప్రాంతాల్లో నివారణ చర్యలు తక్షణం చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. పచ్చదనం ప్రోత్సాహం సీఎస్ఆర్ కింద పార్కులు, గ్రీన్ స్పేస్ నిర్వహణ వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీసీలు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఖరీఫ్ సీజన్లో అవసరమైన ధాన్యాన్ని సేకరించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రానున్న ఖరీఫ్ సీజన్ లో అవసరమైన ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 33వేల హెక్టార్ల ధాన్యం సేకరణ అంచనా వేసినందున, ఎక్కడ కూడా సమస్య తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలుకై 33 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరును మరొకసారి పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను, గన్నీ బ్యాగులను, టార్పిలిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆయన సూచించారు.పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డీఆర్డీఓ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉష, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సుధాకర్, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఐ.టీ.ఐ/ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల పెంపునకు కృషి చేయాలి

అదనపు కలెక్టర్ అంకిత్



నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలోని ప్రభుత్వ ఐ.టీ.ఐలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో యువతీ, యువకులు ప్రవేశాలు పొంది, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో గురువారం ఐ.టీ.ఐ కళాశాల ప్రిన్సిపాల్స్ తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఐటీఐలు, ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 28వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నందున జిల్లాలోని అన్ని ఐ.టీ.ఐలలో నిరుద్యోగ యువత వివిధ కోర్సులలో ప్రవేశాలు తీసుకుని శిక్షణ పొందేలా చొరవ చూపాలని డీఆర్డీఓ సాయాగౌడ్, డీఐఈఓ రవికుమార్ లకు సూచించారు ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ లో నైపుణ్య ఆధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని, ఆయా కోర్సుల ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కువ సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువతీ, యువకులు ఐటిఐ, ఏటీసీ కోర్సులలో చేరేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామగ్రామాన ఏటీసీ కేంద్రాల గురించి తెలియజేస్తూ, ఈ నెల 28వ తేదీ లోపు అర్హులైన వారు స్పాట్ అడ్మిషన్లు పొందేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. 10వ తరగతి ఉత్తీర్ణత కల్గిన అభ్యర్థులు నేరుగా ఐ.టి.ఐ కేంద్రాలకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరై, ఆయా కోర్సులలో శిక్షణ కోసం ప్రవేశాలు పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి రూపొందించిన గోడప్రతులను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ జి.యాదగిరి, బోధన్ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ కె.శాంతారాం, కమ్మర్పల్లి ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ఎం.కోటిరెడ్డి, భీంగల్ ఐ.టి.ఐ సీనియర్ అసిస్టెంట్ టి.దామోదర్ చారి, ఏ.టీ.ఓ సిహెచ్.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి.

- ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు పెట్టొద్దు.
- విద్యుత్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం వంటి వాటికి తావుండోద్దు.
- చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.
- మండపాల నిర్వాహకులకు పెద్దేముల్ ఎస్సై సూచనలు.



లోకల్ గైడ్/ తాండూర్: ఈనెల 27 నుంచి జరిగే గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పెద్దేముల్ ఎస్సై వేణు కుమార్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఉత్సవాల మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలిసు శాఖ అనుమతి తీసుకోవాలని,ఇందుకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా అప్లై చేసిన దరఖాస్తు కాపీని పోలీస్ స్టేషన్లో తప్పకుండా సమర్పించాలని స్పష్టం చేశారు.కాగా నిర్వహణ కోసం గణేష్ మండపాలను తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ అగ్నిప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా, అగ్ని ప్రమాదాల నివారణ కోసం ముందస్తుగా మండపాల వద్ద ఇసుక సంచులు, నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వేడుకల సందర్భంగా పెద్ద సౌండ్లతో డీజే పెట్టొద్దని హెచ్చరించారు.ముఖ్యంగా, నిర్వాహకులు ఫోన్ నెంబర్, విగ్రహం ఎత్తు,మండపం ఎత్తు, స్థలం, నిమజ్జనం చేసే తేదీ స్థలం లతో కూడిన వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి.మండపాల కోసం రోడ్డును పూర్తిగా బ్లాక్ చేయరాదు.రాత్రి 10 గంటల తర్వాత మైకులు వాడొద్దు. మైక్ యొక్క సౌండ్ పరిమితి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మాత్రమే ఉండాలి. నిమజ్జనం రోజు చెరువులలో నీళ్లు నిండుగా ఉండడంతో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా అమర్చుకోవాలి.ముఖ్యంగా గ్రామంలో యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు జాగ్రత్తలు పాటిస్తూ.. పోలీసుల నిబంధనలు పాటిస్తూ... ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు.ఒకవేళ ఎటువంటి సందేహాలు ఉన్నా పెద్దేముల్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670053 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని స్పష్టీకరించారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి

-సన్నాహకాలు ప్రారంభం మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి..సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో ఆగస్టు 24వ తేదీ (ఆదివారం) జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సన్నాహకంగా, గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటి రామారావు అధ్యక్షత వహించనున్నారు. సన్నాహక సమావేశంలో ఆదివారం జరిగే కార్యక్రమంపై చర్చించడంతో పాటు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సమావేశంలో అంజమ్మ, దారుగుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, నాగపూరి అశోక్ యాదవ్, రమేష్ గౌడ్, పరమేష్, శామ్లెట్ శ్రీనివాస్, అలీం, నవాజ్, ఖాదర్ ఖాన్, మక్ బూల్, తాహెర్, బురాన్, బాలమణి, మాధవి, సుగుణ, అజీమ్, లాయక్ ఖాన్, జాకీర్, బాలరాజ్ గౌడ్, అజయ్ గౌడ్, వినోద్ కుమార్, మణి తేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో గో బ్యాక్ మార్వాడి



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి):- జనగామ పట్టణంలో మార్వాడి గో బ్యాక్ అనే నినాదం కచ్చితంగా గ్రామాల నుండి మండలాల నుండి తరిమికొట్టాలి ఎందుకంటే మన దేశంలో ఎక్కడో రాజస్థాన్ నుంచి వచ్చి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ గ్రామాల మండలాల ఎంచుకొని ముందుగా టీ కొట్టు మరియు స్వీట్ షాపులుగా మొదలుపెట్టి అక్కడి నుండి వాళ్ళ దందాలు మొదలవుతాయి కావున మన విశ్వకర్మ జాతీయులు సమయం వచ్చేసింది ఏ ఊరు మండలంలోనైనా గ్రామంలోనైనా ఈ మార్వాడి వాళ్లు ఎట్టి షాపులు పెట్టకుండా అడ్డుకోవాలి కట్టుదిట్టంగా ఎదుర్కోవాలి మన గ్రామాలలో మన తాతల ముత్తాతలు నుండి మన కులవృత్తి చేసుకుంటూ మన జీవనాన్ని సాగిస్తున్నాం పాతాళముత్తాతలు నుండి మనము ఆర్థికంగా లేనందున విద్య పరంగా వెనుక పడ్డాం అందుకని మన కులవృత్తిని నమ్ముకున్నాం ఇప్పటికైనా ఆలోచించి మన కులవృత్తి చేసుకునేవాళ్లు ఆ మార్వాడి వాళ్ళ షాప్ లో ముందు కాకుండా మన ఊర్లో ఎక్కడో ఒక షాప్ పెట్టుకుని జీవనం సాగించాలి ఆ మార్వాడి వాళ్లు చెప్పే పని చేయకూడదు మనవాళ్లు మార్వాడి వాళ్లకు తుత్తులుగా మారదు ఆ మార్వాడి వాళ్లు చెప్పే పని బంగారం పని గాని వెండి పని గాని చేయకూడదు ఎందుకంటే మనం చేయకుంటే ఆర్డర్లు పట్టుకోలేడు మనం అప్పటికప్పుడు చేసే పనులు కొన్ని ఉంటాయి . అప్పుడు మార్వాడి నుంచి వచ్చే పని చేయకూడదు మనవాళ్లు మార్వాడి వాళ్ళ దగ్గర చేయించుకున్న వస్తువులు రిపేర్ గా వస్తే చేయకూడదు అప్పుడు కష్టమర్కు అర్థమవుతుంది మన ఊరు చారి దగ్గర వస్తువు చేయించుకుంటే ఏదైనా రిపేర్ అప్పటికప్పుడు చేసి ఇచ్చేవాడు కదా అనుకుంటారు జర ఆలోచించండి విశ్వకర్మ సోదరులారా మన వృత్తిని కాపాడుకుందాం మన బ్రతుకుదీరును కాపాడుకుందాం ప్రతి ఒక్కరు ముందుకొచ్చి ఈ మార్వాడి ఆగడాలను అరికడదాం

# వయోవృద్ధులకు చట్టాలపై అవగాహన




గద్వాల, లోకల్ గైడ్ :ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీస్ లో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల చట్టాల గురించి, చట్టపరమైన సమస్యలు, పెన్షన్ సమస్యలు, కుటుంబ సమస్యల గురించి చర్చించారు. చట్టసంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సమస్యలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని, సామరస్యంగా సమస్యలను పరిష్కరించు కోవచ్చు అన్నారు. న్యాయ సహాయం పొందే విధానం, లీగల్ ఎయిడ్ సేవలు ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమం వారి చట్టపరమైన అవగాహనను పెంచడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, యూనియన్ సంఘం అధ్యక్షుడు మోహనరావు ఇతర సభ్యులు పాల్గొన్నాయి.

## నేడు అన్ని గ్రామపంచాయతీల్లో పనుల జాతర



కామారెడ్డి,లోకల్ గైడ్ : జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో నేడు శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో నిర్వహించిన



సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 22వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు . ఆయా గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు, ఏపీవోలు, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలా చూడాలన్నారు. గ్రామ సభలో ఆయా గ్రామంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సిగ్రిగేషన్ షెడ్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు, తదితర పనుల వివరాలను వెల్లడించాలన్నారు . ఆ పనులను చేపట్టడం వలన గ్రామంలోని ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలని, అలాగే ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పనిచేసిన ఉపాధి హామీ కూలిని, అత్యధిక పని దినాలు పనిచేసిన దివ్యాంగ కూలిని, మల్టీపర్పస్ వర్కర్స్ ను సన్మానించాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్ నాయక్, డీపీఓ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది పనితీరును మెరుగుపరచాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది పనితీరును సమర్థవంతంగా మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ ఆసుపత్రులు, పీ.హెచ్.సీల పనితీరుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని అత్యంత ప్రాధాన్యతనిస్తోందని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ మంది ఓపి రోగులు ప్రయోజనం పొందేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది అందరూ తమ హాజరు నమోదు బయోమెట్రిక్ ద్వారా చేయాలని, ఈ నెలాఖరుకు అన్ని రిజిస్ట్రేషన్లు ఎన్రోల్ చేసి సెప్టెంబర్ 1వ తేదీ నుండి ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ ద్వారా తమ హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రతి వారం రెండు సార్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్షేత్ర స్థాయిలో సందర్శించాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటన సమయంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు హై రిస్క్ రోగులతో సంప్రదించి వారికి తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆశ, ఏఎన్ఎంలు హై రిస్క్ రోగులను గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచేందుకు అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుని సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్య రాణి, మెడికల్ ఆఫీసర్స్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## సీవీకే రావు విగ్రహం చిత్రపటానికి పూలమాల వేసి 3వ వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల సమీపంలో ఉన్న రైస్ పేట గ్రామంలో కీ శే సీ వీ కే రావు 3 వ వర్ధంతి కి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరైచిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 25న హైదరాబాద్లో బీసీల సత్యాగ్రహ దీక్ష

బీసీల రిజర్వేషన్ ల అమలుకు,

ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో భారీ పోరాటం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరగనున్న బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆగస్టు 25న హైదరాబాద్ ఇందిరా పార్క్లో నిర్వహించబడే ఈ సత్యాగ్రహ దీక్షలో వెనుకబడిన తరగతుల ప్రజలంతా భారీగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..“బీసీల రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే 42 శాతం వరకు అమలు చేయాలని, ఇది వెనుకబడిన తరగతుల హక్కు ఈ డిమాండ్ను పట్టించుకోకపోతే బీసీలు ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారు అని అన్నారు.బీసీలంతా ఒకే గొంతుతో గర్జిస్తే మన హక్కులను మనమే సాధించగలమని నేను నమ్ముతున్నాను. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొంతిపోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సర్వేష్ యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం రాజేష్, రజక సంఘం కిషోర్, ముదిరాజ్ సంఘం రాజు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మార్వాడీ వ్యాపారస్తులుగో బ్యాక్



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం రోజున మార్వాడీ వ్యాపారస్తులు గోబ్యాక్ అను అంశంపై తొర్రూరు మొబైల్ యూనియన్ స్వచ్ఛందంగా బంద్ చేయుటకు నిర్ణయించినారు. పలినర ప్రాంతాలలో మార్వాడీలు దినదినాభివృద్ధి చెందుతూ అన్ని రకాల వ్యాపారాలను చెస్తూ నాణ్యత లేని నాసిరకం వస్తువులు అమ్ముతూ జీరో, దందా నడుపుతూ నాసిరకం వస్తువులతో వ్యాపారాన్ని నడిపిస్తూ ఆర్థికంగా బలపడి, తెలంగాణ ప్రజల సంస్కృతిని తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తూ తెలంగాణ ప్రజలకు ఉపాధి కల్పించకుండా తమ వ్యాపారాలలో మార్వాడీలకు మాత్రమే చోటిస్తూ తెలంగాణ ప్రజలను తెలంగాణ సంస్కృతిని మనోభావాలను దెబ్బతీస్తున్న మార్వాడీలను మార్వాడీ వ్యాపారాలను ప్రభుత్వం తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని, హైదరాబాదులో దాడి చేసిన మార్వాడీలపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్వాడీ మోసపూరిత వ్యాపారాలకు తెలంగాణ ప్రజలు బలికావద్దని మన ప్రాంత వ్యాపారస్తుల వద్దనే కొనుగోలు చేయాలని ప్రజలకు తెలియజేశారు.

## ప్రజల ఆశీర్వాదం ఇందిరమ్మ ప్రభుత్వానికి బలం మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా తిరుమల పాలెం : లోకల్ గైడ్ :రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి, సంక్షేమ పథకాల అమలుకు ప్రజల ఆశీర్వాదం అని, వారి ఆశీర్వాదంతోనే ఇందిరమ్మ ప్రభుత్వానికి బలం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సుబ్లేడు గ్రామంలో ఆర్అండ్బి రహదారి, పీఆర్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అనంతరం పిండిప్రోలు గ్రామంలో కూడా రహదారి పనులకు శ్రీకారం చుట్టారు. అదే గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో



ఎనిమిదో తరగతి చదువుతున్న 91 మంది బాలికలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అభివృద్ధి తగ్గకుండా ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు కొత్త పథకాలను కూడా ప్రవేశపెట్టామని, ఇప్పటి వరకు 7 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మందిని చేర్చామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, హాస్టల్ విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం పెంచుతున్నట్లు, రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వివరించారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, రైతుని రాజుగా చేసే దిశగా, పేదవారికి అండగా నిలిచే విధంగా ప్రతి కార్యక్రమం అమలు అవుతుందని, ధరణి వ్యవస్థను రద్దు చేసి భూ భారతి 2025 అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని, దీని ద్వారా భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి పని, ప్రతి సంక్షేమ కార్యక్రమం ప్రజల కోసమే. ప్రజల ఆశీర్వాదమే ఇందిరమ్మ ప్రభుత్వానికి బలమని, రాబోయే ఎన్నికల్లోనూ మీ దీవెనలు తప్పకుండా ఉండాలని పిలుపునిచ్చారు.

## సత్తుపల్లి పట్టణ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం జిల్లా సత్తుపల్లి : లోకల్ గైడ్ :సత్తుపల్లి ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి పట్టణం కు చెందిన 28 లబ్ధిదారులకు చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రూ 9,88,500 ల విలువ గల చెక్కులను అందించారు. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారుల కుటుంబ ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణ రావు, కమల్ పాషా, ఐ శ్రీను,విరివాడ నాగభూషణం, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమరి, మానుకోట ప్రసాద్, జీవన్, టోపీ శ్రీను, వలి,సత్తుపల్లి మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో పాలనను బలోపేతం చేయడం ఆది కర్మయోగి అభియాన్ పథకం ముఖ్య ఉద్దేశం.

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కింద ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ వెల్లడించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన జనాభాకు విద్య, వైద్యం, మౌలిక ఆర్థిక సదుపాయాలు అందించడంతో పాటు, గ్రామ స్థాయిలో పాలనను బలోపేతం చేయడం అభియాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా గిరిజనులు వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రతీ ప్రభుత్వ పథకం ప్రతి అర్హుడి వరకు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల ద్వారా చైతన్యం తీసుకురావాలన్నారు. 18 లైన్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకు చెందిన 7 మంది మాస్టర్ ట్రైనర్లు హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి పి.రామారావ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ అధికారి జి. రాజ నర్సయ్య, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి సందీప్, వైద్య శాఖ అధికారులు సౌమ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి.అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం నిర్మల్ రూరల్ మండలం చిట్యాలలోని అభయ కృషి ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ సహా అవసరమైన ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని వెల్లడించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఓల్డ్ హఫీజ్‌పేట్ లో వైభవంగా శ్రీశ్రీ అన్నపూర్ణ సమేత

### -కాశీ విశ్వేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవంలో

### -పాల్గొన్న..బాలింగ్ గౌతమ్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఓల్డ్ హఫీజ్‌పేట్ గ్రామంలోని శివాలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవాన్ని నిమ్మల లక్ష్మీ నరహరి పటేల్ దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల రద్దీతో నిండిపోయి, వేదమంత్రాల నడుమ విశ్వేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది.కళ్యాణానికి హాజరైన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం విశేషం. దాదాపు వందలాది మంది భక్తులు పాల్గొని మహోత్సవాన్ని సార్థకంగా మార్చారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ స్వామివారి కళ్యాణంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి. అన్నదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. ఇలాంటి మహోత్సవా లు తరతరాలకు స్ఫూర్తి నిస్తాయి అని పేర్కొన్నారు. ఆలయ నిర్వహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, కలిసి ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మనీకిరణ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజారాం, అభిలాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హంపోలి గ్రామంలో పేదల ఇండ్ల స్థలాల అక్రమ పట్టాను రద్దు చేయాలి

### బైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




నిర్మల్ : లోకల్ గైడ్ :బైంసా మండలం హంపోలి గ్రామంలో పేదల ఇండ్ల స్థలాలను అక్రమంగా చేసిన పట్టాను రద్దు చేయాలని, అదే స్థలంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా జె.రాజు మాట్లాడుతూ 1983లో వరదల కారణంగా 16/ఆ,16/ఈ,సర్వే నెంబర్ లోని ఐదు ఎకరాల పట్టా భూమిని కొని ఎస్సీ ఎస్టీ లకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగింది . ఆ భూమిలోని ఇండ్లను కూలగొట్టి అక్రమంగా పట్టా చేసుకోవడం జరిగింది. ఈ అక్రమ పట్టాను రద్దు చేయాలని తహసీల్దార్, ఆర్డిఓ లు, పై అధికారులకు నివేదికలు పంపిన ఇప్పటికీ రద్దు కాలేదని తెలిపారు. ఈ అక్రమ పట్టా చేసిన అప్పటి తహసీల్దార్ పైన చర్యలు తీసుకోవాలని, అక్రమ పట్టాను రద్దు చేయాలని, రద్దు చేసే వరకు సర్వే నెంబర్ 16/ఈ, 16/ఆ లను నిషేధిత భూముల జాబితాలో పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం హరిత గ్రామస్తులు విట్టల్ గంగారం సాయినాథ్ సురేష్ బాబు ఎల్లన్న భోజన్న నరసన్న తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

### సహచర ఉద్యమకారులతో కలిసి సన్మానం

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, తదితరులు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు శేరిలింగంపల్లి యువ నేత, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సహచర తెలంగాణ విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, విద్యార్థి సంఘం నేతలతో పాటు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి విష్ చేశారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ బాటలో ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్ పై అలుపెరగని పోరాటం చేస్తున్నారు అని గెల్లు శ్రీనివాస్ ను రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని బలమైన పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు అని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్.. నాయకులు కార్తీక్ రాజు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తా

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

పాఠశాలకు టాయిలెట్స్ రూములు లేవని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు సొంతంగా అతి త్వరలో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు చేయిస్తానని హామీ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేయడం అత్యంత అవసరమని వారికి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో నా వంతు సహాయ సహకారం ఉంటుందని,విద్యార్థుల విద్యా భవిష్యత్తు బలమైన పునాదిల నిలవాలంటే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుతోనే సాధ్యమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.నిడదవెల్లి పాఠశాల ఉపాధ్యాయుల,విద్యార్థుల ఆహ్వానం మేరకు స్థానిక మండల నాయకులతో కలిసి నిడదవెల్లి పాఠశాలను సందర్శించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు



విద్యార్థులు పాఠశాలలో ఉన్న సమస్యలను ముఖ్యంగా టాయిలెట్స్ రూమ్స్ లేవని వాటి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా తన సొంత నిధులతో పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ రూములని అతి త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు అంతేకాకుండా పాఠశాలకు ఏరకమైన మౌలిక సమస్యలు ఉన్న తన వద్దకు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.అతి త్వరలో టాయిలెట్స్ రూములని నిర్మాణం పూర్తి చేయిస్తానని విద్యార్థులకు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కేశంపేట వైస్ ఎంపీపీ సురేందర్,తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి,పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రామచందర్,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్,జయంత్ రెడ్డి,నాగరాజు,ఉమాపతి, పల్లాటి క్రిష్ణయ్య, రామస్వామి,తిరుపతి రెడ్డి,జగన్ రెడ్డి, ఆంజనేయులు,యాదయ్య గౌడ్,క్రిష్ణ, ఫైజాన్, తలసాని ప్రవీణ్ రెడ్డి,రామాంజన్, రజనీకాంత్ గౌడ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రతే షీటీం లక్ష్యం.

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.
- మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు.
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- అనుమానం వచ్చిన వెంటనే 100 కు డయల్ చేయాలి.
- తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: ఆడపిల్లల భద్రతే షీటీం లక్ష్యమని... మహిళల భద్రత, రక్షణ కోసం షీటీం ఎల్లప్పుడూ పని చేస్తుంద తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొట్లపల్లి మోడల్ స్కూల్లో వికారాబాద్ జిల్లా షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రై వ్ తదితర అంశాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తాండూర్ డిఎస్పీ బాలకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు మద్యపానానికి, చెడు అలవాట్లకు బానిసలై ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు.ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లలు, మహిళలకు ప్రమాదం జరిగినప్పుడు 100 డైల్,181 కు వెంటనే కాల్ చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాధని,తద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయని ఆయన అన్నారు.ఈ మధ్యకాలంలో బ్యాంకింగ్, ఆన్లైన్ మోసాల చాలా జరుగుతున్నాయని, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఓటీపీలు, ఎస్ఎంఎస్ లాంటివి వస్తె టచ్ చేయొద్దని అన్నారు. ముఖ్యంగా, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల జరిగే వాటిని గమనిస్తూ ఉండాలని తెలిపారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించే స్తోమత లేక, పెళ్లీఈడు కాకముందే విద్యార్థినిలకు పెళ్లి చేయాలని ఆలోచిస్తూ..బాల్య వివాహాలు చేసి




పిల్లల భవిష్యత్తును తల్లిదండ్రులే నాశనం చేస్తున్నారని వెల్లడించారు. కావున మీ చుట్టుపక్కల బాల్యవివాహాలు జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అంతేకాకుండా,మానవ అక్రమ రవాణా, 1098 గురించి,1930 సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ఉంది. గత 20 రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ఫారాలను ముట్టరాదని సూచించారు. అవసరమైతే విద్యుత్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా.... కాలువలు, వాగులు దాటేటప్పుడు జాగ్రత్తపడాలి, కాలువలో నీటి ప్రవాహం తగ్గిన తర్వాత వెళ్లాలి అని డిఎస్పి బాలకృష్ణారెడ్డి స్పష్టీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వేణు కుమార్, షీటీం ప్రతినిధి చంద్రశేఖర్, ఏఎస్ఐ చంద్రశేఖర్, షీటీం తాండూర్ సబ్ డివిజన్ ఇంచార్జ్, ప్రిన్సిపల్ గాయత్రి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు

### -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..రవీందర్ యాదవ్

### -సహచర ఉద్యమకారులతో కలిసి సన్మానం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు శేరిలింగంపల్లి యువనేత, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సహచర తెలంగాణ విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, విద్యార్థి సంఘం నేతలతో పాటు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి విష్ చేశారు. రానున్న రోజులలో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ బాటలో ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్ పై అలుపెరగని పోరాటం చేస్తున్నారు అని గెల్లు శ్రీనివాస్ ను రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న రోజులలో మరిన్ని బలమైన పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు అని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్, నాయకులు కార్తీక్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇష్టారాజ్యం

## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన

## ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

## చర్యలు తీసుకుంటాం మున్సిపల్ కమిషనర్ బీ నాగరాజు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ :పట్టణంలో వివిధ ట్రాన్స్ పోర్ట్ వాహనాలు తమ ఇష్టారాజ్యం వ్యవహరిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగించడమే కాకుండా, పలు ప్రమాదాలకు కూడా కారణం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అశ్వారావుపేట పట్టణంలో వివిధ వ్యాపారస్తులకు విజయవాడ హైదరాబాదు పలు నగరాల నుండి వివిధ వస్తు సామాగ్రిని ఆర్డర్ మీద బుక్ చేయించుకొని వివిధ ట్రాన్స్ పోర్ట్ సంస్థల ద్వారా అశ్వారావుపేట పట్టణానికి తెప్పించుకుంటూ ఉంటారు. ఈ ట్రాన్స్ పోర్టు వాహనాల్లో వచ్చే సామాగ్రికి కొన్నింటికి సరైన టాక్స్ జీఎస్టీ బిల్లులు కూడా ఉండవనే ఆరోపణలు కూడా అనేకం ఉన్నాయి. అంతేకాకుండా ఈ ట్రాన్స్ పోర్టు వాహనాలు అశ్వారావుపేట మున్సిపాలిటీకి ఎటువంటి పన్నులు కూడా చెల్లించరనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇటువంటి ట్రాన్స్ పోర్టు వాహనాలు సరఫరా చేసేటటువంటి వస్తు సామాగ్రి పట్టణంలోని ఏదో ఒక మూల గోదాముల్లో మాత్రమే దిగుమతి చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, ఇవేమీ పట్టించుకోని పలు రకాల ట్రాన్స్ పోర్టు యజమానులు సమయం సందర్భం లేకుండా, ఎప్పుడు పడితే అప్పుడు పట్టణంలోని ప్రధాన రహదారిపై అడ్డంగా ట్రాన్స్ పోర్టు వాహనాలను నిలిపి షాప్ టు షాపు సరుకులను దిగుమతి చేస్తుండడంతో ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడుతుందని, ఒక్కొక్క ట్రాన్స్ పోర్టు వాహనం ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టణం ప్రధాన రహదారిలో చెక్కర్లు కొడుతూ, వెనుకకు ముందుకు రివర్స్ కొడుతూ వాహనదారులకు, ప్రజలకు ఇక్కట్లు తెచ్చిపెడుతున్నప్పటికీ, అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నప్పటికీ పోలీస్ అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని ట్రాన్స్ పోర్టు వాహనాలను ప్రధాన రహదారులపై దిగుమతులు నిషేధించి నిబంధన ప్రకారం గోదాములలో దిగుమతి చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వీధి కుక్కలు పశువులు స్వైర విహారంఅశ్వారావుపేట ప్రధాన రహదారిపై, సంత మార్కెట్ ఏరియాలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, సంత మార్కెట్ మీదుగా ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే వీధి కుక్కలకు భయపడాల్సిందేనని, ఆదమరిస్తే అంతే సంగతులని, ఒక్కోసారి ద్విచక్ర వాహనాల వెంట పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఎటువంటి ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను నివారించాలని, ప్రధాన రహదారిపై అడ్డంకిగా మారిన పశువులను కూడా నివారించాలని ప్రజలు కోరుతున్నారు. చర్యలు తీసుకుంటాం : మున్సిపల్ కమిషనర్ బి నాగరాజుపట్టణంలో ట్రాన్స్ పోర్టు వాహనాల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, పట్టణంలో అనేక పశువులు ప్రధాన రహదారిని ఆక్రమించి వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయని, అనేక చోట్ల వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయని, ఈ విషయాలు తమ దృష్టికి వచ్చాయని వీటిపై తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు తెలిపారు.

# వినాయక శోభా యాత్ర రూట్ మ్యాప్ పరిశీలన



నిజామాబాద్ ,లోకల్ గైడ్:నిజామాబాద్ పట్టణంలో వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరిశీలించారు . ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు ,మున్సిపల్ అధికారులు పోలీస్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు .అలాగే విద్యుత్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని వినాయక ఉత్సవ ఊరేగింపులో అప్రమత్తంగా ఉండి విద్యుత్ తీగలను ఉత్సవ విగ్రహాలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు . మరియు కేబుల్ వైర్లను తొలగించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి గణేష్ శోభ యాత్రలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు . వినాయక్ నగర్ లో రిలయన్స్ మాల్ ప్రక్కన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసే బావిని పరిశీలించారు .



# బీఆర్ఎస్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

## తొమ్మిది రేకుల,లేమామిడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## నేరుగా లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కేశంపేట మండలం బీఆర్ఎస్ తొమ్మిది రేకుల గ్రామ కమిటీ అధ్యక్షులు గోష్క నర్సిమా,నాగిళ్ళ బాలరాజ్,లేమామిడి మాజీ ఉపసర్పంచ్ మన్మథ రెడ్డి,యండి బషీద్ లు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలకు గురైన కారణంగా వారి స్వగృహాలకు స్థానిక మండల నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుడుగు బాలయ్య మరియు లేమామిడి గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులనుస్థానిక నాయకుల చేతులమీదుగా లబ్దిదారులకు చెక్కులు అందజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ సందర్బంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు అత్యవసర వైద్య సహాయార్థం సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ ఓ సి లను సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కేశంపేట వైస్ ఎంపిపి సురేందర్,కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి,తొమిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి,లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్,పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,లింగందాన మాజీ సర్పంచ్ మధుసూదన్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ గుప్త,బిఆర్ఎస్ నాయకులు నాగరాజు,నాగిళ్ళ వెంకటేష్,రామస్వామి,తిరుపతి రెడ్డి,జగన్ రెడ్డి, క్రిష్ణ,ఆంజనేయులు,యాదయ్య గౌడ్,మల్లేష్, అమరేందర్ రెడ్డి,ఫైజాన్, తలసాని ప్రవీణ్ రెడ్డి,రామాంజన్, రజినీకాంత్ గౌడ్,మురళి నాగరాజు కిషోర్తదితరులు పాల్గొన్నారు



# బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకండి

## కమిషనర్ బి శరత్ చంద్ర





లోకల్ గైడ్, గండిపేట్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం, చెత్తను కాల్చడం నిషేధమని బీజేఎంసీ కమిషనర్ బి శరత్చంద్ర అన్నారు. గురువారం బీజేఎంసీ హైదర్ షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్పీలకు, అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం గాని కాల్చడం గాని చేస్తే చట్టరీత్యా నేరమని అలాగే జరిమానా విధించిచర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. చెత్తను కాల్చడం , వంటివి చేస్తే ప్రభుత్వ నియమాల ప్రకారం చర్యలు తీసుకోబడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ ఎస్ శ్రీలత ఆర్పీలు,ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పడకేసిన పారిశుద్ధ్యం

## ఎంపీడీవో కు వినతి అందించిన

## సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గోకినపల్లి ప్రభాకర్





అశ్వారావుపేట లోకల్ గైడ్ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిందని, ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకొని గ్రామాలలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గోకినపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలలో సర్పంచులు పదవి ముగిసి ప్రత్యేక అధికారుల పరిపాలనలోకి రావడం జరిగిందని, ఈ సందర్భంగా గ్రామాలలో నిధుల కొరత వలన పారిశుద్ధ్యం లోపించి దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రకాల జబ్బులకు గురవుతున్నారని, అలాగే అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ పేరుతో సంవత్సరాల తరబడి పనులు జరగటం వలన పట్టణ ప్రజలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి గ్రామాలలో, అశ్వారావుపేట మున్సిపాలిటీలోనూ పారిశుధ్య పనులను వెంటనే పూర్తి చేయాలని తగిన నిధులను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పొడియం సోమరాజు, మడివి కామరాజు, మడివి కృష్ణయ్య, చిచ్చోడి వెంకటేష్, మొడియం బాబు, రమేష్, పొడియం పాపమ్మ తదితరులు పాల్గొన్నారు. దమ్మపేట ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా మండలంలో పారిశుద్ధ పనులు మెరుగుపరచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు అమర్లపుడి రాము ఆధ్వర్యంలో దమ్మపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తోడం దుర్గమ్మ, పండూరి వీరబాబు, కాకా రమేష్, టి యు సి ఐ నాయకులు కేసరి వెంకటేష్, పూజల సంజీవరావు, చాప ముత్యాలరావు, కారం నాగేష్, కాకా రాజు, కొరసా శ్రీను, సుమ, పీ జగదీష్, ప్రసాద్, గంగాధర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సేవ సమితి సభ్యులు...

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత...



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కందికట్ల ఉప్పలయ్య తనకున్న గేదెలను కాసుకుంటూ జీవిస్తూ ఉండేవాడు. ఈ సందర్భంలో గత పది రోజుల క్రితం గేదెలను కాసుకుంటూ సమీపన గల వాగులో కాలుజారి వాగు నీటిలో కొట్టుకుపోయి అకాల మరణం చెందారు. అకాల మృతి చెందిన ఆయన కుటుంబాన్ని నారాయణపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఉప్పలయ్య కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ధైర్యాన్ని మనశ్శాంతిని ప్రసాదించాలని, ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో 100 కిలోల బియ్యాన్ని ఉప్పలయ్య కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ కందికట్ల ఉప్పలయ్య మరణం ఊహించనిదని, ఆయన మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, నారాయణపురం గ్రామం లో ఆయన అందరికీ తలలో నాలుక లాగా ఉండేవారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు కందికట్ల వెంకన్న,కందికట్ల బిక్షపతి, సేవా సమితి అధ్యక్షులు కందికట్ల సునీల్ కుమార్, కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఉపాధ్యక్షులు కందికట్ల రాజు, కందికట్ల ప్రవీణ్ కుమార్, గోగుల బాబు, కందికట్ల భాస్కర్, సింగారపు రమేష్, కందికట్ల రాంబాబు,సింగారపు వెంకన్న, ముత్యాల రాజు, హరీష్, స్వామి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నా తండ్రి,తాత ఆశయాలు నెరవేరుస్తా

## ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్):నా తండ్రి చిట్టెం వెంకటేశ్వర రెడ్డి,తాత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను నేరవేరుస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.గురువారంతన తండ్రి స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా ధన్వాడ తన తండ్రి సమాధి దగ్గర నివాళులర్పించారు. నారాయణపేట కొత్త గంజ్ వద్ద వెంకటేశ్వర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసినారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి , పీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి బ్లాకెట్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు.అలాగే ఉచిత డయాబెటిక్, పీడియాట్రిక్ శిబిరాలను ప్రారంభించారు. అనంతరం బస్సు సౌకర్యం లేని విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం తాత,తండ్రి ఎంతో కృషి చేశారని అన్నారు.ఇంకా మిగిలి ఉన్న వారి ఆశయాలను పూర్తి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేధుమా డిజైన్ హౌస్

## మీ కలల ఇంటికి నమ్మకమైన డిజైన్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): ఆగష్టు212022లో ప్రారంభమైన "వేధుమ డిజైన్ హౌస్ " హన్మకొండలో విశ్వసనీయమైన ఇంటీరియర్, కన్‌స్ట్రక్షన్ డిజైన్ సంస్థగా పేరు తెచ్చుకుంది అని ఈ సంస్థను మోరా రావలి (ఇంటీరియర్ డిజైనర్), ఇంజి. కార్తిక్ ఒరుగంటి (స్ట్రక్చరల్ ఇంజనీర్) స్థాపించారు.గురువారం హనుమకొండ లోని గోకుల్ నగర్ లో కార్యాలయం ప్రారంభించామని అనుభవం, క్రియేటివిటీతో కష్టమర్ల కలలను సాకారం చేసే పనిలో ఉన్నామని ఈ అవకాశం ప్రజలు వినియోగించు కోవాలని అన్నారు.మేము అందించే సేవలు: 3 డి ఇంటీరియర్ డిజైన్స్ కన్‌స్ట్రక్షన్ డ్రాయింగ్స్ స్ట్రక్చర్ డ్రాయింగ్స్ 360డీ రియల్‌టైమ్ ఇమేజ్‌లుకస్టమర్ల కలల గృహాలను నాణ్యతతో, ఆధునికతతో నిర్మించడమే మా లక్ష్యం అని అన్నారు

# విద్యార్థులకు విద్యా బోధన అందించాలి

## ఎంఈఓ కే సునీల్ కుమార్



లోకల్ గైడ్,గండిపేట్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సరైన విద్యా బోధన అందించాలని మండల ఎంఈఓ కే సునీల్ కుమార్ అన్నారు. గురువారం బీజేఎంసీ హైదర్ షాకోట్ జిల్లా పరిషత్ పాఠశాలలో నవభారత్ సాక్షరత ( ఉల్లాస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.... గండిపేట్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను, అలాగే ప్రతిరోజు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు పిల్లల కావలసిన విద్యను నేర్పే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు ఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదర్ షాకోట్ ప్రధానోపాధ్యాయుడు సైదిరెడ్డి, నార్సింగ్ ప్రధానోపాధ్యాయుడు,రాజేశ్వరి, మండల రిసోర్స్ పర్సన్ రాఘవేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులకు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చెయ్యాలి.

## సి.పి.ఐ( ఎం.ఎల్) మాస్ లైన్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్): నారాయణపేట జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలోపారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంపీడీవో సుదర్శన్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణాలు మరియు గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు అత్యంత అధ్వాన్నంగా ఉన్నాయి. ప్రభుత్వ నిధులు అందక పోవడంతో స్థానిక సంస్థలు మురికి కాలువలను శుభ్రం చేయలేకపోతున్నాయి.దీని ఫలితంగా మురికి కాలువలు దుర్వాసనతో నిండిపోయి దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి.ఈ అపరిశుభ్ర వాతావరణం,దోమల బెడద వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని చోట్ల ఈ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి.ఈ తీవ్రమైన సమస్యపట్ల అధికారులు,ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది.కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు పారిశుద్ధ్య పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు బి యాదగిరి, బి నరసింహ, డివిజన్ నాయకులు ప్రశాంత్ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ లాలు ప్రసాద్, వై సాయిలు, కృష్ణ ,అంజి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కొత్రలో ఘనంగా పోచమ్మ బోనాలు



లోలల్ గైడ్ నాగర్ కర్నూలు జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొత్ర గ్రామంలోని శ్రావణమాసంలో పోచమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ధూప దీప నైవేద్యాలతో పోతురాజుల విన్యాసాలతో శివసత్తుల ఆటలతో యువకుల కేరింతల మధ్యలో బోనాలు బొడ్రాయి చుట్టూ ఊరేగింపుతో డబ్బు చప్పులతో డోలు వాయిదాల నడుమ శివశక్తుల పూనకాల యువకుల పిల్లల కేరింతలు చూపులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి బోనాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది శ్రీ అమ్మవారు పోచమ్మకు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి మొక్కులు అప్పచెప్పు తూ కొత్ర గ్రామంలోని పిల్లాపాపలతో వర్షాలు బాగా పడి పాడి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలోని కుల పెద్దలు బూత్కురి మల్లేష్ కొప్పు బాలరాజ్ కే పర్వతాలు కే మల్లేష్ బి రవీందర్ బి రామస్వామికి నిరంజన్ వెంకటయ్య శ్రీరాములు శివ రవీందర్ కృష్ణయ్య రాములు కుల పెద్దలు తదితరులు అందరు పాల్గొని అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు

# ఉత్సవాలలో డి జే లకు అనుమతి లేదు

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్):ఉత్సవాల్లో డి జే లకు అనుమతి లేదని నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం స్పష్టం చేశారు.రాబోయే మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ఎస్పీ నారాయణపేట జిల్లాలోని ముస్లిం మత పెద్దలతో ఎస్పీ కార్యాలయం లో శాంతి సమావేశం నిర్వహించారు. రాబోయే పండుగలు మిలాద్ ఉన్ నబి,వినాయక చవితి పండ గల సందర్భంగా ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పండుగలను ప్రజలంతా శాంతియుతంగా మత సామరస్యంతో కులమ తాలకు అతీతంగా తమ పండగలను జరుపుకోవాలని అందుకు పోలీస్ శాఖ నుండి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నారా యణపేట జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మరియు మత పరమైన ఉత్సవాలలో డి జే లకు అనుమతి లేదని తెలిపారు. పెద్దలు, చిన్న పిల్లలు మరియు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని డి జే లను నిషేధించడం జరిగిందని ఇది అందరూ పాటించాలని తెలిపారు. లేనియెడల ఎవరైనా డీజే లు పెడితే సీజ్ చేసి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే పండుగల సందర్భంగా జెండాలు కట్టే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పుడూ కట్టే దగ్గరనే కట్టాలని కొత్త స్థలాలలో జెండాలను కట్టరాదని సూచించారు. జండాలు కట్టే సమయంలో పోలీసులకు సమాచారం ఇస్తే మున్సిపల్ రెవెన్యూ అధికారులతో కలిసి ఏలాంటి సమస్యలు లేకుండా చూస్తారని తెలిపారు. అలాగే తమ పండుగలు అయిపోయిన వెంటనే జెండాలను తీయాలని లేని యెడల మున్సిపల్ అధికారుల సమక్షంలో జెండాలను తీయించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మత పెద్దల సూచించిన సమస్యలను నోట్ చేసుకోవడం జరిగిందని మునుముందు పండగాలు సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోయే పండుగలకు పోలీస్ స్టేషన్లో పరిధిలో శాంతి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అప్పుడు అన్ని డిపార్ట్మెంట్లు, అన్ని మతస్తుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని సమస్యలు తెలపాలని ఎస్పీ గారు సూచించారు. ప్రజలంతా ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. పండగల సమయంలో ఎవరికైనా, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న సంబంధిత పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. పండుగలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు, జిల్లా పరిధిలోనీ ముస్లిం మత పెద్దలు, తది తరులు పాల్గొన్నారు.

# మీ నైపుణ్యాలకు సరిపోయే వ్యాపారాన్ని ఎంచుకోండి

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి విగ్నేశ్వర సౌండ్ మరియు ఫ్లవర్ డెకరేషన్ స్టోర్ ప్రారంభోత్సవం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) వ్యాపార రంగంలో యువత తమకు ఎ రంగంలో నైపుణ్యముందో ఆ రంగాన్ని మాత్రమే ఎంచుకొని వ్యాపారం చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీలో



మురళి,చందు మరియు అంజి ఏర్పాటు చేసిన విగ్నేశ్వర సౌండ్ మరియు ఫ్లవర్ డెకరేషన్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా హాజరై ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కమ్మదానం మాజీ సర్పంచ్ నర్సింలు, పోమాలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మానస యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు కమ్మదనం కిరణ్ కుమార్ గౌడ్,రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి,నాగిల్ల వెంకటేష్,జయంత్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,శ్రీశైలం,శివ చారి, దినేష్ సాగర్,ప్యాట అశోక్, మధు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన కార్య నిర్వహణ అధికారిగా కే సుధాకర్



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన ఇంచార్జ్ కార్య నిర్వహణ అధికారిగా కే సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు.కరీంనగర్ జిల్లాలో పలు ఆలయాలకు ఈవోగా పనిచేస్తున్న సుధాకర్ ను కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారు శ్రీ ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం ఇంచార్జ్ కార్యనిర్వాహన అధికారిగా బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా కె సుధాకర్ గ్రేడ్ కార్యనిర్వహణాధికారిగా చార్జి తీసుకున్నారు .

# అరే కాటికే సంఘం నూతన కార్యవర్గం



నిజామాబాద్ ,లోకల్ గైడ్ : నిజామాబాద్ పట్టణంలోని ఆరెకటిక సంఘం లో ఆరెకటిక జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్



అలీ షబ్బీర్ పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు న్యామతాబాద్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మిరియాల్ కార్ మోహన్, క్యాషియర్ గా ఆంకర్ శ్రీనివాస్ లనుఅభినందించారు.ఆరెకటిక సమాజానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు .నూతనంగా ఎన్నికైన వారు ఎలాంటి స్వార్థాలకు పోకుండా సంఘ అభివృద్ధికి , సంఘంలోని నిరుపేదలకు అండగా ఉంటూ అందరికి ఆదర్శంగా ఉండాలి అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి వారికి అండగా ఉంటుందని అన్నారు .సంఘంలోని నిరుపేదలను గుర్తించి వారికి ఇంద్రమ్మ ఇల్లు అవకాశం కల్పిస్తామని అన్నారు .

# ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ,ఉత్సవ కమిటీ సభ్యులు ,అన్ని మతాల పెద్దలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాస్థాయి పీస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు . జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు . ఉత్సవ నిర్వాహకులు, అన్ని మతాల ప్రజలు సోదర భావంతో మెలిగి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా వినాయక ప్రతిమలను ప్రతిష్టించే ముందు ప్రతిష్టించే స్థలానికి, మరియు నిమజ్జనానికి ఊరేగింపు తీసుకువెళ్లేందుకు రోడ్డుకు అనుకూలమైన సైజు విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని సూచించారు . రోడ్లను ఆక్రమించి వినాయక మండపం నిర్మించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సరైన స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని అన్నారు . ప్రతి మండపం వద్ద రక్షణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి వినాయక మండపానికి ఒకరు బాధ్యులుగా ఉండి ప్రభుత్వం నుండి సరైన అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని తెలిపారు . లౌడ్ స్పీకర్ల వినియోగం ప్రభుత్వ నిబంధనల మేరకే జరగాలని, నిమజ్జన సమయంలో కూడా చిన్నపిల్లలు, మహిళల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు . నిమజ్జనం రోజు ఉదయం త్వరగా ఊరేగింపుగా వినాయకులను తీసుకుని వెళ్లాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే వినాయక మండపాలకు విద్యుత్ సరఫరా చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు . వినాయక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లే సమయంలో విద్యుత్ వైర్లు తెలియకుండా లూజ్ వైర్లను సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల వలన గుంతలమైన రోడ్లను మరమ్మత్తులు చేసి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి సులభంగా వెళ్లేలా చూడాలని అన్నారు . నిమజ్జనం స్థలాల వద్ద విద్యుత్, త్రాగునీరు, క్రేన్ల సౌకర్యం కల్పించాలని శానిటేషన్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు . ఇదేవిధంగా గ్రామపంచాయతీ స్థాయిలలో కూడా చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ మరియు కామారెడ్డి , ఎల్లారెడ్డి ఆర్డీవోలు పోలీస్, రెవెన్యూ, ఫైర్, పంచాయతీ మున్సిపల్ అధికారుల సహకారంతో ఓవర్ ఆల్ గా పర్యవేక్షించాలని అన్నారు . ఇదే సమయంలో మిలాద్ ఉన్ నబి పండుగ కూడా వస్తుండడంతో పోలీస్ శాఖ వారు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు . డివిజన్ మరియు మండల స్థాయి పీస్ కమిటీలను ఏర్పాటుచేసి సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ వినాయక చవితి అతి పెద్ద ఉత్సవం అని వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరు సహకరించి విజయవంతం చేయాలని అన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ముందు పోలీస్ శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నిర్ణీత సమయం వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలని అన్నారు . ఫైర్ సేఫ్టీ కొరకు ప్రతి మండపం వద్ద అగ్నిమాపక పరికరంను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు . అన్నదానం చేసేటప్పుడు ఎలాంటి తొక్కిస్లాలాట జరగకుండా ముందస్తు పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు . వర్షాకాలం కాబట్టి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంటది గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్లను అన్ని పునులచే మాత్రమే కనెక్షన్లు ఇప్పించాలని, డిజెలకు బదులుగా స్థానిక డప్పు కళాకారులకు ఉపాధి కల్పిస్తూ వారి సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు . వినాయక చవితి మరియు మిలాద్-ఉన్-నబి పండుగలను శాంతియుత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ చందర్ నాయక్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థసింహారెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గణేష్ మండప కమిటీ సభ్యులు, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక దృక్పథం ఉన్న పోటోలు సమాజాన్ని మేల్కొలుపుతాయి

## శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ : సామాజిక దృక్పదం ఉన్న ఫోటోలు సమాజాన్ని మేలుకొలుపుతాయని శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. జర్నలిస్టులు తనకు, తాను జర్నలిస్టులకు ఒకరికి ఒకరం అండగా నిలుస్తున్నామని చెప్పారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని చెప్పిన డాక్టర్ బండా ప్రకాశ్ తనకు ప్రభుత్వం నుండి సీడీఎఫ్ నిధులు విడుదలయ్యాక మొట్టమొదటి నిధుల కేటాయింపు ప్రెస్ క్లబ్ కే కేటాయిస్తానని జర్నలిస్టుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలకు "బహుమతి ప్రధానం" కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఉత్తమ వార్త చిత్రం విభాగంలో "జీవనవైవిధ్యం" కాప్షన్ ఫోటోకు సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫోటో గ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్ కు ప్రథమ బహుమతి కింద రూ. 10,000 చెక్కు, మెమోంటో, ప్రశంసాపత్రం అందించి దశ్శాలువాతో సత్కరించారు. "ఆపత్కాలం" కాప్షన్ ఫోటోకు గాను ఎతెమాద్ దినపత్రిక ఫోటోగ్రాఫర్, షర్ఫొద్దిన్ మాషుక్ కు ద్వితీయ బహుమతి కింద రూ. 5,000 చెక్కు, మెమోంటో, ప్రశంసాపత్రం అందించి దుశ్శాలువాతో సత్కరించారు. "ఆసరా సంబురం" ఫొటోకాప్షన్ ఫోటోకు గాను నమస్తే తెలంగాణ దినపత్రిక ఫోటోగ్రాఫర్ , మేరుగు ప్రతాప్ లు తృతీయ బహుమతి కింద రూ. 3,000 చెక్కు, మమోంటో, ప్రశంసాపత్రం అందించి దశ్శాలువాతో సత్కరించారు. కన్సోలేషన్ బహుమతులు పొందిన గోవర్ధనం వేణుగోపాల్,సాక్షి, సంపెట సుధాకర్-ఆంధ్రజ్యోతి.పాలకుర్తి మధు-ఆంధ్రజ్యోతి.వీరగోని హరీష్-ఆంధ్రజ్యోతి.ఆవుల సంపత్-ఈనాడు.లకు 2,000 చొప్పున చెక్కు , మొమోంటో, ప్రశంసాపత్రం అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. పార్టిసిపేట్ అయిన ప్రతీ ఫోటోజర్నలిస్టుకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్, జ్ఞాపిక అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఈనెలాఖరు వరకు గౌరవ సభ్యులకు ప్రైవేటులో స్థలం అందించే ప్రకటన చేస్తామని చెప్పారు. 35 ఏళ్ల క్లబ్ చరిత్రలో మొట్టమొదటి సారిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన చరిత్ర తమ కమిటీకే దక్కుతుందని అన్నారు. దేశంలో క్లబ్ సభ్యులకు ఉచితంగా ఇన్సూరెన్స్ లు చేయించిన ఘనత తమదేనని, ఇప్పుడు ఫోటో గ్రాఫర్ మిత్రులకు "ఫోటో కాంపిటీషన్" నిర్వహించిన చరిత్ర తమదేనని చెప్పుకొచ్చారు.క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ క్లబ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఘనత తమ కమిటీకే దక్కుతుందని అన్నారు. క్లబ్ నిర్వహణ విషయంలో అత్యంత పారదర్శకంగా ఉంటున్న తమకు అభివృద్ధి విషయంలో ఒక విజన్ ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, ఫోటో, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సంపెట సుధాకర్, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, క్లబ్ ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ,జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, పొడికొట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీశ్, ఎండీ నయీంపాషా, కందుకూరి సంజీవ్, బలవారి విజయ్ రాజ్, నాయకులు ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, నల్లాల బుచ్చిరెడ్డి, రమేష్ వర్మ, బండారి ప్రమోద్, పెద్ద సంఖ్యలో ఫోటో, వీడియో జర్నలిస్టులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగంపై రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశంసలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:వర్షాలపై అప్రమత్తంగా సమన్వయంతో పని చేసిన కలెక్టర్, జిల్లా అధికారులు,వివిధ శాఖల అధికారులతో వర్షాలు కారణంగా తలెత్తిన పరిస్థితులపై,జిల్లా కలెక్టర్ కార్యాలయం లోసహాయక చర్యలపై రానున్న వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాష్ట విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్,గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నాగర్కర్నూల్ జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమని రాష్ట్ర విపత్తు



నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ప్రశంసించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్తో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. వరదల వల్ల తలెత్తిన సమస్యలు, వాటి నివారణకు చేపట్టిన చర్యలు, సహాయక చర్యలపై శాఖల వారీగా అధికారులు సమగ్ర నివేదికలు సమర్పించారు.ఆర్%ఠ%బి శాఖ అధికారులు వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిన్న ప్రదేశాలను, వాటి పునరుద్ధరణ పనులను వివరించారు. మున్సిపల్ శాఖ అధికారులు తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువులు, వాగులు, ప్రాజెక్టుల నీటి మట్టాలపై సమాచారం అందించారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేపట్టిన చర్యలను వివరించారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖలు పంటలు, పశువులపై వర్షాల ప్రభావం, రైతులకు అందిస్తున్న సహాయం గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ మాట్లాడుతూ, .. జిల్లా యంత్రాంగం ముందుగానే అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పని చేయడం వలన ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనడంలో అధికారులు మరింత వేగంగా, సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సకాలంలో సమాచారం అందించి సహాయక చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. జిల్లాలో రానున్న రోజుల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వరద సమయంలో ముంపు బాధితులకు ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఆయా శాఖలకు సంబంధించి వాటి నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ తెలియపరచాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వరద నివారణ చర్యలు ఇప్పటి నుంచే చేపట్టాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ప్రధానంగా పట్టణాలు, గ్రామ ప్రాంతాల్లో ప్రధాన నాలాల పూడికతీత పూర్తి చేయాలని, వరద నీరు బయట నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించాలన్నారు. ఆగ్నిమాపక సిబ్బంది, డీఆర్ఎఫ్ బృందాలు ముంపు ప్రాంతాల్లో చేపట్టే సహాయక చర్యల్లో కీలకంగా వ్యహరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్ ద్వారా ముందస్తు చర్యలు పక్కాగా చేపడితే ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవచ్చున్నారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కన్నా అత్యధికంగా వర్షపాతం నమోదైన, ఇంకా నెల రోజుల పాటు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, మళ్ళీ అల్పపీడనం కారణంగా అత్యధిక వర్షపాతం నమోదు జరిగే అవకాశం ఉందని, ఎక్కువ వర్షపాతం, క్లౌడ్ బరస్ట్ జరిగితే జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండి అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాల ప్రకారం లో లెవెల్ కాజ్వేల దగ్గర వర్షపు నీరు ప్రవహించి వాహనదారులు, పాదచారులు వర్షపు నీటిలో కొట్టుకుపోయే సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... సహాయ చర్యల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులో ఉంచామన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. వర్షపాత తీవ్రతను గుర్తించి అధికారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. వర్షాల ప్రభావాన్ని జిల్లా వ్యాప్తంగా నిశితంగా గమనిస్తున్నామని, ప్రతి మండలంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వరదల వల్ల తలెత్తిన ఇబ్బందులను తగ్గించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులుగా కురిసిన భారీ వర్షం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 14న జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని, వరద నీటి ప్రవాహం కారణంగా లో లెవెల్ కాజ్వేలు మునిగిపోయాయని అన్నారు. జిల్లాలోని చెరువులు పూర్తిగా నిండినవి, వివరాలు తెలిపారు.వర్షపు నీటి ప్రవాహం ఉన్న లో లెవెల్ కాజ్వేల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ను మళ్లించి ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో 24&7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, వర్షాలు, వరదల వల్ల వచ్చిన కాల్లకు స్పందించి తగిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మండలాల్లో ఎం.పి.డి.ఓ., తహశీల్దార్, ఎస్.ఐ.లతో కూడిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేసినట్లు, పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో సహాయక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను కమ్యూనిటీ హాళ్లు, ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటు చేసిన సహాయక శిబిరాలకు తరలించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లాలో ఒక మోస్తరు నుండి మధ్యస్థంగా వర్షాలు కురిసినట్టు తెలిపారు. అంతకుముందు %ౌ% నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని చర్ల తిరుమలపూర్ సిర్స వాడలో ,గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదల ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాలను, ప్రత్యేక



ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులు కలిసి ప్రత్యక్షంగా సందర్శించారు. వరదల కారణంగా రహదారులు, చెరువులు, వాగులు, వంతెనలు, తాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ పొలాలు, విద్యుత్ లైన్లు దెబ్బతిన్న ప్రదేశాలను పరిశీలించి అక్కడి పరిస్థితులను స్థానికులతో అడిగి తెలుసుకున్నారు. ప్రజల సూచనలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా పనిచేస్తుందని అని భరోసా కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో వసతి, సదుపాయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమకొండ: గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా హాస్టల్లోని డైనింగ్ హాల్, ప్రాంగణం, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కిచెన్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు. దీనిపై పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పుస్తకాలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తానని అన్నారు. విద్యార్థులలో చాలామంది ఇంజినిరింగ్, వైద్య సీట్లను తప్పనిసరిగా సాధించాలన్నారు. అదేవిదంగా ఆర్ట్ రూంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ బాగున్నాయని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి దాసరి ఉమామహేశ్వరి, కాజీపేట తహసీల్దార్ భావ్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్ డివిజన్‌లో శానిటరీ నిర్లక్ష్యం

### -ప్రజలకు అంటురోగాలకు అవకాశం

### -పిర్యాదు చేసిన..మిద్దెల మల్లారెడ్డి





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హఫీజ్‌పేట్ డివిజన్ (సర్కిల్%-%21)లో శానిటరీ విభాగం పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజుల క్రితం ప్రస్తుత ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు భారీ ఎత్తున శానిటరీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రచారం చేస్తూ వాడవాడలా తిరిగి ఫోటోలు దిగారు. కానీ వాస్తవానికి ఎలాంటి శుభ్రత పనులు జరగకపోవడంతో పరిస్థితి యథాతథంగా కొనసాగుతుంది. చెత్తను సకాలంలో తొలగించక పోవడంతో వర్షాకాలం ప్రభావం కారణంగా చెత్తకుప్పలతో పాటు దోమలు, ఈగలు పెరిగి ప్రజలు డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."మంజీరా రోడ్డుపైన ప్రతిరోజూ వెళ్ళే సర్కిల్-21 డిప్యూటీ కమిషనర్, డాక్టర్ రవి ఈ పరిస్థితిని ఎందుకు పట్టించుకోవడం లేదు? ప్రతి వాడలో చెత్త మూలుగుతూనే ఉంది. వెంటనే శానిటరీ చర్యలు చేపట్టకపోతే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడతారు" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలి. లేకపోతే ప్రజలు రోగాల బారిన పడతారు. ఇది ప్రజల ప్రాణాలతో ఆటపట్టించడం లాంటిదే. అధికారుల నిర్లక్ష్యాన్ని ఇక సహించబోము అని తీవ్రంగా హెచ్చరించారు

## ముగియనున్న శ్రావణమాసం బోనాలు

## కొత్రలో ఘనంగా పోచమ్మ అమ్మ వారి బోనాలు




లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 22 (కల్వకుర్తి) వెల్దండ మండలం కొత్ర గ్రామంలోని శ్రావణమాసంలో పోచమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ధూప దీప నైవేద్యాలతో పోతురాజుల విన్యాసాలతో శివ సత్తుల ఆటలతో యువకుల కేరింతల మధ్యలో బోనాలు బొడ్రాయి చుట్టూ ఊరేగింపుతో డబ్బు చప్పులతో డోలు వాయిదాల నడుమ శివశక్తుల పూనకాల యువకుల పిల్లల కేరింతలు చూపులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి బోనాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది అమ్మ వారు పోచమ్మకు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి మొక్కులు అప్పచెప్పు తూ కొత్ర గ్రామంలోని పిల్లపాపలతో వర్షాలు బాగా పడి పాడి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో బూత్కురి మల్లేష్, కొప్పు బాలరాజ్, పర్వతాలు ,మల్లేష్, రవీందర్, రామస్వామి, నిరంజన్ వెంకటయ్య, శ్రీరాములు, శివ, రవీందర్, కృష్ణయ్య, రాములు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి గ్రామంలో స్తంభాలకు లైట్లు వేయించిన

## యువ నాయకులు రాకేష్ రావు



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 21 (కల్వకుర్తి) ఆమనగల్ మండలం శెట్టిపల్లి గ్రామంలో పలు కాలనీలో స్తంభాలకు లైట్లు లేక చాలా ఇబ్బంది పడుతున్న ప్రజలు ఈ విషయం తెలుసుకున్న స్థానిక యువ నాయకుడు రాకేష్ రావు తన సొంత ఖర్చులతో గ్రామంలో 10 స్తంభాలకు కొన్ని వార్డుల్లో లైట్లు లేకపోవడంతో రాత్రిపూట జనాలు ఇబ్బంది పడుతున్నారు తరుణంలో స్తంభాలకు వైరు లైట్లు వేయించారు ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న నాకు తెలియపరచండి వెంటనే స్పందించి మీ సమస్యలు తీరుస్తానని సందర్భంగా అన్నారు అదేవిధంగా గ్రామ అభివృద్ధి నా ధ్యేయం గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో నేను ముందు ఉంటానని అదేవిధంగా స్తంభాలకు లైట్ బుగ్గలు పాడైపోయాయి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు సమయంలో బయటికి రావాలంటే ఇబ్బందిగా ఉంటుంది ఇది చూడలేక ఈరోజు నా సొంత ఖర్చులతో గ్రామంలో లైట్లు వేయించడం జరిగింది ముందు ముందు మరింత గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీను నరేష్ గౌడ్ వినయ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ....

### తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

### ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో కొత్త రేషన్ కార్డులు అందించిన మంత్రి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు.గురువారం తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5 కోట్ల 87 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ ఎఫ్ సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయం తోబల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎన్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు, అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంట కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్ 42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గా లో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.బిరన్నకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంత్రి, మేయర్, కలెక్టర్, కమిషనర్ మధ్యాహ్నం భోజనం వడ్డించారు.కరిమాబాద్ పరపతి సంఘ భవనంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంత్రి కొండా సురేఖ మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి అందచేశారు.అనంతరం కరీమాబాద్ ఆదర్శ పరపతి సంఘ భవనంలో, రంగషాయిపేట కమ్యూనిటీ హాల్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సమస్యల మీద దృష్టి సారిస్తున్నారని, అందుకే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్ ద్వారా దొడ్డు బియ్యం ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నూతన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వివరించారు.సంక్షేమ వసతి గృహాల్లో 40% మిస్ చార్జీలతోపాటు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ పౌష్టికాహారం అందించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పూర్తి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ అక్షయపాత్ర వారి ద్వారా జిల్లాలోని 123 ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడతలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నట్లు, అందులో భాగంగా గురువారం రోజు కరీమాబాద్ లోని బీరన్నకుంటతో పాటు 55 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించడం జరిగిందన్నారు. దశలవారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తామన్నారు. వరంగల్ మహా నగరాన్ని హైదరాబాద్ మాదిరిగా సమగ్ర అభివృద్ధి చేయుటకు గాను మామునూరు విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఏర్పాటుకు ముందుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. వరంగల్ నగరాన్ని ముంపు నుండి నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని మంత్రి కోరారు.గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించారని నేడు, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో పేదవారి ఇంటి కలలు సహకారం అవుతున్నాయని కొండ సురేఖ తెలిపారు.నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించగా అర్హులైన అత్యంత పేదవారికి మంజూరు చేయగల వారు ఇల్లు నిర్మించుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా 3500 ఇందిరమ్మ ఇల్లను నిరుపేదవారికి మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న తాను ప్రణాళిక బద్ధంగా జిల్లాలోని అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి వేచి చూస్తున్న రేషన్ కార్డుల ఎలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా సాకారం అయిందన్నారు. ప్రతి రేషన్ కార్డుకు సన్నం బియ్యం ఇచ్చే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు దక్కుతుందన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అర్హత కల లబ్ధిదారులకు 6815 నూతన రేషన్ కార్డులు, మంజూరు చేసి, 26766 కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డులు నమోదు చేయడం జరిగిందన్నారు.తూర్పు నియోజకవర్గంలో 2690 కొత్త రేషన్ కార్డులను, రేషన్ కార్డులలో 7592 కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం జరిగిందని, మీసేవ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పరిశీలన పూర్తయిందని అర్హత గల వారికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్ యాదగిరి.

### - అవినీతి అక్రమలకు తావుండొద్దు.

### - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తాండూరు మున్సిపల్ నూతన కమిషనర్ యాదగిరి. గురువారం, హైదరాబాదులోని తన నివాసంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా కలిసి పూల తొట్టి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ... పారదర్శకమైన సేవలు అందించాలని, అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.కాగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఎమ్మెల్యే కమిషనర్ ను అభినందించారు.ఇదిలా ఉంటే, ఇదివరకు తాండూర్ మున్సిపల్ కమిషనర్ గా సుదీర్ఘకాలం కాలం పట్టణ ప్రజలకు సేవలు అందించిన విక్రమ్ సింహారెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## రెండు శ్లాబుల జిఎస్‌టి ప్రతిపాదనకు

## మంత్రి మండలి ఆమోదం

న్యూఢిల్లీ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) రేటు హేతుబద్ధీకరణకు మంత్రుల బృందం (జిఓఎం) ఆమోదం తెలిపింది. పన్ను శ్లాబ్‌ల సంఖ్యను కుదించాలనే కేంద్రం ప్రణాళికను రాష్ట్ర ఆర్థికమంత్రి ఆమోదించిన సంగతి తెలిసిందే. గురువారం నిర్వహించిన కీలక సమావేశంలో బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఎదుట ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం నాలుగు రేట్లు 5,12,18,28శాతం స్థానంలో కేవలం రెండు (5,18) ప్రధాన శ్లాబ్‌లను మాత్రమే విధించాలని కేంద్రం నిర్ణయించింది. కొత్త స్లాబ్ ప్రకారం..'మెరిట్' వస్తువులు మరియు సేవలుపై 5 శాతం జిఎస్‌టి ఉండనుంది. ఇతర ప్రామాణిక వస్తువులు 18శాతం శ్లాబ్ రేట్ పరిధిలోకి రానున్నాయి. ఈ ప్రతిపాదనలకు జిఓఎం ఆమోదం తెలిపిందని, ఈ నిర్ణయాన్ని జిఎస్‌టి కౌన్సిల్‌కు సిఫారసు చేయనున్నట్లు సామ్రాట్ చౌదరి తెలిపారు. సెప్టెంబర్‌లో జరగనున్న తదుపరి సమావేశంలో జిఎస్‌టి కౌన్సిల్ సిఫారసులపై తుది నిర్ణయం తీసుకోనుంది. రేటు హేతుబద్ధీకరణలో భాగంగా, ప్రస్తుతం 12శాతంగా ఉన్న సుమారు అన్ని వస్తువులు 5శాతం శ్లాబ్‌లోకి రానున్నాయి. 28శాతం పన్ను శ్లాబ్‌లో ఉన్న వస్తువులు 18శాతంలోకి రానున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య మరియు జీవిత బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని మినహాయించాలనే కేంద్రం సూచనను కూడా జిఓఎం సమీక్షించింది. పలు రాష్ట్రాలు ఈ నిర్ణయానికి మద్దతు తెలిపాయి. కేంద్ర ప్రతిపాదనలో సిన్ గూడ్స్‌పై (మద్యం, పొగాకు, మాదక ద్రవ్యాలు, జూదం, శీతల పానీయాలు, ఫాస్ట్‌ఫుడ్, కాఫీ, చక్కెర మరియు పోర్నోగ్రఫీలు ) 40శాతం అధిక లెవీ కొనసాగుతుంది.

# మా భూమిలో అక్రమ నిర్మాణాలు ఆపండి..!

### కోర్టు పరిధిలో ఉన్నదాన్ని ఎలా నిర్మాణం చేపడతారు

### సమస్యపై స్పందించని గ్రామపంచాయతీ ఈవో

### పోలీస్ వారితో కుమ్మక్కై మాపై అక్రమ కేసులు పెడుతున్నారు

### విలేకరుల సమావేశంలో మద్దెల గోవర్ధన్ వారి కుమారుల ఆవేదన



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి): మాభూమి కోసం మేము పోరాటం చేస్తుంటే మా మీద పోలీసులు దాడి చేసి అక్రమ కేసులు పెడుతున్నారు అని మద్దెల గోవర్ధన్ వారి కుమారులు జయ సూర్య, రామ్ గురువారం బాబు క్యాంప్ నందు గల జివిఎస్ మినీ కన్వర్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశాలు



తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 17/1,17/2,17/3 నందు (5.05) గుంటల భూమి మా తాత అయినా మద్దెల ఆనందం, 1964 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తాత తదనంతరం వాళ్ళ నాన్నకి చెందవలసిన భూమి మీద ఒక విద్యా సంస్థ అధినేత కన్ను పడి ఆయన యొక్క బినామీ అయినటువంటి ఎస్టి మహిళ మా తండ్రి వద్ద నుంచి కొనుగోలు చేసినట్టుగా కాగితాలు చూపించి మా భూమి పైకి వచ్చి చదును చేసి నిర్మాణాలను చేపట్టడానికి ప్రయత్నించగా మేము హైకోర్టులో కేసు ఫైల్ చేశామన్నారు. కేసునెంబరు: (డబ్ల్యు.పి.నెం: 47063/2018 మరియు డబ్ల్యు.పి.యస్.ఆర్ నెం: 75705/2018).ఆ తరువాత కొలిశెట్టి వెంకటనర్సయ్య, మా వద్ద నుండి కొనుగోలు చేసినట్లు కాగితాలు సృష్టించి వారి కుమారుడైనటువంటి కొలిశెట్టి రమణరావుకు 1048 చదరపు గజములు వీలునామా ద్వారా రిజిస్ట్రేషన్ చేయించరు అని (దస్తావేజు నెం: 5/2011, తేది: 07.12.2011) ద్వారా చేయించుకున్నారు. ఈ భూమిని కొలిశెట్టి రమణరావు తేది: 14.02.2018న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, కోయగూడెం గ్రామ పంచాయితీ, రావులపాడు గ్రామం, కాపురస్తులు మాదే వంశీకృష్ణ, అమ్మినట్లు గాను, మాదే వంశీకృష్ణ తేది: 14.03.2022న భద్రాద్రి కరీంనగర్ జిల్లా, కమలాపూర్ మండలం, దేశరాజపల్లి గ్రామం, కాపురస్తులు పాలకొండ అరుణ వారికి అమ్మినట్లు కాగితములు సృష్టించిరు అని,ఇలా సృష్టించబడిన తప్పుడు కాగితముల జిరాక్స్ కాపీలతో పల్లకొండ అరుణ భద్రాచలం సబ్ డివిజనల్ కోర్టులో దావా నెం: 43/2025 వేయగా కోర్టు అవి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ యాక్ట్ మరియు బి. యస్.ఎ చట్టం ప్రకారం సాక్ష్యముగా చెల్లని కాగితములు అయినా గమనికలోకి తీసుకోకుండా ఐ.ఎ. నెంబరు: 35/2025 ఇన్ ఓ.యస్ నెం: 43/2025, తేది: 08.07.2025న తాత్కాలికంగా తేది: 19.08.2025 వరకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చారని, ఆర్డర్ ముగిసిన ఇంకా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే సంబంధిత గ్రామ పంచాయతీ ఈవోని కలవగా వారు నాకు సంబంధం లేనట్టుగా వ్యవహరించారు అని అన్నారు. తెర వెనక ఉండి నడిపిస్తున్న ప్రముఖ వ్యక్తి రాజకీయ అండదండలతోఎటువంటి అనుమతులు తీసుకోకుండా పోలీసు వారితో కుమ్మక్కై మా మీద క్రిమినల్ కేసులు బనాయించి, మీరు ఆ స్థలంలోకి మరోసారి వెళితే మీ మీద బైండోవర్ కేసు నమోదు చేయించి 6 నెలలు నాన్ బెయిలబుల్ వారెంట్ ఇష్యూ చేయించి మిమ్మల్ని జైలు పంపిస్తామని బెదిరించి దౌర్యంగా మా స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ల

## నాంది పూజతో నడయాడిన శ్వేతార్కలయం

## శ్వేతార్కలో ప్రారంభమైన16 రోజుల నవరాత్రి ఉత్సవాలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ క్షేత్రంలో 2025 గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకలు నేటితో ప్రారంభమయ్యాయి తొలుత స్వామివారికి ఉదయం ఐదు గంటలు 30 నిమిషాలకు సుప్రభాత సేవ అనంతరం శ్వేతార్క గణపతి స్వామి వారి సహస్రనామ స్తోత్రం పారాయణము అనంతరం స్వామివారికి అభిషేకము అర్చన హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం భక్తుల గోత్ర అమలచే విశేష పూజలు అనంతరం మండపస్థిత ఆవాహిథ దేవత నవగ్రహ పూజ హెూమము 16 రోజుల పాటు ఉత్సవ పూజ పంచాంగ దీక్షతో గణేశ యాగము అనంతరం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక శివాభిషేకం సహస్రనామార్చన సహస్ర మోదకాలతో సహస్రనామార్చన అనంతరం సాయంత్రం ఏడు గంటలకు నాంపల్లి నాగా శ్రీ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది అనంతరం ఏడు గంటల 30 నిమిషాలకు రాజ దర్బారు సేవ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈభక్తులందరికీ మధ్యాహ్నము, రాత్రి వేళల్లో మహా అన్నదానం కార్యక్రమాలు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ , అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు గజవాడ అనంతశర్మ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి మనోజ్ త్రిపాటి హరికృష్ణ , దేవాలయ కార్యకర్తలు ఉమాదేవి ఉమారాణి భాగ్యలక్ష్మి రాధా సుజాత సులోచన సునీత అనురాధ వెంకటసై గంటా సీనమ్మ విజయ కోటి కవిత సాయి తేజ స్వరూప్ చంద్ ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రోజు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమ రవీందర్ యాదవ్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారని అన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికే వనవాసీ

## జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :గిరిజనుల అభ్యున్నతి కొరకే వనవాసీ కళ్యాణ పరిషత్ ఏర్పాటయిందని సంస్థ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ అన్నారు. చర్ల మండలం మొగళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి యాలం నవిత - తిరుపతి ల కుమార్తె దర్శిక ద్విజ




జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం కు 25 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడారు. దేశ వ్యాపితంగా ఉన్న గిరిజనులలో చైతన్యం నింపేందుకు వనవాసీ సేవలను అందచేస్తున్నట్లు వివరించారు. గిరిజన విద్యార్థులకు విద్యనందించేందుకు దేశ వ్యాపితంగా 26 రాష్ట్రాలలో వనవాసీ విద్యార్థి నిలయాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఛత్తీస్‌ఘడ్ లోని జస్ పూర్ లో ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమైన సంస్థ నేడు దేశ వ్యాపితంగా 256 విద్యార్థి నిలయాలను ఏర్పాటు చేసి వేలాదిమంది విద్యార్థులకు విద్యనందిస్తోందని వెల్లడించారు. ఇందుకు గాని గిరిజన అభ్యున్నతి కొరకు 7 లక్షల మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలను అందచేస్తున్నారని వివరించారు. పంచాయతీ కార్యదర్శి యాలం నవిత మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కొరకు సంస్థ చేస్తున్న సేవలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని వెల్లడించారు. విద్యతో పాటు జాతీయ భావం, దేశభక్తి పెంపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థుల నడవడిక, క్రమ శిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని చదువుపై శ్రద్ధ వహించడం ద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి నిలయం పేద గిరిజన విద్యార్థులకు అందిస్తున్న సేవలను గుర్తించి దాతలు సహకారం అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు సహకరించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థి నిలయంకు బియ్యం, కూరగాయలు అందచేసిన దాతలకు నిలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, తిరుపతి పాల్గొన్నారు.

## బాలా నగర్ ప్రభుత్వం

## భూమిని కబ్జాదారుల పై కలెక్టర్కు ఫిర్యాదు

### చట్టం ఎవరి చుట్టం కాదు..?సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య


శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్,
మహబూబ్‌నగర్ గారికి, తేది: 21.08.2025

అయ్యా

విషయము:- బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులో సర్వే నెం.67/పి. 68/పి. 70/పి మరియు 71/పి లలో మొత్తం విస్తీర్ణం ఎ.09-24గుం.ల వెంచర్ రోడ్డుకు శేరుగూడ గ్రామ శివారులోని సర్వే నెం.78లో దాదాపు ఎ.01-00గుం.ల ప్రభుత్వ భూమి నుండి రోడ్డు ఆక్రమించిన విషయం గురించి.

గమనిక:- పై విషయమై తేది:11.06.2025 రోజున మీకు, మీతో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడమైనది, కాని నేటికి సమస్య పరిష్కారం కాలేదు.

ఇట్లు
1) క.వెంకటయ్య తండ్రి బాలయ్య
సామాజిక కార్యకర్త
ముద్దిరెడ్డిపల్లి గ్రామము,
రాజాపూర్ మండలం,
మహబూబ్‌నగర్ జిల్లా.
సెల్ నం.9989323271

2) ఎ.బస్వరాజు తండ్రి శివరాజప్ప
తిరుమలగిరి గ్రా., బాలానగర్ మం.,
మహబూబ్‌నగర్ జిల్లా.
సెల్ నెం: 9912483624

మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 21(లోకల్ గైడ్):(జడ్చర్ల )బాల్ నగర్ మండలం పరిధిలో శేరుగూడెం రెవెన్యూ శివారిలో సర్వే నంబర్ 78 లో 1 ఎకరా ప్రభుత్వ భూమి ప్రవేట్ వెంచర్ 9 ఎకరాల 24 వెంచర్ ఉండగా దానికి అనుకొని సర్వే నంబర్ 78 ఎకరా ప్రభుత్వం భూమిని రైతుల బాట పేరుతో 10 ఫీట్లు రైతుల బాట కోసం బండ్ల పాట కోసం ఇదవగ మిగతా భూమి వెంచర్ అక్రమార్కులు దానిని 40 ఫీట్లకు రోడ్డును మార్చడం జరిగింది ప్రభుత్వం భూమిని ఎవరి అనుమతులు లేకుండా వెంచర్ రోడ్డు లేక కబ్జాదారులు రోడ్డు నిర్మించడం జరిగింది వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజాపూర్ మండల్ ముదిరెడ్డ పల్లి కోస్గి వెంకటయ్య, తండ్రి బాలయ్య, గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు అక్రమంగా నిర్మించిన వెంచర్ రోడ్డు లేక ప్రభుత్వం భూమిలో 78 సర్వే నంబర్ ప్రభుత్వం 1 ఎకరా భూమి లో నుండి 40 ఫీట్ల రోడ్డును అక్రమార్కులు నిర్మించడం జరిగింది ఈ రోడ్డును భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన కబ్జాదారుల పై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని మళ్లీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోస్గి వెంకటయ్య సామాజిక కార్యకర్త జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు ఇప్పుడు మార్కెట్ రేటు ఆ భూమి విలువ 2 కోట్లు డిమాండ్ ఉన్నది కావున ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ చేసి మళ్లీ ప్రభుత్వం భూమిని ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు

## కలువల లక్ష్మన్ ను

## పరామర్శించిన మందకృష్ణ మాదిగ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండల మాజీ సిపిఐ కార్యదర్శి కలువల లక్ష్మణ్ ను మంద కృష్ణ మాదిగ గురువారం ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని పరామర్శించారు.ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఎమ్మార్పీఎస్ సంఘంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని,అదేవిధంగా కార్మికుల హక్కుల సాధనలో అలుపెరుగని ఎన్నో పోరాటాలు చేశారని ఆయన అనారోగ్యం బారిన పడడం బాధాకరమని అన్నారు.అదేవిధంగా ఆయన కుమారుడు కలవల శరత్ ఎమ్మార్పీఎస్ లో చురుకు కార్యకర్త అని వారి కుటుంబానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై సేవలందిస్తారని తెలిపారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణ



కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న పత్రికా రంగంలో జర్నలిస్టుగా పనిచేయడం ఎంతో అదృష్టమని సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ పేర్కొన్నారు. 1984 డిసెంబర్ లో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో అడుగుపెట్టి తాను క్రమీణ కొత్తగూడెం 1990 మార్చిలో రావడం జరిగింది. వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేసిన తాను 40 వసంతాలు పూర్తిచేసు కోవడం జరిగింది. పాత్రికేయ రంగ ఎంతో విశిష్టతను సంతరించుకుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయడానికి, సమాజానికి విశేషంగా సేవలందించడానికి ఎంతో బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తి గొప్ప అవకాశాన్నిస్తుందని ఆయన అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే జర్నలిస్టుగా పనిచేసే అవకాశం తనకు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేసారు. జీవితంలో ఒక ఉత్తమ జర్నలిస్టా రాణించాలనే తన ఆశయం దైవానుగ్రహంవల్ల నేలకొండపల్లి, ఖమ్మంల తో పాటు కొత్తగూడెంలోనే నెరవేరిందని, తన పాత్రికేయ ప్రస్థానంలో సదురు మూడు ప్రదేశాలు ఒక మైలురాయిగా నిలుస్తాయని అన్నారు. ఉదయం, ఆంధ్రప్రభ, వార్త, జనతా, విశాలాంధ్ర, సూర్య పత్రికల్లో పనిచేయడం జరిగిందన్నారు. తొలుత ఉదయం దినపత్రికతో తన పాత్రికేయ వృత్తి ప్రారంభమైనదని, ఆయా దినపత్రికలు తనను ఒక మంచి జర్నలిస్టా తీర్చిదిద్దాయని, ఈ విషయం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వృత్తిలో ఎంతోమంది ప్రతిభావంతులైన జర్నలిస్టులతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, వృత్తిలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ, అంకితభావంతో విధులను నిర్వర్తించి ప్రజల ఆదరణ పొందటం ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం సమాజంలో జర్నలిస్టులు చాలా తక్కువమంది వుండేవారని, జర్నలిస్టులపట్ల ప్రజలకు ప్రత్యేక గౌరవం వుండేదని, అప్పట్లో జర్నలిస్టునని చెప్పుకోవడం గర్వకారణంగా వుండేదని అన్నారు. గతంలో జర్నలిస్టుగా పనిచేయాలనే ఆసక్తి చాలామందికి వుండేదని, కానీ సమకాలీన సామాజిక పరిస్థితులపట్ల చక్కటి అవగాహన, భాషాపరిజ్ఞానం, వృత్తిపట్ల అంకితభావం కలవారు మాత్రమే అప్పట్లో జర్నలిస్టులుగా ఎంపికయ్యేవారని ఆయన స్పష్టం చేసారు. నేడు పత్రికా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం విశేషంగా అభివృద్ధి చెందిందని, ఎటువంటి వ్యయప్రయాసలు లేకుండా జర్నలిస్టులు వార్తా విశేషాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుంటారని అన్నారు. కాలానుగుణంగా దినదినాభివృద్ధి చెందుతున్న పత్రికా రంగంలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ అంకితభావంతో విధులను నిర్వర్తించి వృత్తి గౌరవాన్ని పెంచవలసిన బాధ్యత జర్నలిస్టులపై వుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర విశిష్టమైనదని, వార్తల రూపంలో వాస్తవాలను ప్రజలకు అందజేస్తున్న జర్నలిస్టులు అభినందనీయులని ప్రశంసించారు. ఆదర్శవంతమైన ఆశయాలతో తమ విశేష ప్రతిభా పాటవాలతో పాత్రికేయ రంగానికి బంగారు బాటలు వేసిన జర్నలిస్టులను తలుచుకుంటే ఎంతో ధైర్యం, స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. పాత్రికేయ రంగం విశేషంగా అభివృద్ధి చెందాలనే ఆశయంతో పనిచేసిన జర్నలిస్టులు తమ లక్ష్యసాధనలో సఫలీకృతులయ్యారని అన్నారు. సమాజసేవలో జర్నలిస్టుగా తాను నిజమైన సంతృప్తిని పొందానని ఆయన అన్నారు. సమాజంలో వృత్తినే దైవంగా భావించి సంవత్సరాల తరబడి పత్రికా రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. జర్నలిజం ఒక మహాసముద్రమని, ఈ రంగంలో ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవలసినది ఎ వుంటూనే వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో మీడియా రంగం ఉజ్వలమైన భవిష్యత్తును కలిగి వుండాలని, జర్నలిస్టులకు ఎంతో మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు

## ఎమ్మెల్యే హరీష్ బాబు దీక్షకు జిల్లా నాయకుల మద్దతు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గిరిజనుల పోడు భూములకు పట్టాలివ్వాలని,జిఓ 49ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు గత 4రోజులుగా సత్యాగ్రహ దీక్ష చేస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు దీక్షకు బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,బిజెపి బెల్లంపల్లి నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు మద్దతు తెలిపారు.ఆయన కాగజ్ నగర్ లో తన ఇంటి వద్ద చేస్తున్న దీక్షా శిబిరాన్ని గురువారం సందర్శించి ఆయనకు వారి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పేదల పక్షపాతి అని అదేవిధంగా గిరిజనులకు అండగా ఉంటామని,అధికారం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడంతో పేద,గిరిజన రైతులపై అటవీశాఖ అధికారులు దాడులు చేస్తున్నారని అన్నారు.జిఓ 49ని వెంటనే శాశ్వతంగా రద్దు చేయాలని,పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.గిరిజనులపై అటవీశాఖ అధికారుల దాడులను వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,నాయకులు గోవర్ధన్,సంతోష్ కుమార్,అజ్మీరా శ్రీనివాస్,శేషగిరి,చిరంజీవి,శ్రావణ్ కుమార్,భరత్ కుమార్,పుట్ట కుమార్,విజయ్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది టి.ఎస్ జే.యూ

## జర్నలిస్ట్ లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

### జిల్లా అధ్యక్షులు సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్




భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఎస్ యు జె ఐ అని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు అన్నారు కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్ట్ ల పక్షాన టి ఎస్ జే యూ పోరడుతుందని స్పష్టం చేశారు.ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేటు కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించిన ఘనత మాదే అన్నారు.జర్నలిస్ట్ ల భద్రత దృష్ట్యా ఏ యూనియన్ చేయని విధంగా టి ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం ప్రధానం కార్యదర్శి తోకల అనిల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ల సూచనతో యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు రూ.5 లక్షల ప్రమా భీమా కల్పించిన ఏకైక యూనియన్ మాదే అన్నారు.అంతే కాకుండా టి ఎస్ జెయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదార్థాల నియంత్రణపై విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కొన్ని యూనియన్లు మా యూనియన్ సభ్యులను మభ్యపెడుతూ తమ యూనియన్లో చేర్చుకుంటున్నట్లు తెలుస్తుంది.ఆ యూనియన్ నేతలు ఇప్పటివరకు జర్నలిస్టులకు ఏం చేశారో చెప్పాకే జర్నలిస్ట్ లు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు మా యూనియన్ ఎప్పుడు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని జర్నలిస్టులు మిత్రులకు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు.జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్ గౌడ్,జిల్లాప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్ సంయుక్త కార్యదర్శి కడపక రవి,బోళ్లపల్లి జగన్ గౌడ్,మారపల్లి చంద్రమౌళి,దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలోని వేమనపల్లి, గొర్లపల్లి,కేతనపల్లి, ముల్కలపేట,బుయ్యారం, నీల్వాయి,సుంపుటం,లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన14మంది బాదితులకు 8లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ,మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్ కుమార్ లు గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఓ వరం లాంటిదని సకాలంలో వైద్య చికిత్సల నిమిత్తం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో నిధులు వేగవంతంగా మంజూరు అవుతున్నాయని అన్నారు. ఖరీదైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడే పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి సహాయ నధి పథకం ఎంతో మేలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు ఆకుల లింగా గౌడ్,కుర్రు వెంకటేష్,యూత్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ ఒడిలా రాజన్న,మాజీ కో అప్షన్ సభ్యులు జహీద్ అలీ,మాజీ ఎంపీటీసీ అదే శంకర్, మాజీ సర్పంచులు గాలి మధు,తోకల రాంచందర్,కుబిడే కిష్టయ్య,కొముురం రమేష్,భగవంతు,మోర్ల రమేష్,ఇగురం జగన్,మధుకర్ గౌడ్,ఆవుల మారి పున్నం,నాయకులు చెన్నూరి పురుషోత్తం,కుడుకల రాజరాం,కుమ్మరి శ్రీనివాస్,కయిత తిరుపతి,వినోద్ రెడ్డి,కుడుకల శ్రీనివాస్,మంత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలోని వేమనపల్లి, గొర్లపల్లి,కేతనపల్లి, ముల్కలపేట,బుయ్యారం ,నీల్వాయి,సుంపుటం,లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన14మంది బాదితులకు 8లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ,మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్ కుమార్ లు గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఓ వరం లాంటిదని సకాలంలో వైద్య చికిత్సల నిమిత్తం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో నిధులు వేగవంతంగా మంజూరు అవుతున్నాయని అన్నారు. ఖరీదైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడే పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి సహాయ నధి పథకం ఎంతో మేలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు ఆకుల లింగా గౌడ్,కుర్రు వెంకటేష్,యూత్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ ఒడిలా రాజన్న,మాజీ కో అప్షన్ సభ్యులు జహీద్ అలీ,మాజీ ఎంపీటీసీ అదే శంకర్, మాజీ సర్పంచులు గాలి మధు,తోకల రాంచందర్,కుబిడే కిష్టయ్య,కొముురం రమేష్,భగవంతు,మోర్ల రమేష్,ఇగురం జగన్,మధుకర్ గౌడ్,ఆవుల మారి పున్నం,నాయకులు చెన్నూరి పురుషోత్తం,కుడుకల రాజరాం,కుమ్మరి శ్రీనివాస్,కయిత తిరుపతి,వినోద్ రెడ్డి,కుడుకల శ్రీనివాస్,మంత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణంలో డ్రైనేజీ సమస్య పట్టించుకోని మున్సిపల్ అధికారులు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో వైభవం షాపింగ్ మాల్ ముందు ఉన్న డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారి రోడ్డుపై భయంకర స్థితి నెలకొంది.అయితే డ్రైనేజీపై వేసిన ఇనుప రాడ్ల జాలి పైకి లేచి రోడ్డుమీద తేలిపోవడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.దీంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది.నిత్యం పలువురు ప్రభుత్వ అధికారులు పాలకులు ఈ దారి గుండా వెళు తున్నప్పటికీ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం పలు విమర్శలకు తావిస్తుంది.వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు,పలువురు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సీజన్ వ్యాధుల పై గ్రామాలలో పూర్తిస్థాయి ఫీవర్ సర్వేలు



మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 21(లోకల్ గైడ్):(జడ్చర్ల )నవాబుపేట్ /మహబూబ్నగర్ జిల్లా వైద్యాధికారులు, బాబు పేట్ మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది గురువారం మండల పరిధిలోని తీగలపల్లి,గుబ్బడిగుచ్చ తాండ గ్రామాలలో పర్యటించి ఫీవర్ సర్వేలను,అనారోగ్యానికి గురైన ప్రజలకు తగిన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు.ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ వర్షాకాలం వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉందని,తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఎలాంటి భయం లేదని,అందుకు ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,నివాసముంటున్న గృహం పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,ఉపయోగించని(పాతటైర్లు,పగిలిన



కుండలు,కొబ్బరి చిప్పలు) వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూడడం ప్రధాన కర్తవ్యమని,వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే,నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తగిన చికిత్స తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య కేంద్రం ఎంపీహెచ్ఈఓ రాములు,పిహెచ్ఎన్ బాలమ్మ,సూపర్వైజర్ శ్రీనివాస్,శరభలింగం,రమణ,శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,నరేందర్,వైద్య సిబ్బంది భాగ్య,రామేశ్వరి,రమాదేవి,వెంకటేష్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రెవెన్యూ శాఖకు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ రెవెన్యూ శాఖ రెండు స్కోచ్ అవార్డులు సొంతం చేసుకుందని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. 2025 సంవత్సరానికి గాను (ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్), రీసర్వే 2.0కు రెండు స్కోచ్ అవార్డులు వచ్చాయని, వచ్చే నెల 20వ తేదీన ఢిల్లీలో అవార్డుల ఈ ప్రదానోత్సవం ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఏపీ రెవెన్యూ శాఖకు స్కోచ్ అవార్డులు వచ్చాయని ఆయన చెప్పారు. రెవెన్యూ వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలకు స్కోచ్ సమ్మిట్ పెద్ద పీట వేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అమలు చేస్తున్న రెవెన్యూ సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఆనందకరం అన్నారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు ఈ అవార్డులు నిదర్శనం అన్నారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులు, అధికారులు చేసిన కృషి కారణంగానే అవార్డులు దక్కాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు .

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు




అమరావతి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం 33 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలపగా.. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదముద్ర వేసింది. అధికారిక భాష కమిషన్ పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష సంఘం%ొ%.'గా మార్పునకు కేబినెట్ ఆమోదముద్ర పడింది. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, కేబినెట్ నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఈరోజు కేబినెట్ సమావేశంలో 33 అంశాలకు ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ 4.0 ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది అన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని, దీని ద్వారా ఎంఎస్ఎంఇ పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడనుందని వెల్లడించారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి పేర్కొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ ఇదే.. క్లారిటీ ఇచ్చిన బొత్స



అమరావతి : ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఇక, ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్.. ఇవాళ రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు.. అలాగైతే ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని తాము భావించినా.. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. అయితే, ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

## గ్రామస్తులతో కాటారం డిఎస్పి సమావేశం నిషేధిత పదార్థాలను ప్రోత్సహించవద్దు

### నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేసిన పోలీసులు



భూపాలపల్లి (లోకల్ గెట్ ప్రతినిధి)కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారంను కాటారం డి ఎస్పి సూర్య నారాయణ సీఐ మహదేవ్ పూర్ వెంకటేశ్వర్లు తో కలిసి మహాదేవపూర్ ఎస్పై కే.పవన్ కుమార్ సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో డీఎస్పీ కాటారం సూర్య నారాయణ మాట్లాడుతూ నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామం లో సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యారు.అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను గంజాయి గుట్కా లను ప్రోత్సహించవద్దని ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని అలాగే రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీ ఎలక్షన్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపరూ కొత్తవారు ఎవరు ఊరి లోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు ఊరి లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అని వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు అలాగే పది లీటర్ల గుడుంబాను సీజ్ చేయడం మరియు 15 నెంబర్ ప్లేట్ వెహికిల్ లను సీజ్ చేసారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ కాటారం తో పాటు సీఐ మహదేవ్ పూర్ పాటు శశాంక్ ఎస్పై పలిమెల కాళేశ్వరం ఎస్పై మరియు టిజీఎస్పీ పార్టీ స్పెషల్ పార్టీ సివిల్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ ఏఐ.. మీ హెల్త్ కోచ్..!

### హెల్త్ ట్రాకర్ల డేటా విశ్లేషించే ఏఐలు వచ్చేస్తున్నాయి
### నిద్ర, స్ట్రెస్, ఫిట్‌నెస్.. అన్నింటికీ పర్సనల్ గైడెన్స్
### నిపుణులతో సరిసమానంగా 80% కచ్చితత్వం
### 'పర్సనల్ హెల్త్ కేర్'లో సరికొత్త విప్లవం



మీరు స్మార్ట్ వాచ్ లేదా స్మార్ట్ రింగ్ వంటి వేరబుల్స్ పెట్టుకుంటే.. ప్రతిరోజూ మీ వాచ్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఓ లిస్ట్ కనిపిస్తుంది. ఎన్ని స్టెప్స్ నడిచారు? ఎంత సమయం నిద్రపోయారు? హార్ట్ రేట్ ఎలా ఉంది? స్లీప్ స్కోర్ ఎంత?.. ఇవన్నీ తెలుసుకోవచ్చు. ఇవన్నీ చూడడానికి కేవలం నంబర్లు. మనం నిత్యం అవి చెక్ చేసుకుంటూ లైఫ్ స్టైల్‌లో చేయాల్సిన మార్పుల గురించి ఆలోచిస్తాం. అప్పుడప్పుడు అనేక సందేహాలు కూడా వస్తుంటాయి. ఆ ట్రాకింగ్ డేటాలో నిజానిజాలేంటి? ఆ గణాంకాల గుట్టు ఎంత వరకూ శాస్త్రీయం అని మనమే గూగుల్ తల్లిని అడుగుతుంటాం. ఇకపై, మీకు ఆ శ్రమ అక్కర్లేదు. అన్నీ 'ఏఐ' చూసుకుంటుంది. స్మార్ట్ వాచ్‌లు, రింగ్‌లు, ఇతర వేరబుల్ ట్రాకర్లు సేకరించిన డేటాని విశ్లేషిస్తుంది. లైఫ్ స్టైల్‌లో ఎలాంటి మార్పులు చేసుకోవాలో చెబుతుంది. అంటే జిమ్‌లో ఫిట్‌నెస్ కోచ్‌లా, ఇంట్లో ఫ్యామిలీ డాక్టర్లా అన్నమాట! దిగ్గజ ఐటీ కంపెనీలన్నీ ఇప్పుడు 'ఏఐ' అప్‌డేట్స్‌పైనే వర్క్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ గూటి నుంచి వచ్చిన జెమినై కూడా నిత్య నూతనంగా అప్‌డేట్ అవుతోంది. ఇప్పుడు కొత్తగా ఓ ఏఐ సిస్టమ్‌ని అడాప్ట్ చేసుకుంది. అదే 'పర్సనల్ హెల్త్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్' (పీహెచ్ఎల్ఎల్ఎమ్). ఇదో హెల్త్ కోచ్ మాదిరిగా పని చేస్తుంది. అంటే.. మనం వాడే యాపిల్ వాచ్, ఫిట్ బిట్ వంటి ఫిట్‌నెస్ ట్రాకర్ల నుంచి వచ్చే డేటాని తీసుకుంటుంది. విశ్లేషిస్తుంది. తగిన సలహాలు ఇస్తుంది. ఉదాహరణకి.. మీ నిద్ర క్వాలిటీ తగ్గిందా? వెంటనే అలర్ట్ అవుతుంది. తన నిఘా వ్యవస్థని అడుగుతుంది. మీరెంత సమయం సిస్టమ్‌పై వర్క్ చేస్తున్నారు, టైమ్‌కి తింటున్నారా లేదా.. ఇలా అన్నింటినీ ట్రాకర్స్ నుంచి తీసుకుని 'స్క్రీన్ టైమ్ తగ్గించాలి.. డైట్‌లో ఇలాంటి మార్పులు చేయాలి.. రాత్రి పడుకునే ముందు లైట్ ఫుడ్ తీసుకోవాలి' వంటి పలు సూచనలు చేస్తుంది. సో.. మన హెల్త్ ట్రాకర్లు.. కేవలం డేటా మెషీన్లు కాదు, పర్సనల్ హెల్త్ కోచ్‌లుగా కూడా సరికొత్త అవతారం ఎత్తనున్నాయన్నమాట.

### 850 కేసులను పరిశీలించి..

దేన్నయినా వెంటనే నిజం అని ఎలా నమ్ముతాం? శాస్త్రీయంగా ఓ నిర్ధారణకి రావాలి. అందుకే గూగుల్ కూడా ఈ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌పై ప్రయోగాత్మకంగా పరిశీలన చేసింది. 'నేచర్' మెడిసిన్ జర్నల్‌లో వచ్చిన రిపోర్ట్ ప్రకారం.. పలు ఫిట్‌నెస్ ట్రాకర్ల నుంచి సేకరించిన 850 కేసులను గూగుల్ సేకరించింది. రియల్ టైమ్‌లో తీసుకున్న మొత్తం డేటాని ఏఐతో కంపైల్ చేస్తే.. 79% నిద్రకి సంబంధించిన ప్రశ్నలకు.. 88% ఫిట్‌నెస్ డేటాపై సరైన సమాధానాలు ఇచ్చిందట.హార్ట్ బీట్ డేటాపై సగటున 76% సరైన విశ్లేషణ చేసిందని గూగుల్ పరిశోధకులు ప్రకటించారు.

### ఎంత వరకు సురక్షితం?

'ఆహా!! ఏఐ ఓ అద్భుతమే' అని మనం ప్రశంసించినా.. కచ్చితంగా దానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. అందుకే దీనికి కూడా పరిధిని నిర్దేశించుకోవాలని ఆరోగ్య రంగ నిపుణులు చెబుతున్నారు. 'ఏఐ హెల్త్ కోచ్‌లు చెప్పేవి కేవలం సూచనలుగానే పరిగణించాలి. దాన్నే వైద్యుడిగా భావించకూడదు' అంటున్నారు. ఎందుకంటే కొన్నిసార్లు ఏఐ తప్పు అంచనాలు వేయొచ్చని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పిల్లల కోసం వాడుతున్నట్లయితే కచ్చితంగా పేరెంటల్ కంట్రోల్స్ తప్పనిసరి. ఎప్పటికప్పుడు ప్రైవసీ సెట్టింగ్స్‌ను తప్పనిసరిగా చెక్ చేయాలి. ఎంత స్మార్ట్ అవుతున్నాయో అంతే సున్నితమైన డేటాను కూడా వేరబుల్స్ రికార్డ్ చేస్తున్నాయి. హార్ట్ రేట్, స్లీప్ ప్యాటర్న్స్, మానసిక స్థితికి సంబంధించిన సమాచారం లీక్ అయితే.. చాలా పెద్ద సమస్యే. సైబర్ సెక్యూరిటీ కట్టుదిట్టంగా లేకపోతే.. హెల్త్ డేటా వ్యాపార వస్తువైపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'పటిష్టమైన డేటా ప్రైవసీ రక్షణ, వాడేవారిలో డిజిటల్ అక్షరాస్యత.. రెండూ తోడైతే హెల్త్ ట్రాకర్స్, ఏఐ మనిషి లైఫ్‌కి చక్కని రక్షణ కవచాలుగా మారతాయి. కచ్చితంగా ఆరోగ్య రంగంలో విప్లవమే అవుతుంద'ని టెక్ నిపుణులు చెబుతున్నారు. యాపిల్ సంస్థ కూడా ఈ తరహా ఏఐ ఫీచర్స్ అందించేందుకు సిద్ధమవుతోంది. ఐఓఎస్ 18లో ఆరోగ్య సంబంధిత టూల్స్, ఏఐ ఆధారిత న్యూట్రిషన్ ట్రాకింగ్‌ను అందించేందుకు ప్రయోగాలు చేస్తోంది.

### మన గత చరిత్రనూ తవ్వి..

ఏఐ అందించిన ఈ ఫలితాల ఆధారంగా చూస్తే.. ఇది హెల్త్ ఎక్స్‌పర్ట్‌లు ఇచ్చిన సమాధానాలతో దాదాపు సమానమే. అంతేకాదు.. గూగుల్ పరిశోధకులు చెబుతున్న ప్రకారం.. పీహెచ్ఎల్ఎల్ఎమ్ వినియోగదారుల హెల్త్ రికార్డ్స్‌పై మరింత లోతైన విశ్లేషణ చేస్తుందట. రియల్ టైమ్ డేటానే కాకుండా ట్రాకర్ల నుంచి యూజర్ల హిస్టరీని కూడా ఏఐతో కంపైల్ చేస్తున్నారు గూగుల్ పరిశోధకులు. దీంతో మరింత నమ్మకమైన సూచనలు చేసేందుకు వీలవుతుందట. వినియోగదారులకు ఓ ఫ్యామిలీ డాక్టర్ లా సేవలు అందించేలా సిద్ధం చేస్తున్నామని ఏఐ రూపకర్తలు చెబుతున్నారు.

# మళ్లీ చివురించిన చెలిమి



ఏ దేశానికైనా ప్రథమ ప్రాధాన్యం స్వీయ ప్రయోజనాలు. ఆ తర్వాతే మిగిలినవన్నీ. గాల్వాన్ ఘర్షణల తర్వాత గత అయిదేళ్లుగా భారత్, చైనాల మధ్య ఏర్పడిన వివాదాలు అనేకానేక చర్చల పరంపర తర్వాత కూడా అసంపూర్ణంగానే ఉండిపోయిన నేపథ్యంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మన దేశంలో రెండురోజులు పర్యటించటం, ఇరు దేశాల మధ్యా ఏదో మేరకు సదవగాహన కుదరటం హర్షించదగ్గ పరిణామం. ఆయన ప్రధాని నరేంద్ర మోదీతోపాటు అంతకు ముందు విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చలు జరిపారు. ఇరుగు పొరుగు అన్నాక సమస్యలు ఉంటాయి. ఒకటి రెండు పర్యటనలతోనో, రెండు మూడు దఫాల చర్చల్లోనో అవి పరిష్కారం కావాలంటే సాధ్యం కాకపోవచ్చు. అందుకు ఎంతో ఓరిమి, తమ వైఖరిపై అవతలి పక్షాన్ని ఒప్పించే నేర్పు అవసరం. దీర్ఘకాలం ఆ వివాదాలను కొనసాగనిస్తే మూడో దేశం తనకు అనుకూలంగా మలుచుకునే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. నిరుడు అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అప్పటికి నాలుగేళ్ల తర్వాత తొలిసారి కలుసుకున్నారు. ఇరు దేశాల సంబంధాలనూ సాధారణ స్థితికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే మొన్న జూన్‌లో కైలాస%-% మానససరోవర్ యాత్రకు భక్తులను అనుమతించేందుకు చైనా అంగీకరించింది. భారత్ సందర్శించే చైనా యాత్రికులకు మన దేశం పర్యాటక వీసాలు పునరుద్ధరించింది. ఈనెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో చైనాలోని తియాన్‌జిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో వాంగ్ యీ వచ్చారు. ఆ సదస్సుకు మోదీ హాజరుకావాలంటే సుహృద్భావ సంబంధాలు అవసరమని కూడా చైనా భావించింది. ప్రధాని ఎస్‌సీఓ శిఖరాగ్ర సమావేశానికి హాజరైతే ఆయన ఏడేళ్ల అనంతరం చైనా సందర్శించి నట్టవుతుంది. వాస్తవాధీన రేఖ వెంబడి ఇరు దేశాల సైనికుల మధ్యా జరిగిన ఘర్షణల తర్వాత సైనికాధికారుల స్థాయిలో చాలా దఫాలు చర్చలు సాగాయి. అయినా సరిహద్దుల్లో ఏప్రిల్ 2020కి ముందున్న పరిస్థితులు ఏర్పడలేదు. ఆఖరికి కజాన్‌లో మోదీ%-%షీల మధ్య సమావేశం తర్వాత కూడా గత పది నెలల్లో చెప్పుకోదగ్గ ప్రగతి లేదు. వాంగ్ యీ పర్యటన సందర్భంగా ఇరుదేశాలూ 12 అంశాల్లో కీలక నిర్ణయాలు తీసు కున్నాయి. రెండు దేశాల మధ్యా విమాన రాకపోకలను పునరుద్ధరించుకోవాలనీ, వివాదాస్పద సరిహద్దు సమస్యపై చర్చించేందుకు మూడు వేర్వేరు బృందాలు ఏర్పాటు చేసుకోవాలనీ తీర్మా నించాయి. సరిహద్దు విషయంలో ఇప్పుడు పనిచేస్తున్న బృందంతో పాటు తూర్పు, మధ్య సెక్టార్లకు సంబంధించి వేర్వేరు బృందాలు ఏర్పడితే త్వరితగతిన పరిష్కారం సాధించవచ్చని ఇరు దేశాల విదేశాంగమంత్రులూ భావించారు. అలాగే వాణిజ్యాన్ని పెంచుకోవటానికి సరి హద్దుల్ని మళ్లీ తెరవాలని నిర్ణయించారు. లిపూలేఖ్ పాస్, షిప్కి లా పాస్, నాథూ లా పాస్‌ల గుండా ఈ వాణిజ్యం సాగుతుంది. అలాగే పరస్పరం పెట్టుబడుల ప్రవాహానికి కూడా అనుమ తిస్తారు. అన్నిటికన్నా ముఖ్యం – అరుదైన ఖనిజాల ఎగుమతులకు చైనా అంగీకరించటం. స్మార్ట్ ఫోన్‌ల నుంచి ఫైటర్‌జెట్ల వరకూ, విండ్ టర్బైన్‌ల నుంచి ఎలక్ట్రిక్ కార్ల వరకూ ఉత్పాదన ప్రక్రియలో ఈ అరుదైన ఖనిజాలు అత్యవసరం. ఇవి ప్రపంచంలో 99 శాతం చైనాలోనే లభ్యమవుతాయి. వీటితోపాటు ఎరువుల ఎగుమతులపై లోగడ విధించిన నిషేధాన్ని తొలగించ టానికి చైనా అంగీకరించటం ఈ పర్యటనలో ప్రధానాంశం. మన రైతులు ఎక్కువగా మొగ్గు చూపే డీఏపీ ఎరువులు చైనాలో ఉత్పత్తవుతాయి. రెండుచోట్లా ప్రవహించే నదీజలాలపై డేటాను ఇచ్చిపుచ్చుకోవటానికి భారత్, చైనా అంగీకరించాయి. త్రీగోర్జెస్ డ్యామ్‌ను మించిన స్థాయిలో బ్రహ్మపుత్ర నదిపై 16,000 కోట్ల డాలర్ల వ్యయంతో భారీ ఆనకట్ట నిర్మించాలని చైనా తలపెట్టిన నేపథ్యంలో నదీ జలాల డేటాపై అంగీకారం కుదరటం హర్షించదగ్గది. చర్చల తర్వాత తాజా ప్రపంచ పరిణామాలపై వాంగ్ యీ విడుదల చేసిన ప్రకటనలో పరోక్షంగా అమెరికా వ్యవహారశైలిపై విమర్శలుండటం గమనార్హం. స్వేచ్ఛా వాణిజ్యాన్నీ, అంతర్జాతీయ సంబంధాలనూ భగ్నం చేసేలా కొందరు ఏకపక్షంగా బెదిరింపులకు దిగుతున్న పర్యవ సానంగా అనేక సవాళు ఎదురవుతున్నాయని ఆయన ప్రస్తావించారు. ఆధిపత్య ధోరణులు ఏ రూపంలో ఉన్నా గట్టిగా ప్రతిఘటించటం చాలా అవసరం. ఏదేమైనా ఇరుదేశాలూ సాధ్యమైనంత త్వరగా సరిహద్దు సమస్యకు పరిష్కారం అన్వేషించగలిగితే, ఉగ్రవాదం అంతానికి చేతులు కలిపితే... ప్రధాని మోదీ చెప్పినట్టు అది రెండు దేశాల మధ్య మాత్రమే కాదు, ఆసియా ఖండంలోనే కాదు... యావత్ ప్రపంచశాంతికీ, సౌభాగ్యానికీ దోహదపడుతుంది. సాధ్యమైనంత త్వరగా అది సాకారం కావాలని ఆశించాలి.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం మాటేమిటి?




రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను హననం చేసే కుయుక్తులు ఓ వైపు.. వాటిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్న శక్తులు మరోవైపు ఈ రెండింటి పోరులో ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారనే అంశాలను పక్కన బెడితే ఈ రెంటిలో ఎవరు ఎటు నిలబడ్డారనేది కీలకం. గత లోక్‌సభ ఎన్నికల్లో నియంతృత్వ మోడీ సర్కారును గద్దె దించేందుకు ఏకమైన వివిధ పార్టీలు ఇండియా బ్లాక్‌గా ఏర్పడి పోరాడాయి. నయా ఫాసిజపు పోకడలున్న ఎన్డీయే కూటమిని అధికారం నుంచి దింపలేక పోయినా, దాని సీట్ల సంఖ్యను మాత్రం ఇండియా బ్లాక్ గణనీయంగా తగ్గించ గలిగింది. అదే విశ్వాసం, అదే నమ్మకంతో ఇప్పుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ బిడ్డ, తెలుగువాడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తమ కూటమి తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా బ్లాక్ ప్రకటించింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన కొద్ది రోజులకే గత నెల 21న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తన పదవికి రాజీనామా చేయటం తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. అనారోగ్య సమస్యల వల్ల తాను పదవి నుంచి వైదొలుగుతున్నానని ధన్‌కర్ ప్రకటించినప్పటికీ అసలు కారణాలు వేరే ఉన్నాయనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారం పైనా, ఆయనపై రాజ్యసభలో ప్రతిపాదించిన అభిశంసన తీర్మానంపైనా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన కోసం తన ముందుకు వచ్చిన లేఖపైనా సభలో స్పందించటమే ఆయన కొంపముంచింది. వర్మ, యాదవ్‌లపై వచ్చిన అభిశంసనల తీర్మానాలకు సంబంధించి యాభై మంది సభ్యుల మద్దతుంటే ముందుకు వెళతానంటూ విస్పష్టంగా ప్రకటించటమే ధన్‌కర్‌కు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ రెండు తీర్మానాలను ప్రకటించిన వెంటనే ఆయన సభ నుంచి వెళ్లిపోవటం గమనార్హం. ఆ వెంటనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ధనకర్ ప్రకటించటం ఈ రెండు ఘటనల మధ్య ఏం జరిగిందనేది భారత రాజకీయాల్లో జరుగుతున్న విచిత్ర, విపత్కర పరిణామాలకు పరాకాష్ట. ఆ తర్వాత ధన్‌కర్ ఎక్కడున్నారో చెప్పాలంటూ శివసేన ఎంపీ సంజయ్ రౌత్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాయటం ధన్‌కర్ పట్ల కేంద్రం అనుసరిస్తున్న తీరుకు నిదర్శనంగా చెప్పొచ్చు. భారత అత్యున్నత చట్ట సభ అయిన రాజ్యసభ అధ్యక్షుడికే ఇంతటి అవమానం జరిగిన క్రమంలో ఇక రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం మాటేమిటి? అసలు ఈ పదాలను మోడీ సర్కారు పరిగణనలోకి తీసుకుంటుందా? సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తూ, వాటిని మున్సిపాల్టీలకంటే అధ్వాన్నంగా మార్చిన బీజేపీ, దాని పరివారం నిధులివ్వాలని అడిగితే మేం చెప్పినట్టే నడుచుకోవాలి, మేం చెప్పిన పద్ధతుల్లోనే పథకాలను అమల్జేయాలి, లేదంటే మీకు ఒక్క పైసా కూడా ఇవ్వమంటూ రాష్ట్రాల మెడమీద కత్తి పెట్టటం అత్యంత దుర్మార్గం, రాజ్యాంగ విరుద్ధం. పొద్దున లేస్తే హిందూ మతం, హిందూ ధర్మం ప్రమాదంలో పడ్డాయంటూ ఊదర గొట్టే కాషాయ నేతలు ఈ దేశాన్ని రెండొందల ఏండ్లపాటు బ్రిటీష్ వారు, అంతకుముందు ఎంతోమంది ముస్లిం రాజులు పరిపాలించినప్పుడు కూడా ఆ మతం ప్రమాదంలో పడలేదనే విషయాన్ని అంగీకరిస్తారా? మరి ఇప్పుడు అసలైన హిందువునని చెప్పుకునే మోడీ హయాంలో హిందూ ధర్మం ప్రమాదంలో పడిందంటూ గగ్గోలు పెట్టటం దేనికి సంకేతం? నిత్యజీవిత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చి, పబ్బం గడుపుకోవాలన్నదే మోడీ ఎత్తుగడ. అందులో భాగంగా ఏం మాట్లాడేందుకైనా, ఏం చేయటానికైనా ఆయన పరివారం సిద్ధం.ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే వచ్చిన ఉప రాష్ట్రపతి ఎన్నిక ఇప్పుడు ఇండియా బ్లాక్‌కు ప్రతిష్టాత్మకం. దేశానికి, ప్రజలకు అత్యంత కీలకం. పార్లమెంటు, రాజకీయ విలువలు జీవన్మరణ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న వేళ కార్పొరేట్లు, మతోన్మాదుల గొలుసు కట్టు బంధపు విష కౌగిలిలో దేశం నలిగిపోతున్న ప్రస్తుత తరుణంలో దాన్ని కాపాడుకునేందుకు ఇండియా బ్లాక్ తన ప్రతినిధిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది. 1988 నుంచి ఇప్పటిదాకా 37 ఏండ్లపాటు న్యాయవాద వృత్తిలో అపార అనుభవం గడించిన ఆయన్ను దేశ ఉపాధ్యక్షుడి పదవికి అభ్యర్థిగా ఎంపిక చేసుకోవటం ముదావహం. హైకోర్టులో ప్రభుత్వ ప్లీడర్ నుంచి సుప్రీంకోర్టు అదనపు న్యాయమూర్తి వరకు అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకం. జస్టిస్ సుదర్శన్ రెడ్డి వెలువరించిన పలు తీర్పులు మానవ హక్కులు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు దోహదపడ్డాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు తెలుగు రాష్ట్రాలకు చిరపరిచితులైన ఆయనకు ఆత్మప్రబోధానుసారం ఓటేసి, గెలిపించటం తెలంగాణ, ఏపీలోని ఎంపీలందరి విద్యుక్త ధర్మం. ప్రజాస్వామిక హక్కులు, రాజ్యాంగ పరిరక్షణకు అది అత్యంత ఆవశ్యకం.

# ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు



న్యూఢిల్లీ : ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గురువారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇండియా బ్లాక్ నేతల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎన్‌సిపి (ఎస్‌సిపి) చీఫ్ శరద్ పవార్, సమాజ్‌వాది పార్టీ ఎంపి రామ్‌గోపాల్ యాదవ్, డిఎంకె ఎంపి తిరుచ్చి శివ, శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ సహా పలువురు నేతలు హాజరయ్యారు. అన్ని పార్టీలకతీతంగా తనకు మద్దతు లభిస్తుందని జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఏపార్టీకి చెందిన వాడిని కానందున అందరూ ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. ఇది సంఖ్యల కోసం జరిగే ఎన్నిక కాదని భావజాల పోటీ అని స్పష్టం చేశారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందుగా ఆయన పార్లమెంట్ ఆవరణలోని సంఘ సంస్కర్త జ్యోతీబా పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ సెప్టెంబర్ 9న జరగనుంది. అదే రోజు లెక్కింపు చేపట్టనున్నట్లు ఎన్నికల సంఘం (ఇసి) ప్రకటించిన సంగతి తెలిసిందే. నామినేషన్ల దాఖలుకు చివరి తేది ఆగస్ట్ 21. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఆగస్ట్ 25. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుండి ప్రారంభమయ్యాయి. సమావేశాల మొదటిరోజున జగదీప్ ధన్‌ఖర్ అనారోగ్య కారణాలతో ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# చమురు కొనుగోలుపై భారత్‌కు 5 శాతం అదనపు రాయితీని ప్రకటించిన రష్యా



మాస్కో : రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా భారత్‌పై ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 శాతం సుంకాలను విధించింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే బహిరంగంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా భారత్ చమురు కొనుగోలుపై ఐదు శాతం అదనపు రాయితీని రష్యా ప్రకటించింది. అమెరికా భారత్‌పై కఠినమైన చర్యలు తీసుకున్నప్పటికీ.. తమ వ్యూహాక భాగస్వామి అయిన భారత్‌తో చమురు వాణిజ్యాన్ని కొనసాగిస్తుందని రష్యా బుధవారం స్పష్టం చేసింది. భారత్‌లోని రష్యన్ విదేశాంగ ప్రతినిధి రోమన్ బాబుష్కిన్ మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్ మా చమురును కొనుగోలును ఆపదని మేము ఆశిస్తున్నాము. భారత్ మాకు నిజమైన వ్యూహాత్మక భాగస్వామ్యం గల దేశం. అయితే రష్యాతో ఉన్న భాగస్వామ్యం వల్ల భారత్‌కు ఎదురయ్యే సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. భారత్ చమురు కొనుగోళ్లపై రష్యా ఐదు శాతం అదనపు రాయితీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ రాయితీ ఇరు దేశాల ద్వైపాక్షిక చర్చలకు లోబడే ఉంటుంది' అని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితులు మారుతున్నప్పటికీ భారత్‌తో చమురు ఎగుమతులు గతంలో మాదిరిగానే కొనసాగుతాయి అని రష్యా డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ఎవ్జెనీ గ్రివా అన్నారు. అమెరాకా సుంకాలు విధించిన నేపథ్యంలో రష్యా ఎలా ఎదుర్కోనుందని మీడియా ప్రతినిధులు ఆయనను ప్రశ్నించినప్పుడు.. దానికి ప్రత్యేక విధానాలు ఉన్నాయి అని గ్రివా బదులిచ్చారు. ఈ సమయంలోనే.. భారత్ తమకు మిత్ర దేశం అని చెప్పుకుంటున్న అమెరికాపై బాబుష్కిన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. 'స్నేహితులు ఇలా ప్రవర్తించరు. అమెరికా తెచ్చిన విధానం ద్వంద్వ ప్రమాణాలను చూపుతుంది. భారత్‌పై నమ్మకం లేకపోవడం, బ్లాక్‌మెయిల్ చేయడం, అనవసరమైన విషయాలపై ఒత్తిడి చేయడం వంటివి ఆ దేశ జాతీయ ప్రయోజనాలను అగౌరవపరచడమే' అని ఆయన అన్నారు. రష్యాతో సంబంధాలపై భారత్‌ను బెదిరించడం ఇదే మొదటిసారి కాదు అని ఆయన అన్నారు. అమెరికా అవలంబిస్తున్న విధానాలను తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తున్నాము. దీనికి తగ్గట్టుగా తాము కూడా కొత్త మార్గాలను కనుగొంటాము బాబుష్కిన్ మీడియాతో అన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధానికి భారత్ చమురు కొనుగోలు చేస్తూ రష్యాకు నిధులను సమకూరుస్తుంది. దీనిని ఆపాలి అని వైట్ హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో తాజాగా ఫైనాన్షియల్ టైమ్స్‌లో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. నవారో ఆర్టికల్ ప్రచురితమైన రెండు రోజుల తర్వాత రష్యా స్పందించింది.

# ఢిల్లీ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొనడం తమ అదృష్టం
## మహిళా ప్రతినిధుల ఆనందోత్సవం



కామారెడ్డి,లోకల్ గైడ్ : ఆగస్టు 15 న ఢిల్లీలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కామారెడ్డి జిల్లా నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న ముగ్గురు మహిళా స్వయం సహాయక సంఘం ప్రతినిధులు ఆనందోత్సవాన్ని వ్యక్తం చేశారు . ఇది తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు . ఢిల్లీ వేడుకల్లో పాల్గొని తిరిగి వచ్చిన వారు గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి తమ అనుభూతిని వెల్లడించారు . లింగంపేట్ ,కామారెడ్డి మండలాల అధ్యక్షురాళ్లు గడ్డం సులోచన , గరిగే గోదావరి మరియు బీర్కూరు మండలం నుండి బొందుగుల సవిత జిల్లా కలెక్టర్ ని %×ఙూజ% లోని కలెక్టర్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు . వీరితో పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. సురేందర్ ,అదనపు డీఆర్డీవో విజయలక్ష్మి , జిల్లా సమాఖ్య కార్యదర్శి రాజమణి , తాడ్వాయి మండల సమాఖ్య అధ్యక్షురాలు పాల్గొన్నారు . ఎం ఆర్ ఎం ఎల్ ద్వారా అమలు అవుతున్న లక్ పతి దిది అనే కేటగిరి క్రింద రాష్ట్రం నుండి (5) మహిళా సంఘ సభ్యులకు అవకాశం లబించగా ఇందులో ముగ్గురు సభ్యులు కామారెడ్డి జిల్లా నుండి ఎంపిక కావడం గర్వకారణం . డిల్లిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో హాజరైన మహిళా సంఘ సభ్యులు తమ డిల్లీ పర్యటన గురించి జిల్లా కలెక్టర్ కి వివరించారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు మరియు ఎందరో గొప్ప గొప్ప నాయకులు, ఉన్నతాధికారులు, దేశ, విదేశాలనుండి వచ్చిన ఆతిథిల సమక్షంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడం తమ అదృష్టం అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు . అదేవిదంగా ఒకరోజు ముందు 14 ఆగస్టు సాయంత్రం కేంద్ర గ్రామీణాభివృద్ది శాఖా ఏర్పాటు చేసిన అధికారిక విందు కార్యక్రమం లో ముఖ్య ఆతిథి గా కేంద్ర గ్రామీణాభివృద్ది %ఒ% వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ చౌహాన్ పాల్గొని తమతో కలసి తమ అనుభవాలని పంచుకోవడం గొప్ప విషయమన్నారు . మరియు మహిళా సంఘ సభ్యులతో కేంద్ర మంత్రి ఎంతో ఆప్యాయంగా పలుకరించి అందరిని అభినందించడం తాము జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని అన్నారు . తాము మంత్రి శివరాజ్ చౌహాన్ కు రాఖి కట్టగా పెద్దమనసుతో అయన ఆశీర్వదించారని తెలిపారు. ఇట్టి అవకాశం తమకు కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని డిల్లీ బృంద సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని సన్మానించారు . జిల్లా కలెక్టర్ ఇట్టి డిల్లీ వెళ్ళిన (3) మహిళా సంఘ ప్రతినిధులను అభినదించి , ఇకముందు కూడా తమ కృషి ని కొనసాగించాలని తమ తోటి మహిళా సంఘ సభ్యులలో స్పూర్తి నింపాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డీఆర్డీవో సురేందర్ , అదనపు డీఆర్డీవో విజయలక్ష్మి , డిపిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు

# 'మార్వాడీ' సమస్యకు రాజకీయ రంగు?



ఎంత పాత తెలుగు సినిమాలోనైనా నగలు తాకట్టు లేదా కొనే దుకాణాన్ని చూపే సన్నివేశంలో తలపై టోపీ పెట్టుకొని, వచ్చి రాని తెలుగు మాట్లాడే మార్వాడీనే చూపిస్తారు. అంటే తెలుగు ప్రేక్షకుడు ఆ వ్యాపారంలో మరొకరిని అంగీకరించడనే భావన అప్పుడే సినిమా వాళ్లలో ఏర్పడింది. మద్రాస్ వీధుల్లో చిత్రీకరించిన తెలుగు సినిమాలో ఇలా ఉందంటే సుమారు వందేళ్ల క్రితమే మార్వాడీలు ఈ రెండు రాష్ట్రాల్లో అలా స్థిరపడ్డారన్నమాట. డబ్బు, పెట్టుబడితో ముడిపడిఉన్న సకల వ్యాపారాల్లో వారు బ్రిటిష్ కాలంలోనే దేశమంతా విస్తరించారు. తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా ఆ విస్తరణకు లోబడిన ప్రాంతాలే. యాభై, అరవై ఏళ్ల క్రితమే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో మార్వాడీ భోజనాలయ్ ఉండేది. అందులో కేవలం ఉత్తరాది వంటకాలు వడ్డించినా అందరూ తినేవారు. ఆ హోటల్‌కు ఒక జాతిని తెలిపే పేరు పెట్టడంలో ఎన్నో అర్థాలున్నాయి. ఇప్పుడైతే దేశంలో మార్వాడీ అంటే తెలియనివారు ఉండరని చెప్పవచ్చు. ఆ పదం కొన్ని సందర్భాల్లో విశేషణంగా కూడా వాడతారు. అధిక వడ్డీతో తీరని అప్పును 'అది మార్వాడీ వడ్డీ' అని చెప్పుకుంటారు. వ్యాపార విషయాల్లో సాటి మనుషులతో మార్వాడీ నిర్దయగా, నిరంకుశంగా ఉంటాడనడానికి ఇవి తార్కాణాలు. అయితే ఈ కారణాలతో జాతి మొత్తాన్ని ఒక్క గాటన కట్టలేము. ఎందుకంటే దేశంలో ఎన్నో పరిశ్రమలు స్థాపించిన బిర్లా, మిట్టల్, దాల్మియా, బజాజ్, జిందాల్ కుటుంబాలు కూడా మార్వాడీ సంతతే. అయినా సరే, దేశంలోని వివిధ ప్రాంతాల్లో మార్వాడీలకు వ్యతిరేకంగా లేవనెత్తిన ఉద్యమాలను కూడా తప్పుపట్టలేము.. అసోం రాష్ట్రంలో ఆగస్టు, 13 న ఒక మార్వాడీ యువకుడు 17 ఏళ్ల అస్సామీ అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించడంతో స్థానిక అస్సామీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. రాజీపడిన ఆ యువకుడి కుటుంబం క్షమాపణ చెప్పక తప్పలేదు. ఇంతటితో ఆగకుండా అస్సామీ సంఘాలు కొన్ని డిమాండ్లను కూడా మార్వాడీలు ముందుంచాయి. స్థానికుల భూములు కొనవద్దని, దుకాణాల్లో 90% అస్సామీలకే ఉద్యోగాలు ఇవ్వాలని, దుకాణాల బోర్డులను హిందీలో కాకుండా స్థానిక భాషలో ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. డిసెంబర్ 2023 లో బెంగళూరులోని చిక్కపేటలో మార్వాడీలు దుకాణాల బోర్డు విషయంలో కన్నడ భాషను పట్టించుకోవడం లేదని, నామమాత్రంగా చిన్న అక్షరాలు వాడుతున్నారని కన్నడ సంఘాలు గొడవకు దిగాయి. చివరకు ఇంగ్లీషులో చిన్న, కన్నడంలో పెద్ద అక్షరాలతో దుకాణాల బోర్డులు మార్చక తప్పలేదు. పదేళ్ల క్రితం ఒడిశాలో ఓ సంఘటన మూలంగా మార్వాడీల ఆస్తుల ధ్వంసమే జరిగింది. వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణకు వెళ్లిన యువకులతో ఓ మార్వాడీ దుకాణదారు అవమానకరంగా మాట్లాడడంతో ఈ గొడవ మొదలైంది. దాంతో స్థానికులపై పట్టింపులేని మార్వాడీలు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలి అనే నినాదం మార్మోగింది. ఈ సెగ బీహార్, పశ్చిమబెంగాల్‌కు కూడా పాకే ప్రమాదాన్ని రాజకీయ ప్రమేయంతో నిలువరించారు. 2021లో మెదక్ జిల్లా తూప్రాన్ లో 'మార్వాడీ హటావో, తూప్రాన్ బచావో' అనే ఆందోళన మొదలవగా స్థానిక అగర్వాల్ సంఘ నేతలు దీన్ని సామరస్యంగా పరిష్కరించారు. తెలంగాణ అభివృద్ధిలో తాము భాగమని, సమాజానికి తిరిగి ఇవ్వడం మా బాధ్యత అని చెప్పి వారు స్థానికులను శాంతింపజేశారు. తిరిగి ఇప్పుడు అమనగల్‌లో మార్వాడీలకు వ్యతిరేకంగా ఆందోళన మొదలైంది. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి వచ్చినవారు స్థానికుల వ్యాపారాలను దెబ్బ తీస్తున్నారు. మడిగెల కిరాయిలుపెంచి స్థానిక వ్యాపారుల షాపులు మూతబడేలా చేస్తున్నారని వారి వాదన. దీనికి నిరసనగా స్థానిక వ్యాపారస్థులు ఈ నెల 18న తలపెట్టిన అమనగల్ బంద్ అందరి దృష్టిలో పడింది. అయితే వివిధ కారణాల వల్ల బంద్‌ను వాయిదా వేసినట్లు వారు ప్రకటించారు. ఇప్పుడు హైదరాబాద్ కేంద్రంగా మార్వాడీ గో బ్యాక్ నినాదం సవ్వడి పెరుగుతోంది. ఈ మధ్య సికింద్రాబాద్‌లో పార్కింగ్ విషయంలో వచ్చిన గొడవలో మార్వాడీ వ్యక్తులు ఒక యువకుడిపై చేసిన దాడి ఇందుకు మూలమైంది. వివిధ స్థానిక అస్తిత్వ సంఘాలు, ఉద్యమకారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి మొత్తం మార్వాడీ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రకటనలు ఇస్తున్నారు. స్థానికుల్లో పెల్లుబికిన ఈ విమర్శ, అసహనం నుండి మార్వాడీలను కాపాడేందుకు బిజెపి నేతలు, హిందుత్వవాద సంఘాలు ముందుకు వచ్చాయి. మార్వాడీలపై అసహనానికి వాస్తవ కారణాలేంటి, వాటిని ఎలా సద్దుమణిగేలా చేయాలి అనే దిశలో నేతలు ఆలోచించకుండా మార్వాడీలు హిందూ సమాజ ధర్మపరిరక్షకులు అని బండి సంజయ్ కితాబునీయడం విచిత్రంగా ఉంది. స్థానిక హిందూ సంఘాల పెద్దలు, బిజెపి నేతలు కొందరు ఈ మార్వాడీ వ్యతిరేకతను పాకిస్తాన్ సృష్టి అంటున్నారు. కమ్యూనిస్టులు దీనికి వంతపాడుతున్నారు అంటున్నారు. రోహింగ్యాల ప్రస్తావన తెస్తున్నారు. ఈ మాటలతో అసలు సమస్యను పక్కదారి పట్టించడమే వారి ఉద్దేశం. మార్వాడీలు ఉత్తర భారత మూలాలున్నవారు. దేశాన్ని పాలించేవారు కూడా హిందువాద ఉత్తర భారతీయులే. స్థానికుల బాధను పట్టించుకుని మద్దతుగా నిలిస్తే ఢిల్లీ పెద్దల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. తమ పార్టీకి వారి అంగ, అర్థబలం అవసరమని స్థానిక ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ బిజెపి ఇక్కడ రాజకీయంగా నష్టపోయే ప్రమాదం కూడా ఉంది. ఈ మార్వాడీ వ్యతిరేకతకు బిజెపి నేతలు ఎన్ని సాకులు చెప్పినా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

# పాత్రికేయులు దేశద్రోహులా!



ఎలాంటి విమర్శలు, వ్యాఖ్యలను సహించలేని కక్షపూరిత రాజకీయ నాయకుల పాలనలోని రాష్ట్రాల్లో పత్రికలపైన, జర్నలిస్టులపైన ప్రతీకార చర్యలు నిరాఘాటంగా సాగుతున్నాయి. పాలకవర్గాల లోపాలను, అవకతవకలను ఎత్తిచూపిస్తూ పాత్రికేయులు ప్రచురించిన సమీక్షల ఆధారాలపై సరైన దర్యాప్తు, పరిశీలన చేయకుండా పనికిమాలిన కేసులు బనాయించడం ఆయా రాష్ట్రాల్లోని పోలీస్ యంత్రాంగం దినచర్యగా మారింది. ఇదే తరహాలో అసోం లోని 'ది వైర్' మీడియా సంస్థకు చెందిన సీనియర్ జర్నలిస్టులు సిద్ధార్థ వరదరాజన్, కరణ్ థాపర్‌పై దేశద్రోహం కేసు నమోదు కావడం దేశంలోని పత్రికా రంగంలో చర్చనీయాంశమైంది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 కింద క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఆ జర్నలిస్టులపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. ఆగస్టు 12న ఈ సమన్లు జారీ అయ్యాయి. ఇది పోలీసుల ప్రతీకార చర్యగా విమర్శలు వస్తున్నాయి. కొత్త దేశద్రోహ చట్టం (సెక్షన్ 152) రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ 'ది వైర్' మీడియా సంస్థ సుప్రీం కోర్టుకు పిటిషన్ దాఖలు చేసింది. అసోం పోలీసులు బలవంతంగా ఎలాంటి నిర్బంధ చర్యలు జర్నలిస్టులపై తీసుకోకుండా రక్షణ కల్పించాలని కోరింది. దీనిపై సుప్రీం కోర్టు ఆగస్టు 12న నోటీస్ జారీ చేసింది. అదే రోజున అసోం క్రైమ్ బ్రాంచి సమన్లు జారీ కావడం గమనార్హం. మోరిగావ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుతో సంబంధ లేకుండా ఆపరేషన్ సిందూర్ గురించి 'ది వైర్'లో వెలువడిన కథనంపై ఈ సమన్లు జారీ అయ్యాయి. దీన్ని బట్టి సుప్రీం నోటీసును కూడా పట్టించుకోకుండా పోలీసులు సమన్లు జారీ చేయడంలో ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో స్పష్టమవుతోంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తేదీ ఆ సమన్లలో లేదు సరికదా ఎటువంటి నేరానికి పాల్పడ్డారో, ఏ కారణంతో సమన్లు ఇస్తున్నారో ఎలాంటి వివరాలు లేకపోవడాన్ని 'ది వైర్' ఎత్తి చూపించింది. ఎఫ్ఐఆర్‌లను రహస్యంగా ఉంచడం పోలీసుల బెదిరింపులకు సాక్షంగా 'ది వైర్' ఆరోపించింది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 బ్రిటిష్ వలసవాద పాలన నాటి భయపెట్టే దేశద్రోహ చట్టం వంటిదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సెక్షన్ కింద నమోదైన కేసుల విచారణ 2022 లో కోర్టు ఎటూతేల్చకుండా ఆపేసింది. ఇది వరకటి దేశద్రోహ చట్టం కన్నా ఇప్పుడు సెక్షన్ 152 చట్టం అత్యంత ప్రమాదకరమైన నిబంధనలతో మరింత భయంకరంగా తయారైంది. అధిక ప్రమాణాలను నిర్దేశించడాన్ని తక్కువ చేస్తుంది. సెక్షన్ 124 ఎ ప్రకారం అసంతృప్తిని ప్రేరేపించారనడానికి స్పష్టమైన ఉద్దేశాన్ని నిరూపించాలన్న నిబంధన ఉన్నప్పటికీ దానికి భిన్నంగా సెక్షన్ 152 ప్రకారం హాని కలిగించే ఉద్దేశం లేనప్పటికీ 'తెలిసింది' వంటి పదాలు ప్రాసిక్యూషన్‌కు వీలు కల్పిస్తాయి. 'సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రత' ఈ పదాల చుట్టూ ఉన్న అస్పష్టమైన భాష చట్టపరమైన దర్యాప్తు సంస్థలకు ప్రమాదకరమైన అక్షాంశాన్ని అందిస్తుంది. ప్రభుత్వ పాలనా విధానపరమైన విమర్శలు వంటి చట్టబద్ధమైన చర్యలు కూడా ఐక్యతకు హాని కలిగించేవిగా భావించవచ్చు. స్పష్టమైన నిర్వచనాలు లేదా రక్షణలు లేకుండా కేవలం ఉత్తినే అభిప్రాయాలను వ్యక్తం చేసిన వ్యక్తులను కూడా సెక్షన్ 152తో టార్గెట్ చేయవచ్చు. దీనిని సాకుగా తీసుకుని పాలకవర్గాలు బెదిరించవచ్చు. ఈ 152 సెక్షన్ దేశసమగ్రతకు భంగం కలిగిస్తున్నారన్న అనుమానంతో ఎవరినైనా ప్రాసిక్యూట్ చేసి జీవిత ఖైదు లేదా ఏడేళ్ల జైలు శిక్ష విధించే ప్రమాదం ఉంటుంది. దీనికి బెయిల్ కూడా మంజూరు కాదు. ప్రభుత్వ విధానాలను విమర్శించే జర్నలిస్టులపై ఈచట్టం నేరం మోపుతుంది. పత్రికా స్వాతంత్ర్యాన్ని అణగ దొక్కుతుంది. పోలీస్‌ల బలవంతపు నిర్బంధాల నుంచి జర్నలిస్టులను రక్షించేటప్పుడు 'ది వైర్' కేసులో కోర్టు జోక్యం చేసుకుని సెక్షన్ 152 రాజ్యాంగ చెల్లుబాటును సమగ్రంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. దీని దుర్వినియోగాన్ని కూడా గమనించక తప్పదు. పటిష్టమైన న్యాయ పర్యవేక్షణ లేకుండా, స్పష్టమైన ఆదేశాలు లేకుండా అసోం పోలీసుల ధిక్కార ధోరణిని చూస్తుంటే సెక్షన్ 152ని ఆయుధంగా చేసుకుని అసమ్మతి వర్గాలపై ప్రయోగించే విపరీత విధానం కొనసాగుతుందని తెలుస్తోంది. ప్రజాస్వామ్య సమాజంలో ఇదివరకు లేదా ఇప్పుడు రాజ్యాంగ విరుద్ధమైన దేశద్రోహ చట్టాలకు చోటు లేదు. అలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాల ప్రమాదాన్ని గుర్తించవలసిన బాధ్యత కోర్టుపై ఉంది. మనదేశం ప్రజాస్వామ్యమే అయినప్పటికీ రానురాను పాలకుల్లో నియంతృత్వ పోకడలు పెచ్చుమీరుతున్నాయి. పత్రికా స్వేచ్ఛకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అంటే భావప్రకటన స్వాతంత్ర్యం.దేశంలో జరుగుతున్న పరిణామాలపై నిర్భయంగా అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ. అలా ఎవరైనా పాత్రికేయులు తమ విధులను నిర్వర్తిస్తే వారికి రక్షణ కరవై ప్రాణాలతో చెలగాటమాడే దుస్థితి ఎదురైతే పత్రికా స్వేచ్ఛ అన్నది శూన్యమైనట్టే. ప్రజాస్వామ్య భవనానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పాత్రికేయం కూడా ఒకటి. అవినీతిని, అక్రమాలను బయటపెట్టే పరిశోధనాత్మక కథనాలకు, ప్రమాదం పొంచి ఉంటోంది. ఉత్తరప్రదేశ్‌లోని దైనిక్ జాగరణ్ దినపత్రిక విలేఖరి రాఘవేంద్ర వాజ్‌పాయ్‌ని పట్టపగలే కొందరు దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేయడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న కారణంపై 2023లో ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ కార్యాలయాలపై కేంద్ర ప్రభుత్వమే దాడులు జరిపించడం మరిచిపోలేని విషాద ఘట్టం. మణిపూర్‌లో జర్నలిస్టుల కలాలు, గళాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో మనదేశం 11 ర్యాంకులు కోల్పోయి, 150 నుంచి 161 స్థాయికి పడిపోయిన వాస్తవాన్ని మనం తెలుసుకోక తప్పదు.

# పెను విపత్తులపై పాలకుల మొద్దునిద్ర



మేఘ విస్ఫోటాలు, మెరుపు వరదలు.. ఇటీవలి కాలంలో తరచూ వినబడుతున్న మాటలివి. కుండపోత వర్షాల గురించే తప్ప, వీటి గురించి ఐదారేళ్ల కిందటి వరకూ ఎవరికీ అంతగా తెలియదంటే అతిశయోక్తి కాదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లోనూ, దేశంలోని ఇతర పర్వత పంక్తుల్లోనూ ఈ మధ్యకాలంలో తరచూ చోటు చేసుకుంటున్న ఈ తరహా ప్రకృతి వైపరీత్యాలు వెన్నులో వణుకుపుట్టిస్తున్నాయి. మొన్న సంభవించిన మెరుపు వరదల్లో జమ్ము కశ్మీర్ లోని చిసోటీ అనే కుగ్రామం దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. ఇప్పటికి 65మంది గల్లంతు కాగా, మరో వందమంది జాడ తెలియడం లేదు. ఇక్కడ మేఘ విస్ఫోటం జరిగిన సమయంలోనే, సరిహద్దులకు ఆవలివైపు పాకిస్తాన్ లోని ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో పది గ్రామాలను భారీ వరదలు ముంచెత్తాయి. మూడువందల మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయారు. ఇల్లూవాకిలీ కోల్పోయి అధిక శాతం మంది నిరాశ్రయులయ్యారు. ఇదంతా జరగడానికి పది రోజుల ముందు ఉత్తర కాశీని సైతం మేఘ విస్ఫోటం వణికించింది. గంగోత్రికి వెళ్లే మార్గంలోని ధరాలీ అనే గ్రామాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. యాభైమంది దుర్మరణం పాలు కాగా, వందలాది మంది జాడ ఇప్పటికీ తెలియలేదు. నేపాల్ కూడా తరచూ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతూ ఉండటం వింటూనే ఉన్నాం. సరిగ్గా ఏడాది క్రితం కేరళలోని వయనాడ్ లో పశ్చిమ కనుమలకు సమీపాన ఉన్న గ్రామాలపై కొండ చరియలు విరిగిపడి వందలాది మంది దుర్మరణం పాలైన సంఘటన గుర్తుండే ఉంటుంది. ఇదంతా చూస్తుంటే మంచుకొండలు, పర్వత పరిసర ప్రాంతాలు తరచూ మేఘవిస్ఫోటానికి, వరదలు, వర్షాల తాకిడికి గురవుతున్నట్లు అర్థమవుతుంది. దీనికంతటికీ కారణం వాతావరణ మార్పులేనని నిపుణులు చెబుతున్న మాటలు కొట్టిపారేయడానికి వీలు లేదు. అడవుల నరికివేత, పట్టణీకరణ పేరిట రోడ్లు, భవంతుల నిర్మాణం ఊపందుకోవడంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది.ఏదైనా ఒక ప్రాంతంలో గంట వ్యవధిలో వంద మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం సంభవించడాన్ని మేఘ విస్ఫోటమని అంటున్నారు. నిజానికి ఈ తరహా కుంభవృష్టి హిమాలయ రాష్ట్రాలకు కొత్తేమీ కాదు. అయితే, ఇటీవలికాలంలో వాటి తీవ్రత, సంభావ్యత పెరగడమే ఆందోళనకరం.

భారీ వర్షాలు కురవడానికి సముద్రాలు వేడెక్కడం, భూతాపం వంటి వాతావరణ మార్పులు కారణమవుతున్నాయి. హిందూ మహాసముద్రంలో చోటు చేసుకుంటున్న ఈ రకమైన మార్పుల వల్ల భారత్ సహా పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాలు తరచూ ప్రకృతి వైపరీత్యాలకు గురవుతున్నాయి. వరుసగా కొన్ని రోజులపాటు అసలు వర్షాలే లేకపోవడం, అకస్మాత్తుగా కొన్ని రోజులపాటు కుండపోత వర్షాలు కురవడం వంటి సంఘటనలకు భూతాపమే కారణమన్నది శాస్త్రవేత్తల అభిప్రాయం. వయనాడ్, ధరాలీ, చిసోటీ గ్రామాల్లో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యాలు ఎన్నికలు, ఓట్ల చోరీ తాజా రాజకీయ పరిణామాల చాటున మరుగున పడిపోతున్నాయి. ఒకదాని వెంట ఒకటిగా సంభవిస్తున్న ఈ పెను ఉత్పాతాలపై దృష్టి సారించి, శాశ్వత పరిష్కారం కనుగొనాలన్న చిత్తశుద్ధి రాజకీయ వర్గాలలో కరవవుతోంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడం, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం ప్రకటిస్తే చాలునన్న ధోరణి పాలకులలో ప్రబలిపోతోంది. దేశవ్యాప్తంగా ఏయే ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉందో కళ్లకు కడుతూ గతంలోనే ఇస్రో లాండ్ స్లైడ్ అట్లాస్ ఆఫ్ ఇండియా పేరిట డేటాబేస్ తయారు చేసింది. ఉపగ్రహాల ద్వారా అందుతున్న సమాచారమూ ప్రకృతి వైపరీత్యాల గురించి అప్రమత్తం చేస్తూనే ఉంది. వీటన్నింటినీ క్రోడీకరించి విపత్తుల నివారణ, నిర్వహణకు ఆయా రాష్ట్రప్రభుత్వాలతో కలసి విధివిధానాలను రూపొందించి, భవిష్యత్తులో మరింతమంది అమాయకులు బలికాకుండా కాపాడవలసిన బృహత్ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ప్రకృతి వైపరీత్యాలకు మనం పగ్గం వేయలేకపోవచ్చు. కానీ, వాటి ఉధృతి పెరిగేందుకు దోహదపడుతున్న మానవ తప్పిదాలను అరికట్టడం మన చేతుల్లోనే ఉంది. వాతావరణ నిపుణులు, ఇస్రో, ఖగోళ శాస్త్రవేత్తలు, విపత్తు నిర్వహణ విభాగపు అధికారులతో సంప్రదింపులు జరిపి, హిమాలయాలు, దేశంలోని ఇతర పర్వత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల రక్షణకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి ఓ పథకాన్నిరూపొందించడం అత్యంత ఆవశ్యకం. లేనట్లయితే, ఇలాంటి పెను ఉత్పాతాలకు భవిష్యత్తులో మరిన్ని వందలాదిమంది అమాయకులు బలయ్యే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499